
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
బుధవారం
30 ఆగస్టు
2017
16



1 నుంచి సాగునీరు

తుంగభద్ర డ్యాం నుంచి విడుదల

ఆరుతడి పంటలకు మాత్రమే..

ఐసీసీ సమావేశంలో తీర్మానం

వివరాలు మెయిన్‌లో..



బెంగళూరులో ఎల్లెల్సీ నీటిపై చర్చిస్తున్న ప్రజాప్రతినిధులు



ప్లానింగ్ విన్నింగ్

గెలుపులో ఆ నలుగురు మంత్రులు కీలకం

ఓటరు నాడి పట్టుకోవడంలో సఫలీకృతం

ఆత్మీయ సమ్మేళనాలతో అధికారపార్టీ చేరువ

13 రోజులు జగన్ పర్యటించినా నిరాశే..

వైసీపీ నాయకుల్లో అంతర్మథనం

వివరాలు 7లో..

నంద్యాలను టీడీపీ కైవసం చేసుకుంది. అదీ ఎవరూ ఊహించని భారీ మెజార్టీతో గెలుచుకుంది. ప్లానింగ్ పక్కాగా అమలు చేయడంతో విజయం నల్లేరుమీద నడకలా సాగింది. దీని వెనుక నలుగురు మంత్రులు కీలకంగా పనిచేశారు. ఉప ఎన్నిక అనివార్యమని స్పష్టమైనప్పటి నుంచి టీడీపీ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఓటరు నాడి పట్టుకోవడంలో సఫలీకృతమైంది. ముందు నుంచే మంత్రులంతా నంద్యాలకు తరుచూ వచ్చి అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కార్యకర్తలు, నాయకులను సమన్వయంతో నడిపించడంతో భారీ విజయం దక్కింది. అయితే వైసీపీ అధినేత జగన్ 13 రోజుల పాటు ప్రచారం చేసినా భారీ తేడాతో ఓటమి పాలు కావడం ఆ పార్టీ వర్గాలను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది.

సీఎం సమక్షంలో విజయోత్సవాలు

బ్రహ్మానందరెడ్డికి కేక్ తినిపించిన ముఖ్యమంత్రి

గెలుపు రథ సారథులకు అభినందనలు

1న నంద్యాలలో సమీక్ష నిర్వహించాలని సూచన

అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ఆదేశం

చంద్రబాబును కలిసిన ఎస్పీవై రెడ్డి కుటుంబం 2





బీరువా లోపలి అరను మెండిన దృశ్యం

పట్టపగలే భారీ చోరీ

నగరంలో 90 తులాల బంగారు నగలు, కిలో వెండి, రూ. లక్ష నగదు అపహరణ

కృష్ణానగర్‌లో మరో దొంగతనం 2

20 రోజుల క్రితం సీతారామనగర్‌లో..

గణపయ్యకు వీడ్కోలు

నంద్యాల, ఆదోని, ఆళ్లగడ్డ, నందికొట్కూరు తదితర చోట్ల మంగళవారం వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించారు. ఐదు రోజుల పాటు విశేష పూజలందుకున్న గణనాథుడిని గంగ చెంతకు చేర్చారు.

మరిన్ని ఫొటోలు సెంటర్‌స్ప్రెడ్‌లో..

ఆదోనిలో..





ప్రమాదానికి కారణమైన టిప్పర్



మృతి చెందిన శాంతికుమారి (ఫైల్)

3

దూసుకొచ్చిన మృత్యువు

విద్యార్థినులను ఢీకొన్న కంకర టిప్పర్

ఒకరి మృతి.. ఏడుగురికి గాయాలు

1న బదిలీ అయిన టీచర్లు

కొత్త పాఠశాలలో చేరాలి: డీఈవో

కర్నూలు (ఎడ్యుకేషన్): ఇటీవల జరిగిన బదిలీల కౌన్సెలింగ్‌లో బదిలీ అయిన ఉపాధ్యాయులు 31వ తేదీ సాయంత్రం రిలీవ్ అయి సెప్టెంబర్ 1వ తేదీ వారికి కేటాయించిన పాఠశాలల్లో చేరాలని జిల్లా విద్యాశాఖ అధికారి తాహేరా సుల్తానా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 23 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు జరిగిన ఉపాధ్యాయ బదిలీ కౌన్సెలింగ్‌లో బదిలీ పొందిన వారి ఉత్తర్వులను 30వ తేదీ నుంచి రాష్ట్ర పాఠశాల విద్యా సంచాలకులు www.cseap.gov.in వెబ్‌సైట్ నుంచి పొందవచ్చన్నారు. బదిలీ పొందిన ఉపాధ్యాయులను సబ్జెక్టులలో 50 శాతం మించకుండా రిలీవ్ చేయాలని విద్యాశాఖ అధికారులను, పాఠశాలల ప్రధానోపాధ్యాయులను డీఈవో ఆదేశించారు. సీనియారిటీ ప్రకారమే రిలీవ్ చేయాలన్నారు. మండల విద్యాశాఖ అధికారులు తమ పరిధిలోని పాఠశాలల్లో కనీసం ఉపాధ్యాయులు 50 శాతం తక్కువ కాకుండా, ఏ పాఠశాలలో కూడా ఉపాధ్యాయుడు లేకుండా, పాఠశాల మూత పడకుండా చూడాలని ఆదేశించారు.

'ఆన్‌లైన్‌లో భాషా పండితుల సీనియారిటీ జాబితా'

కర్నూలు(ఎడ్యుకేషన్): జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పని చేయుచున్న భాషాపండితుల స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతికి అర్హత కలిగిన వారి సీనియారిటీ జాబితాను జిల్లా విద్యాశాఖ కార్యాలయ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తాహేరాసుల్తానా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబితాపై అభ్యంతరాలు ఉంటే బుధవారం సాయంత్రం 5 గంటలలోపు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో సేవా పుస్తకం, సంబంధిత ధృవ పత్రాలతో అందజేయాలన్నారు. స్కూల్ అసిస్టెంట్లు, భాషా పండితులు పదోన్నతికి అర్హత కలిగిన వారి పేర్లు జాబితాలో లేకుంటే వారు కూడ సర్వీసు వివరాలు, అర్హత ధృవ పత్రాలు, సర్వీసు రిజిస్టర్‌ను జతచేసి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. నిర్ణీత గడువు తర్వాత వచ్చిన అభ్యంతరాలు స్వీకరించమన్నారు.

లబ్ధిదారులను గుర్తించండి

మండలస్థాయి అధికారులను ఆదేశించిన కలెక్టర్

కర్నూలు(కలెక్టరేట్): గ్రామాల్లో గృహ నిర్మాణ రుణాలకు అర్హత ఉన్న లబ్ధిదారులను ఎంపిక చేయాలని మండల స్థాయి అధికారులను కలెక్టర్ ఎస్.సత్యనారాయణ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ఈనెల 31వ నుంచి 2016 స్మార్ట్‌పల్స్ సర్వే ప్రకారం అర్హత ఉన్న లబ్ధిదారులను గుర్తించి సెప్టెంబర్ 8వ తేదీలోగా ఆ జాబితాను పంపాలని ఆదేశించారు. ఇందుకోసం మండలంలో తహసీల్దార్, ఎంపీడీవో, యూవోఆర్డీలతో మూడు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందాలు స్మార్ట్ పల్స్ సర్వే ఆధారంగా జిల్లాలో 2,45,103 మంది ఇళ్లు లేనివారు ఉన్నారని తెలిపారు. ఈ జాబితాలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పటికే ఎన్నికల కోడ్ ఉన్నందున జిల్లాలో వెనుకబడి ఉన్నామని.. కోడ్ ముగిసిన వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. పల్లెపిలుపు కార్యక్రమంలో పాల్గొనే అధికారుల కూడా ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకాన్ని పరిశీలించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని లేని పక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ కృష్ణారెడ్డి, మండలాల నుంచి తహసీల్దార్లు, ఎంపీడీవోలు, తదితర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

'కార్పొరేషన్ల రుణాలకు లబ్ధిదారులను ఎంపిక చేయండి'

కర్నూలు(కలెక్టరేట్): బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కార్పొరేషన్ల అధికారులను కలెక్టర్ ఎస్.సత్యనారాయణ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో ఎల్‌డీఎం, ఆయా కార్పొరేషన్ల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ నెలాఖరులో వరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తులు చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించాలన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి నెలాఖరు వరకు లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. అక్టోబర్ నెల నుంచి యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు.

ఉల్లి డబ్బులు ఎవరికివ్వాలి?

ఉన్నతాధికారుల నిర్ణయంపై చర్చలు

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలు మార్కెట్ యార్డులో ప్రభుత్వం తరపున రైతుల నుంచి కొనుగోలు చేసిన ఉల్లికి డబ్బులు ఎవరికివ్వాలని మార్కెటింగ్ శాఖ అధికారులు తర్జనభర్జన పడ్తున్నారు. ఉన్నతాధికారులు తీసుకొనే నిర్ణయం ప్రకారం డబ్బులు పంపిణీ చేస్తామని సెక్రటరీ శివరామకృష్ణశాస్త్రి తెలిపారు. ఉల్లి ధర ఈ సంవత్సరం బాగా పెరిగిపోయింది. రిటైల్ మార్కెట్‌లో కిలో రూ. 40లకు విక్రయిస్తుండంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. దీంతో ఉల్లిధరను కంట్రోలు చేసేందుకు ప్రభుత్వం మార్కెట్ అధికారుల ద్వారా కొనుగోలు చేసి రాష్ట్రంలో అన్ని జిల్లాలకు సప్లయ్ చేస్తోంది. ఇప్పటిదాకా 6 వేల మెట్రిక్ టన్నుల ఉల్లిని కొని వివిధ జిల్లాలకు సరఫరా చేశారు. అయితే కొనుగోలు చేసిన ఉల్లి డబ్బు ఎవరికి ఇవ్వాలో తెలియక అధికారులు ఆందోళన చెందుతున్నారు. తమకే డబ్బులివ్వాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు కమిషన్ ఏజెంట్లు తమకే డబ్బులివ్వాలని కోరుతున్నారు. తాము రైతులకు పంటసాగుకు అప్పు ఇచ్చామని 2015లో ఉన్నతాధికారులు తమ బ్యాంకు ఖాతాలకు డబ్బులు జమ చేయాలని మొరపెట్టుకుంటున్నారు. రైతులకు కాకుండా కమిషన్ ఏజెంట్లకు డబ్బులిస్తే తమకు ఇబ్బందులెదురవుతాయోమోనని మార్కెట్ అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యను ప్రభుత్వానికి తెలిపామని, ఉన్నతాధికారులు చెప్పినట్లు డబ్బుల్ని బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామని సెక్రటరీ శివరామకృష్ణశాస్త్రి తెలిపారు.

పట్టపగలే భారీ చోరీ

నగరంలో 90 తులాల బంగారు నగలు, కిలో వెండి, రూ. లక్ష నగదు అపహరణ




దొంగలు పగులగొట్టిన ఇంటి తాళం, బీరువా తాళం

కర్నూలు: నగరంలో నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో రామచంద్రనగర్‌లో భారీచోరీ జరిగింది. పట్టపగలే దొంగలు చెలరేగిపోయి కోటీశ్వరులు అనే వ్యక్తి ఇంట్లో భారీ చోరీ చేశారు. మంగళవారం మధ్యాహ్నం ఈ సంఘటన జరిగింది. కోటీశ్వరులు ఇటీవల కాలంలో సొంత ఇల్లు కట్టించుకొని రామచంద్రనగర్‌కు మారారు. ఈయనకు ముగ్గురు కూతుళ్లు ఒక కొడుకు ఉన్నారు. కొడుకు యూకేలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నారు. ఇంట్లో శుభ కార్యం ఉండటంతో కూతుళ్లు, కోడళ్లు అందరూ రామచంద్రనగర్‌లో ఉన్న కోటీశ్వరులు ఇంటికి వచ్చారు. కొడుకు వచ్చిన తర్వాత ఇంట్లో ఉన్న బంగారు నగలు లాకర్‌లో పెడుదామని భావించారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో భార్య, ముగ్గురు కూతుర్లు, కోడలు కలిసి పక్క వీధిలో ఓ ఇంటికి ఫంక్షన్‌కు వెళ్లారు. కోటీశ్వరులు కూడా ఇంటికి తాళం వేసి పని నిమిత్తం కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లారు. తిరిగి ఇంటికి 2 గంటలకు వచ్చే సరికి ప్రహరీ గేటు, ప్రధాన ద్వారం తలుపులు బార్లా తెరిచి ఉన్నాయి. అనుమానంతో లోపలికి వెళ్లి చూస్తే బీరువా చెల్లాచెదురై ఉంది. అప్పటికీ భార్య, కూతుళ్లు, కోడలు కూడా ఇంటికి వచ్చారు. ఇంట్లో ఉన్న 90 తులాల బంగారు నగలు, కిలో వెండి, రూ. లక్ష నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. నాల్గవ పట్టణ సీఐ నాగరాజరావు సిబ్బందితో కలిసి చోరీ జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్ టీమ్ వివరాలు సేకరించాయి.

అనుమానాస్పద స్థితిలో తచ్చాడిన ముగ్గురు వ్యక్తులు

చోరీ జరిగిన సమయంలో అదే కాలనీలో ఓ ముగ్గురు వ్యక్తులు బైక్‌పై అటూ ఇటు తిరిగినట్లు తెలుస్తోంది. ఓ వ్యక్తి తలకు టోపీ ధరించగా, మరో ఇద్దరు బ్యాగు పట్టుకొని కూర్చున్నారు. చోరీ జరిగిన ఇంటిని చూస్తూ కాసేపు అటూ ఇటు తిరిగారు. స్థానికులకు అనుమానం కలిగి వారి ఫొటోలు తీసి వారి బైక్ నెంబరు ఏపీ-21-4590గా గుర్తించారు. వారిని పట్టుకునేందుకు ప్రయత్నించగా ఆ ముగ్గురూ పరారయ్యారు. పట్టపగలే పెద్దమొత్తంలో చోరీ జరగడంతో పోలీసు శాఖలో కలకలం రేగింది. వారం రోజుల కిందట ఇదే కాలనీలో ఓ ఇంట్లో చోరీ జరిగింది. గత నెల వ్యవధిలోనే కృష్ణానగర్‌లో వరుసగా మూడు స్నాచింగ్‌లు జరిగాయి. దొంగలు చెలరేగి పోతుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

క్రిష్ణానగర్‌లో మరో చోరీ

కర్నూలు: నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగలు పట్టపగలే హల్‌చల్ చేశారు. రామచంద్రనగర్‌లో కోటీశ్వర్ ఇంట్లో చోరీ గురించి పోలీసులు ఆరా తీస్తుండగానే క్రిష్ణానగర్‌లోని పాత తహసీల్దార్ కార్యాలయ సమీపంలో ఓ ఇంట్లో చోరీ జరిగినట్లు సమాచారం వచ్చింది. దీంతో సీఐ నాగరాజరావు, ఫింగర్ ప్రింట్స్ అధికారులు, క్లూజ్‌టీంలు హుటాహుటిన అక్కడికి వెళ్లారు. వాణి అనే మహిళ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. వాణి స్థానిక శరీన్‌నగర్‌లోని జడ్పీహెచ్ స్కూల్‌లో టీచర్‌గా పని చేస్తున్నారు. మంగళవారం ఉదయం యథావిథిగా పాఠశాలకు వెళ్లింది. సాయంత్రం 4 గంటలకు ఇంటికి వచ్చి చూస్తే ఇంటి తలుపు తెరిచి ఉన్నాయి. బీరువాలో ఉన్న 3 తులాల బంగారు నగలు, రూ.15 వేల నగదు చోరీ అయినట్లు గుర్తించింది. పోలీసులు, క్లూజ్‌టీంలు వివరాలు సేకరించారు. ఒకే రోజు రెండు దొంగతనాలు జరగడంతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు.

● 20 రోజుల కింద నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో సీతారాంనగర్‌లో పవన్‌వినయ్ అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగింది. 3 తులాలు బంగారు నగలు అపహరించారు. అలాగే 3 నెలల కింద షరీన్‌నగర్‌లో ఓ భారీ చోరీ జరిగింది. ఇదే నెలలో మూడు స్నాచింగ్‌లు జరగడంతో క్రిష్ణానగర్, శరీన్‌నగర్ కాలనీవాసులు బెంబేలెత్తుతున్నారు. నిత్యం నిఘా ఉంచాల్సిన పోలీసులు వరుస దొంగతనాలు జరుగుతున్నా పట్టించుకోక పోవడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

సీఎం సమక్షంలో విజయోత్సవాలు

బ్రహ్మానందరెడ్డికి కేక్ తినిపించిన సీఎం చంద్రబాబు

గెలుపు రథ సారథులకు అభినందనలు

1న నంద్యాలలో సమీక్షా సమావేశం

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికలో భారీ మెజార్టీతో గెలిచిన టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. మంగళవారం సాయంత్రం 5 గంటల సమయంలో భూమా బ్రహ్మానందరెడ్డి, మంత్రి అఖిలప్రియ, ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్, ఏపీఆర్ఐసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కొప్పుల శివనాగిరెడ్డి, ఆళ్ళగడ్డ మార్కెట్ యార్డు చైర్మన్ బీవీ రామిరెడ్డి, మాజీ మున్సిపల్ టీడీపీ ఫ్లోర్ లీడర్ ఏవీఆర్ ప్రసాద్, సూరజ్ గ్రూపు హోటల్స్ అధినేత సూరజ్ రామిరెడ్డి, నాయకులు ఎంఎల్ కాంతారెడ్డి, కొండారెడ్డి, కృపాకర్, గురునాథ్‌రెడ్డి సీఎంను కలిశారు. నంద్యాల ఉప ఎన్నిక గెలుపునకు రథసారథులుగా వ్యవహరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఎన్ అమర్‌నాథ్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగులు, మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డిలతో పాటు బ్రహ్మానందరెడ్డి, అఖిలప్రియలను సీఎం అభినందించారు. అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేశా రు. ఎమ్మెల్యేగా గెలిచిన బ్రహ్మానందరెడ్డికి స్వయాన ముఖ్యమంత్రి చంద్రబాబు కేక్ తినిపించి అభినందించారు. సెప్టెంబర్ 1వ తేదీన నంద్యాలలో టీడీపీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించాలని సీఎం స్థానిక నాయకులకు సూచించారు. గ్రామాలు, వార్డుల వారీగా వచ్చిన ఓట్లపై సమీక్షించాలని ఆదే శించారు. రోడ్ల విస్తరణ బాధితులకు నష్టపరిహారం చెల్లింపు, ఇతర అభివృద్ధి పనులను వేగవంతంగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాలని, ఈ మేరకు సమీక్షా సమావేశంలో స్థానిక నాయకులంతా సమష్టిగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు.



సీఎంను కలిసిన ఎంపీ ఎస్పీవై రెడ్డి

సీఎంను కలిసిన ఎంపీ ఎస్‌పీవైరెడ్డి కుటుంబం

సీఎం చంద్రబాబు నాయుడును సోమవారం మధ్యాహ్నం ఎంపీ ఎస్‌పీవైరెడ్డి కుటుంబ సభ్యులు అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో కలిశారు. రాష్ట్ర మంత్రి కాల్వ శ్రీనివాసులు ఎంపీ కుటుంబ సభ్యులను సీఎం చాంబర్‌కు తీసుకు వెళ్ళారు. ఎంపీ ఎస్‌పీవైరెడ్డితో పాటు కూతురు సుజల, అల్లుడు శ్రీధర్‌రెడ్డిలు సీఎంతో మాట్లాడారు. ఉప ఎన్నికలో టీడీపీ విజయం కోసం కృషి చేసిన ఎంపీ ఎస్‌పీవైరెడ్డి కుటుంబ సభ్యులను సీఎం అభినందించారు.

'జీఎస్టీ అమలు బాధ్యత అధికారులదే'

కర్నూలు(సీ.క్యాంప్): దేవదాయ శాఖలో సేవలపై జీఎస్టీ అమలు చేసే బాధ్యత అధికారులదేనని దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ దేముళ్లు అన్నారు. మంగళవారం నగరంలో దేవాదాయశాఖ ఏసీ కార్యాలయంలో దేవాలయ కార్యనిర్వహణాధికారులకు జీఎస్టీ అమలుపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో దేవాదాయ సిబ్బందికి వాణిజ్య పన్నులశాఖ జిల్లా అధికారి శ్రీవెంకటేశం జీఎస్టీపై వివరణ ఇచ్చారు. సదస్సులో డీటీవో క్రిష్ణారెడ్డి, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆనంద్‌కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మృత్యు శకటం

- కళాశాల విద్యార్థినిలపై దూసుకెళ్లిన టిప్పర్
- ఒకరి మృతి, ఏడుగురికి గాయాలు
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ
- శోక సంద్రంలో కుటుంబ సభ్యులు
- టిప్పర్ డ్రైవర్ పరార్
- కళాశాలకు వెళుతుండగా ప్రమాదం

ఓర్వకల్లు: రెప్పపాటులో ప్రమాదం. ఓర్వకల్లులోని ఆర్‌సీ ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిలపై టిప్పర్ దూసుకెళ్లింది. రోడ్డు పక్క నుంచి నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థినిలు ఈ ప్రమాదానికి గురయ్యారు. నంద్యాల వైపు నుంచి కర్నూలు వైపు వెళ్తున్న టిప్పరు ఢీకొట్టడంతో ఒక విద్యార్థిని అక్కడికక్కడే మృతి చెందింది. ఏడుగురు గాయపడ్డారు.

ఓర్వకల్లులోని ఆర్‌సీ ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు కాలేజీకి వెళుతుండగా నంద్యాల వైపు నుంచి కర్నూలు వెళ్తున్న ఏపీ21-టీడబ్ల్యూ0969 నెంబరు గల కంకర టిప్పర్ అతివేగంగా వెనుక వైపు నుంచి దూసుకెళ్లింది. హుసేనాపురం గ్రామానికి చెందిన స్వామన్న, నీలమ్మల నాల్గవ కుమార్తె శాంతికుమారి(17) తలపై నుంచి టిప్పర్ వెళ్లడంతో ఆమె తల నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందింది. శకునాల గ్రామానికి చెందిన రంగస్వామి, పద్మావతి రెండో కుమార్తె మహాలక్ష్మి పరిస్థితి ఆందోళనకంగా ఉంది. శకునాల గ్రామానికి చెందిన శోభారాణి, నిర్మల, వడ్ల మాధవి, కాల్వ గ్రామానికి చెందిన సుస్మిత, హుసేనాపురం గ్రామానికి చెందిన మమత, ఓర్వకల్లు గ్రామానికి చెందిన పరిమిళకు గాయాలు అయ్యాయి. వీరందరూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రెండు నిమిషాల్లో కళాశాలకు చేరుకునేలోపు ఈ ప్రమాదం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు అయ్యారు. విద్యార్థినిలపై కంకర టిప్పర్ దూసుకెళ్లి బోల్తా పడటంతో కంకర కింద విద్యార్థులు ఉన్నారేమోనని ఎస్‌ఐ ఎక్స్‌కవేటర్ సహాయంతో టిప్పర్‌ను వెలికితీసి గాలించారు. ప్రమాదం జరిగిన వెంటనే టిప్పర్ డ్రైవర్ పరారయ్యాడు. సంఘటన విషయం తెలిసిన వెంటనే ప్రజలు, విద్యార్థుల కుటుంబ సభ్యులు భారీ ఎత్తున అక్కడికి తరలివచ్చారు. రోడ్డు ప్రమాదాన్ని ఎస్పీ గోపినాథ్‌జెట్టీ పరిశీలించి ఎస్‌ఐని అడిగి వివరాలు తెలుసుకున్నారు. సంఘటనా స్థలాన్ని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్‌రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, సర్పంచ్‌లు పెద్దయ్య, చిన్న అయ్యన్న, వైసీపీ మండల కన్వీనర్ లక్ష్మీకాంతారెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కేసు నమోదు:

ఓర్వకల్లు మండలం వెంకటాపురం గ్రామ సమీపాన ఉన్న శ్రీలక్ష్మీ రోడ్డు మెటల్ వర్క్ యజమాని నారాయణరెడ్డి, టిప్పర్ డ్రైవర్ గోవిందుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ చంద్రబాబునాయుడు తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహనం నారాయణ రెడ్డిని గుర్తించారు. డ్రైవర్ గోవిందు డ్రైవింగ్ లైసెన్స్ ఆరు నెలల క్రితం రద్దయిందని ఎస్‌ఐ తెలిపారు.



నుజ్జునుజ్జయిన శాంతి కుమారి మృతదేహం



ప్రమాదానికి కారణమైన టిప్పర్

కంటతడి పెట్టిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు

రోడ్డు ప్రమాదంలో ఒక విద్యార్థిని మృతి చెందడం, ఏడుగురు గాయపడటం చూసి ఆర్‌సీ ఎల్లారెడ్డి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగభూషణ్‌రెడ్డి, అధ్యాపకులు, కంటతడి పెట్టారు. ప్రిన్సిపాల్ కళాశాలకు సెలవు ప్రకటించారు.

క్షతగాత్రులను పరామర్శించిన జిల్లా అధికారులు

కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహాలక్ష్మి, పరిమిళ, మమత, నిర్మల, సుస్మిత, శోభారాణి, మాధవిలను కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ గోపినాథ్‌జెట్టి, జేసీ ప్రసన్నవెంకటేశ్‌తో పాటు బీజేపీ రాష్ట్ర నాయకులు రాంభూపాల్‌రెడ్డి, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ మల్లికార్జునరెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు గౌరువెంకటరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత, ఆర్డీవో హుసేన్‌సాహెబ్, డీఎస్పీ రమణమూర్తి, జడ్పీ చైర్మన్ సతీమణి జ్యోతి, తహసీల్దార్ శ్రీనాథ్, ఎంపీడీవో మాధవీలత, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, డీఎస్పీ రమణమూర్తి, సీఐ నాగరాజుయాదవ్, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు సోమసుందరం, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నాగేశ్వరి పరామర్శించారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ సత్యనారాయణ డాక్టర్లను ఆదేశించారు. పొదుపు లక్ష్మి మండల సమాఖ్య గౌరవ సలహాదారురాలు విజయభారతి క్షతగాత్రులను పరామర్శించి ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

మహాలక్ష్మి పరిస్థితి కొంత విషమం

కర్నూలు(హాస్పిటల్): ఓర్వకల్లు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినుల్లో శకునాలకు చెందిన ఇంటర్ విద్యార్థిని మహాలక్ష్మి ఆరోగ్య పరిస్థితి కొంత విషమంగా ఉంది. వైద్యులు ఆమెను ఏఎంసీలో, ఎస్‌ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచారు. మిగిలిన వారికి న్యూరోసర్జరి వార్డులో చికిత్స చేస్తున్నట్లు వైద్యులు తెలిపారు.

విద్యుదాఘాతానికి గురైన విద్యార్థి

చికిత్స పొందుతూ మృతి

పత్తికొండ టౌన్: గాలిమరల దగ్గర విద్యుదాఘాతానికి గురైన విద్యార్థి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. పత్తికొండ మండలం పెద్దహుల్తి గ్రామంలో బోయ నారాయణ, లక్ష్మి ఏకైక కుమారుడు సంజీవకుమార్ ఆగస్టు 20వతేదీన సెలవు దినం కావడంతో గ్రామంలోని విద్యుత్ గాలిమరల దగ్గరకు తోటి స్నేహితులతో కలిసి వెళ్లాడు. అక్కడ ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. పత్తికొండ ప్రభుత్వాస్పత్రికి తరలించి తర్వాత కర్నూలు పెద్దాసుపత్రికి తీసుకెళ్లారు. వారం రోజులు చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఎస్‌ఐ మధుసూదన్ రావు సిబ్బందితో కలిసి వివరాలు తెలుసుకుని కేసు దర్యాప్తు చేపట్టారు.

మోటార్ బైక్‌లు బోల్తా

● ఒకరి మృతి ● మరొకరి తీవ్రగాయాలు

ప్యాపిలి: మండలంలోని గార్లదిన్నె సమీపంలో మంగళవారం మోటార్‌బైక్ బోల్తా పడింది. ఈ సంఘటనలో మాలవాసు(37) అనే సెక్యూరిటీ గార్డు మృతి చెందగా, మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. కడప జిల్లా జమ్మలమడుగుకు చెందిన మాలవాసు రాచర్ల సిమెంట్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. అయితే వాసు, మరో సెక్యూరిటీ గార్డు మురళి కలిసి మోటార్ బైక్‌పై బనగానెపల్లెకు బయలుదేరారు. మార్గమధ్యంలోని గార్లదిన్నె గ్రామం దాటగానే ప్రమాదవశాత్తు మోటార్‌బైక్ బోల్తా పడింది. ఈ సంఘటనలో మాలవాసు తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మురళికి కూడా తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించినట్లు జలదుర్గం పోలీసులు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కారు - మోటారు సైకిల్ ఢీ ఇద్దరికి గాయాలు

బేతంచెర్ల: అయ్యలచెరువు ప్రాంతంలో ఎదురెదురుగా వస్తున్న మోటారుసైకిల్-కారు ఢీ కొన్న ఘటనలో బాలు, వెంకటేష్‌లకు గాయాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. బేతంచెర్ల వైపు నుంచి అయ్యలచెరువుకు మోటారుసైకిల్‌పై వెళ్తున్న బాలు, వెంకటేష్‌లను కర్నూలు వైపు నుంచి బేతంచెర్లకు వస్తుండగా కారు ఢీ కొట్టడంతో బాలు, వెంకటేష్ తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన ఇద్దరిని ప్రైవేటు ఆస్పత్రికి తరలించా వైద్యం చేస్తున్నారు.

ఎమ్మెల్సీ గంగులపై కేసు కొట్టివేత

ఆళ్లగడ్డ: ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డిపై న మోదైన కేసును జూనియర్ సివిల్ జడ్జి దివాకర్ మంగళవారం కొట్టివేశారు. 2014 మే 7న జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో పట్టణానికి చెందిన అప్పటి వైసీపీ నాయకుడు కుమార్‌రెడ్డి ఫిర్యాదు మేరకు అప్పటి టీడీపీ నాయకుడు, ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, సుభాష్‌రెడ్డి, బిజేంద్రారెడ్డి, విజయసింహారెడ్డి, ఇరిగెల రాంపుల్లారెడ్డి మరో ఐదుగురిపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు పూర్వపరాలను విచారించిన జూనియర్ సివిల్ జడ్జి దివాకర్ సాక్ష్యాధారాలు రుజువు చేయక పోవటంతో కేసు కొట్టివేస్తూ తీర్పు చెప్పారు. నిందితుల తరపున లాయర్ సోమశేఖర్‌రెడ్డి వాదించారు.

మానవసేవే.. మాధవసేవ

● డీఐజీ మహమ్మద్ ఇక్బాల్

కర్నూలు(ఎడ్యుకేషన్): మానవసేవే మాధవసేవ అని డీఐజీ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.అబ్దుల్ ఖాదర్ అధ్యక్షతన ఫ్రెషర్స్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ ఎవరో వస్తారు.. ఏదో చేస్తారు.. అని ఎదురు చూడకుండా మన పనులు మనమే చేసుకోవాలని, అందులో భాగంగానే కళాశాలలో లక్షల విలువ చేసే పనులు చేపట్టామన్నారు. మరికొన్ని పనులు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని ప్రిన్సిపాల్‌ను కోరామన్నారు. మునిసిపల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి కన్నవారి కలలను సాకారం చేయాలన్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే పద్ధతిని క్లుప్తంగా వివరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా చదివితే లక్ష్యసాధన సులువన్నారు. సీనియర్లు, జూనియర్లతో సోదరాభావంతో మెలగాలన్నారు. అనంతరం విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో డా. వీరాచారి. మాధవీలత, శ్రీదేవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఐజీ మహమ్మద్ ఇక్బాల్

భూమా బ్రహ్మానందరెడ్డి విజయం పట్ల హర్షం

నంద్యాల రూరల్: నంద్యాల ఉప ఎన్నికలో భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం హర్షణీయమని బీజేపీ రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శి సయ్యద్ ముక్తార్ బాషా పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికలో ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారన్నారు. ప్రతి రౌండ్‌లోనూ మెజార్టీ రావడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. నంద్యాల ప్రజలు శాంతి కోరేవారని, ఎవరైతే అభివృద్ధి చేస్తారని నమ్మారో వారికే పట్టం కట్టారని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నంద్యాలపై ప్రత్యేక దృష్టి సారించి, అభివృద్ధి పనులకు నిధులను ఎక్కువగా విడుదల చేయటం హర్షించదగ్గ విషయమని అన్నారు. నంద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి నంద్యాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.

ప్రసాదం లడ్డూ ధర రూ.45 వేలు


లడ్డూ ప్రసాదంతో భక్తుడు

నంద్యాల టౌన్: మహానంది మండలం ఎం.తిమ్మాపురంలో గణేష్ నిమజ్జనం మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ నిమజ్జనం మండల ఎస్ఐ పెద్దయ్యనాయుడు పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. గణేష్ ప్రసాదం లడ్డూ అత్యధిక ధరకు భక్తులు కైవసం చేసుకున్నారు. ఎం.తిమ్మాపురంలోని గణేశ్ లడ్డూ ప్రసాదాన్ని స్థానిక భక్తుడు పాల ఉసేని రూ.45 వేలకు దక్కించుకున్నారు. అదే విధంగా వాల్మీకి పేటలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద లడ్డూ ప్రసాదాన్ని స్థానిక భక్తుడు భానుముక్కల చిన్న వెంకటసుబ్బయ్య గౌడ్ రూ.25 వేలకు దక్కించుకున్నారు. మహానంది దేవస్థానంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. మహానందిలో నృత్య ప్రదర్శన పలువురిని ఆకర్షించింది. నిమజ్జనం ఘనంగా నిర్వహించారు.

మోడల్ స్కూల్‌లో వినాయక నిమజ్జనం


మట్టి వినాయకుడిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న ప్రిన్సిపాల్, సిబ్బంది

గోస్పాడు: మండలంలోని గోస్పాడులో ఉన్న మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపాల్ ఇష్రత్‌బేగం ఆధ్వర్యంలో వినాయక విగ్రహ నిమజ్జనం చేశారు. వినాయక చవితి సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన చిన్న మట్టి వినాయకుడికి 5 రోజుల పాటు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే అన్ని మతాలను గౌరవించే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అన్ని కులాలు, మతాలు సమానమేననే భావన విద్యార్థి దశలో తెలుసుకుంటే భవిష్యత్తులో సోదర భావంతో మెలుగుతారన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఇష్రత్‌బేగం

గోస్పాడు: తెలుగుభాషా దినోత్సవాన్ని మంగళవారం గోస్పాడు మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ ఇష్రత్‌బేగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలుగు భాషకు ప్రాచీన హోదాలభించడం మనకెంతో గర్వకారణమన్నారు. విద్యార్థులు ఏ మీడియంలో చదువుకున్నా తెలుగుభాషను మరిచిపోకూడదన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

అభిరుచి మధు ఇంటి వద్ద కారు ధ్వంసం

నంద్యాల (నూనెపల్లె): టీడీపీ నేత అభిరుచి మధు ఇంటి వద్ద సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు కారు అద్దాలు ధ్వంసం చేశారు. ఇటీవలే టీడీపీ నేత అభిరుచి మధుపై వైసీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి హత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. శిల్పాపై, ఆయన అనుచరులపై కేసు కూడా నమోదు అయింది. ఈ నేపథ్యంలో సోమవారం అర్ధరాత్రి అభిరుచి మధు ఇంటి వద్ద కరిముల్లాకు చెందిన ఏపీ 10 ఏకే 123 కారును గుర్తు తెలియని వ్యక్తులు అద్దాలు పగులగొట్టి వెళ్లిపోయారు. అభిరుచి మధు లక్ష్యంగా దాడి జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

దివ్యాంగులకు నిత్యావసర వస్తువుల పంపిణీ


వస్తువులు పంపిణీ చేస్తున్న పవన్ అభిమానులు

నంద్యాల రూరల్: జన సేన సేవాదళ్ అధ్యక్షుడు, సినీ హీరో పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా దివ్యాంగులకు నిత్యావసర సరుకులు, బక్కెట్లను జనసేన సేవాదళ్ సభ్యుడు దాసరి రవి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాసరి రవి మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో అభిమానులు పాల్గొని ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధు, చాంద్, జాబీర్, సతీష్, రాజు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుదాం

డాక్టర్ రామకృష్ణారెడ్డి ● అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



మాట్లాడుతున్న డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఆవుపేడతో వినాయకుడి బొమ్మను తయారు చేసిన మహిళను సన్మానిస్తున్న దృశ్యం

నంద్యాల (కల్చరల్): గణేష్ ఉత్సవాలను గత 20 సంవత్సరాల నుంచి గణేష్ కేంద్ర సమితి ఆధ్వర్యంలో ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు కేంద్ర సమితి గౌరవాధ్యక్షుడు డాక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాలలో గణేష్ నిమజ్జనోత్సవాలలో భాగంగా గాంధీచౌక్ వద్ద గణేష్ కేంద్ర సమితి ఆధ్వర్యంలో స్వాగత సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో ఆర్ఎస్ఎస్‌కు చెందిన బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మనలో దేశభక్తి ఉండాలంటే చైనా వస్తువుల వాడకాన్ని నిషేధించాలని అన్నారు. ముందుగా కల్పనా సెంటర్‌లో ఏర్పాటు చేసిన వివేకానంద విగ్రహానికి నంద్యాల తహసీల్దార్ జయరామిరెడ్డి పూలమాల వేసి ఉత్సవాన్ని ప్రారంభించారు. సమితి కార్యాధ్యక్షుడు గంగిశెట్టి విజయ్‌కుమార్ ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం గణేశ్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిద్దామని అన్నారు. బాల అకాడమీకి చెందిన విద్యార్థులచే నిర్వహించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ సభలో వక్తలు ప్రసంగిస్తూ వినాయక చవితి విశిష్టత, పండుగ సందర్భంగా వినాయకుడికి సమర్పించే వివిధ రకాల పత్రులు, వాటి గురించి వివరించారు. ఆవుపేడతో వినాయక విగ్రహాన్ని తయారు చేసిన శ్రీదేవిని, ఉత్సవాలకు సంబంధించిన దాతలను గణేష్ కేంద్ర సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గెలివి సహదేవుడు, డాక్టర్ అశ్వినికుమార్, మేడా మురళి, డాక్టర్ ఆదినారాయణ, బాల అకాడమీ రవీంద్రనాథ్, వైద్యం నాగేంద్ర, నెరవాటి అమర్‌నాథ్, నిమ్మకాయల సుధాకర్, దివీ హయగ్రీవాచార్యులు, మోహన్‌గుప్తా, పినాకపాణి, కౌన్సిలర్లు, దాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లడ్డూ వేలం పాట

నంద్యాల సంజీవనగర్‌లోని సత్యసాయి కళ్యాణ మండపం వద్ద ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహం వద్ద లడ్డూను ఒక భక్తుడు రూ.48,999లకు వేలం పాట పాడి దక్కించుకున్నారు.

ఘనంగా నిమజ్జనోత్సవం

నంద్యాలలో గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఐదు రోజుల పాటు పూజలందుకున్న వినాయక విగ్రహాలను నంద్యాల చెరువులో మంగళవారం నిమజ్జనం చేశారు. ఉదయం 9 గంటలకు గణేష్ కేంద్ర సమితి గౌరవ అధ్యక్షుడు డాక్టర్ రామకృష్ణారెడ్డి నేతృత్వంలో సమితి కార్యాధ్యక్షుడు గంగిశెట్టి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో తొలి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ రవిప్రకాశ్, ఆర్‌డీవో రాంసుందర్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ నాయకులు వాసు, నిమ్మకాయల సుధాకర్, వైద్యం నాగేంద్ర పాల్గొన్నారు.

క్రేన్‌ల ఏర్పాటు

నంద్యాల చెరువు కట్ట వద్ద 4 క్రేన్‌ల ద్వారా పట్టణంలోని వినాయక విగ్రహాలను జాగ్రత్తగా చెరువు కట్ట అంచు వెంబడి చెరువులోకి జాగ్రత్తగా దించి నిమజ్జనం చేశారు.

ఆనంద సంబరాలు

నిమజ్జనానికి తరలి వస్తున్న గణపతులకు స్వాగతం పలుకుతూ మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. మహిళలు, చిన్నారులు భారీగా నిమజ్జనానికి తరలి వచ్చారు.

ప్రసాద వితరణ

పలు స్వచ్ఛంద సంస్థలు, గణేష్ విగ్రహాల నిర్వాహకులు, సంఘమిత్ర సేవా సమితి, ఫైవ్‌స్టార్ చికెన్ సెంటర్ నిర్వాహకులు, వాసవీ యూత్ క్లబ్‌ల ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీనివాస సెంటర్, రాజ్ థియేటర్ సెంటర్, గాంధీచౌక్, ఆత్మకూరు బస్టాండ్ గణేష్ విగ్రహాల వద్ద, టెక్కె, నూనెపల్లె తదితర ప్రాంతాల్లో ప్రసాద వితరణ కౌంటర్లను ఏర్పాటు చేశారు.


నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు

గణేశ్ నిమజ్జనానికి భారీ బందోబస్తు

నంద్యాల (నూనెపల్లె): నంద్యాలలో మంగళవారం నిర్వహించిన గణేశ్ నిమజ్జన వేడుకలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఓఎస్‌డీ రవిప్రకాశ్ పర్యవేక్షణలో సిబ్బందిని నియమించారు. స్పెషల్ ఫోర్స్ బలగాలు, 5 మంది డీఎస్పీలు, 16 మంది సీఐలు, 36 మంది ఎస్ఐలు, 71 మంది ఏఎస్ఐలు, 250 మంది కానిస్టేబుళ్లు, 150 మంది హోంగార్డులు, 19 మంది మహిళా కానిస్టేబుళ్లను నియమించారు. మంగళవారం వారికి నిర్వహించిన ప్రాంతాల్లో విధులు నిర్వహించారు. కర్నూలు రేంజ్ డీఐజీ ఘట్టమనేని శ్రీనివాస్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

పాణ్యంలో..

మండలంలో మంగళవారం గణేశ్ నిమజ్జనాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. స్థానిక అయ్యపురెడ్డి కాలనీలోని ఫ్రెండ్స్ వినాయక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. డప్పు వాయిద్యాలు, బాణసంచా పేలుళ్ల మధ్య గణేష్ విగ్రహాలను పురవీధుల గుండా పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. మహిళలు, యువకులు రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం స్థానిక ఊరిముందరి చెరువులో విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాణ్యం ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

'వర్ణమాల నేర్పుదాం.. మాతృభాషకు ప్రాధాన్యం ఇద్దాం'

నంద్యాల (కల్చరల్): తెలుగులో వర్ణమాల నేర్పుదాం.. మాతృభాషకు ప్రాధాన్యం ఇద్దామని బాలచంద్ర సమతా స్కూల్ కరస్పాండెంట్ బాలచంద్రుడు పేర్కొన్నారు. సమత పాఠశాలలో బుధవారం గిడుగు రామ్మూర్తి పంతులు, జాతీయ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుభాష స్వచ్ఛమైనదని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులలో ఉత్సాహం ఇచ్చేది క్రీడలని, ప్రతి విద్యార్థిలో ఏదో ఒక నైపుణ్యం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాహిత్య సీమ సంస్థ

నంద్యాలలోని శ్రీశైలం పబ్లిక్ స్కూల్‌లో సాహిత్య సీమ సంస్థ ఆధ్వర్యంలో వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి 154వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పోచా బ్రహ్మానందరెడ్డి, కొండూరి శ్రీదేవి, రామ్మోహన్‌శర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి మహబూబ్‌బాషా అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం వక్తలు తెలుగుభాష ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరించారు. వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వేణుమాధవ్, రవికుమార్, సురేష్‌రెడ్డి, నరసింహులు, నీలకంఠమాచారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపు అభివృద్ధికి దోహదం: భరద్వాజశర్మ

బండిఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నికలో తెలుగు దేశం పార్టీ గెలుపు అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని శ్రీశైలం ట్రస్టు బోర్డు మాజీ సభ్యుడు చిట్టిబొట్ల భరద్వాజ శర్మ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎవరూ ఊహించని రీతిలో నంద్యాలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27,466 ఓట్లతో అఖండ మెజార్టీ సాధించడం టీడీపీ ఘనతేనని అన్నారు. ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి నంద్యాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

కిలో మిరపకాయలు రూ.10

పాణ్యం: గోరుకల్లు గ్రామానికి చెందిన నారాయణ తన పొలంలో పండిన మిర్చిని కిలో రూ. 10 ప్రకారం విక్రయించడంతో వినియోగదారులు విశేషంగా కొనుగోలు చేశారు. ఇటీవల మిరపకాయ ధరలు విపరీతంగా పెరగడంతో కొనుగోలు పడిపోయింది. ప్రస్తుతం మార్కెట్‌లో రూ.30 నుంచి రూ.40 వరకు ధర పలుకుతుండగా మంగళవారం గోరుకల్లు గ్రామానికి చెందిన రైతు నారాయణ తన పంట భూమిలో పండించిన మిరప కాయలను ట్రాక్టరులో తీసుకొచ్చి పాణ్యంలో కిలో రూ.10 కి అమ్మడంతో ప్రజలు తండోపతండాలుగా వచ్చి కొనుగోలు చేశారు. తెచ్చిన అరగంట లోపే ట్రాక్టర్ మిరపకాయలు అమ్ముడుకావడం విశేషం. మార్కెట్‌కు వెళ్లడం, అక్కడి దళారులు చెప్పిన ధరకు విక్రయించే బదులు నేరుగా ప్రజలకే విక్రయిస్తే మంచిదన్న నిర్ణయంతో ఈ అమ్మకాలు చేపట్టినట్లు రైతు నారాయణ తెలిపారు.

'విద్యతో పాటు క్రీడలూ అవసరం'


విద్యార్థులకు మెడల్స్ పంపిణీ చేస్తున్న షేక్షావలిరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని గురురాజ పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక గురురాజ పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. హాకీ మాంత్రికుడు భారతరత్న మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి షేక్షావలిరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వివిధ క్రీడల్లో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన గురురాజ పాఠశాల విద్యార్థులకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మైక్యూర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

పాణ్యం: మండలంలోని కొణిదేడులో మంగళవారం కర్నూలుకు చెందిన మైక్యూర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 80 మందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సెప్టెంబర్ 5వ తేదీ టీచర్స్‌డే సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులకు, సిబ్బందికి, కుటుంబ సభ్యులకు 10వ తేదీ వరకు అన్ని వ్యాధులకు నిర్ధారణ పరీక్షలు 50 శాతం రాయితీతో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డీజీఎం డాక్టర్ శ్రీకాంత్, సిబ్బంది రవిబాబు, రమణారెడ్డి పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో ఆహార పొట్లాల పంపిణీ

నంద్యాల (ఎడ్యుకేషన్): ప్రముఖ సినీ నటుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జనసేనా సేవాదళ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం రైల్వే స్టేషన్, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో నిరాదరణకు గురైన పేదలకు ఆహార పొట్లాలు, వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. రాముడు, జగదీష్, రవి తిరుపం, రమేష్, రసూల్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆహార ప్యాకెట్లను అందజేస్తున్న జనసేన కార్యకర్తలు

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలిగా రాజేశ్వరమ్మ


బాధ్యతలు చేపడుతున్న రాజేశ్వరమ్మ
(ఇన్‌సెట్‌లో) రాజేశ్వరమ్మ

నంద్యాల (ఎడ్యుకేషన్): రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలిగా నంద్యాలకు చెందిన స్టార్ సొసైటీ అధ్యక్షురాలు ఎరుకల రాజేశ్వరమ్మ ఎంపికయ్యారు. ఆగస్టు నెల 3వ తేదీన అమరావతి సచివాలయంలోని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ స్పెషల్ కమిషన్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియను నిర్వహించటం జరిగింది. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 55 మంది అభ్యర్థులు పాల్గొన్నట్లు ఎరుకల రాజేశ్వరమ్మ తెలిపారు. కాగా సోమవారం రాత్రి సచివాలయంలో తనను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలిగా ఎంపిక చేశారని రాజేశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వరమ్మ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం, వీధి బాలలు, ఇంటి నుంచి పారిపోయిన పిల్లలు, అనాథ పిల్లల సంరక్షణ కోసం తాను చేసిన సేవలను గుర్తించి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సునీత ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం మరిన్ని సేవలు అందిస్తానని రాజేశ్వరమ్మ పేర్కొన్నారు.

వర్షంతో రోడ్డుపై మురుగు నీరు



సంజీవనగర్ గేటు రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీరు

నంద్యాల టౌన్: పట్టణంలో వర్షం కురవడంతో మురుగునీరు రోడ్లపైనే ప్రవహించింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పట్టణంలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉండటంతో చిన్నపాటి వర్షానికే రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తోంది. పట్టణంలోని ప్రధాన కేంద్రమైన సంజీవనగర్ గేటు, శ్రీనివాససెంటర్, కల్పనా సెంటర్, బాలాజీ కాంప్లెక్స్ సర్కిల్స్‌లో మురుగునీరు రోడ్లపై ప్రవహించింది. మురుగు కాలువలు చిన్నగా ఉండటంతో పాటు శిథిలావస్థలో ఉండటం, నీరు వెళ్లడానికి మార్గం లేకపోవడంతో వరద నీటితో మురుగు నీరు కలిసి రోడ్లపై ప్రవహిస్తోంది. లోతట్టు ప్రాంతాల్లో మురుగునీరు నివాస గృహాల్లోకి వెళ్తుండటంతో బాధితులు ఇబ్బంది పడుతున్నారు. మురుగునీరు దుర్వాసన వెదజల్లడం, చెత్తా చెదారం రోడ్లపై నిల్వ ఉండటంతో ఇబ్బందిగా మారింది.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



గురురాజలో గిడుగు జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాలోని గురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం తెలుగుభాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అమ్మభాష గొప్పతనంపై కవితా రచనా పోటీలను నిర్వహించారు. చిన్నారులు శతక పద్యాలు, కవితా గానంలో ఆలపించారు. పాఠశాల తెలుగు పండితులు వీరయ్య తెలుగుభాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

చైతన్య విద్యాసంస్థల్లో

పట్టణంలోని చామకాల్వ సెంటర్ సమీపంలోని చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ బ్రాంచి -4లో, స్థానిక రైతు బజార్ సమీపంలోని చైతన్య పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ రాఘునాథ్‌రెడ్డి, మనోరమలు గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అలర్పించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యాసంస్థల ఏజీఎం సురేష్, సహాయ ఏజీఎం ప్రశాంత్‌కుమార్, ఏవోలు బాలు, చంద్రమౌళి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

నంది అకాడమీలో..

స్థానిక కాంతినగర్‌లోని నంది ఇంటర్నేషనల్ స్కూల్‌లో తెలుగుభాషా దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నంది అకాడమీ ఇన్‌చార్జి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆంగ్లం చదివితేనే గుర్తింపు అనే అపోహ తెలుగును క్షీణింప చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు భాషను, సంస్కృతిని, ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో షేకావత్, కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

నంద్యాల టౌన్: నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ దేశం సులోచన తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానంగా 14వ ఆర్థిక సంఘం నిధులు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధుల కింద టెండర్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొనాలని కోరారు.



నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: కలెక్టర్



సమావేశంలో ప్రసంగిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(కలెక్టరేట్): మొక్కలు నాటే విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఎస్. సత్యనారాయణ హెచ్చరించారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో డీఆర్‌డీఏ సిబ్బంది, హార్టికల్చర్, ఏపీఎంఐపీ సిబ్బందితో మొక్కల పెంపకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు కోటి మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించారని, ఈ లక్ష్యాన్ని చేరుకొనేందుకు ప్రతి అధికారి చొరవ చూపాలన్నారు. ఇటీవల జిల్లాలో వర్షాలు బాగా కురిశాయని, మండల అధికారులు వారికి కేటాయించిన స్థలాల్లో గుంతలు తవ్వించుకొని మొక్కలు నాటాలన్నారు. మొక్కలు నాటిన తర్వాత వాటిని జియోట్యాగింగ్ తప్పకుండా చేయాలన్నారు. నాటిన మొక్కలు ఎండి పోకుండా సంరక్షణ బాధ్యతలను ప్రతి ఒక్కరూ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పండ్ల మొక్కల పెంపకంలో సంబంధిత అధికారులు రైతులకు సరైన అవగాహన కల్పించి వారికి ఏ మొక్కలు అవసరమో తెలుసుకొని సరఫరా జరిగేటట్లు చూడాలన్నారు. ప్రతి మండలానికి కావాల్సినన్ని మొక్కలు సరఫరా చేస్తామని సామాజిక డీఎఫ్‌వో యశోదబాయి తెలిపారు. ఇప్పటి వరకు 8.5లక్షల మొక్కలను వివిధ మండలాలకు సరఫరా చేసామన్నారు. ఈసమావేశంలో ఏపీ ఎంఐపీ పీడీ శ్రీనివాసులు, డ్వామా పీడీ పుల్లారెడ్డి, హార్టికల్చర్ ఏడీ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండంకెల వృద్ధి రేటు సాధించండి

వ్యవసాయాధికారులను ఆదేశించిన కలెక్టర్

కర్నూలు(కలెక్టరేట్): రెండంకెల వృద్ధి రేటు కోసం వ్యవసాయ అధికారులు పాటు పడాలని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో వ్యవసాయ సహాయ సంచాలకులతో పంటల సాగుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది రెండంకెల వృద్ధి రేటులో జిల్లా ప్రముఖ స్థానం వహించిందని, ఈ ఏడాది కూడా అదే తరహాలో ముందుకు సాగాలని అన్నారు. మండల వ్యవసాయ అధికారి, గ్రామాల వారీగా పక్కా ప్రణాళికలను తయారు చేసుకొని వచ్చే నెలలో జరిగే సమావేశానికి ప్రతిపాదనలతో హాజరు కావాలన్నారు. ఈ నెలాఖరులో చాలా మండలాల్లో వర్షాలు బాగా కురిశాయని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు మండల వ్యవసాయ అధికారులు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ సంయుక్త సంచాలకులు ఉమామహేశ్వరమ్మ, నియోజకవర్గ సహాయ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

బాబు పాలనకు ప్రజల కితాబు

- నంద్యాల ఫలితం చంద్రబాబు వ్యక్తిగత విజయం
- పీకే లాంటి వాళ్లను నమ్ముకుంటే ఓట్లు రాలవు
- 2019 ఎన్నికల్లో కూడా విజయం మాదే
- ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి


విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి

కర్నూలు(కార్పొరేషన్): ఉప ఎన్నిక ఫలితం చంద్రబాబు మూడున్నర సంవత్సరాల పాలన పట్ల నంద్యాల ప్రజల కితాబు అని ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి అన్నారు. నంద్యాల ఓటర్లు సమర్థతకు అభివృద్ధికి పట్టం కట్టారని ఆయన తెలిపారు. మంగళవారం టీడీపీ జిల్లా కార్యాలయం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇది చంద్రబాబు వ్యక్తిగత విజయంగా తాను భావిస్తున్నట్లు తెలిపారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో కూడా విజయం తమదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజల హృదయాల్లో చోటు సంపాదించుకుంటే ఓట్లు పడతాయి కానీ ప్రశాంత్‌కిశోర్ లాంటి సలహాదారులను పెట్టుకుంటే ఓట్లు రాలవని జగన్‌నుద్దేశించి కేఈ ఎద్దేవా చేశారు. రాజకీయాల్లో నిబద్ధత, నైతిక విలువలు పాటించాల్సిన అవసరం ఉంటుందని, కాల్చాలి, ఉరితీయాలి లాంటి మాటలు నేర ప్రవృత్తిని తెలియజేస్తాయని కేఈ అన్నారు. ఇలాంటి వ్యక్తిగత దూషణలు, గోబెల్స్ ప్రచారాలు ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. జగన్ అనుచరులైన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అంబటి రాంబాబు, భూమన కరుణాకర్‌రెడ్డి తమ ప్రచార ధోరణి 2019లో కూడా ఇలాగే కొనసాగించి టీడీపీ విజయానికి తోడ్పడాలని కేఈ అన్నారు. తన వాక్చాతుర్యంతో రాత్రింబవళ్లు నంద్యాలలో పర్యటించి టీడీపీ విజయానికి తోడ్పడిన వైసీపీ ఎమ్మెల్యే రోజాకు తాను ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. నిన్నటి వరకు నంద్యాల ఎన్నికలు ధర్మానికి ఆదర్శానికి యుద్ధం అని, 2019 ఎన్నికలకు రెఫరెండం అని గగ్గోలు పెట్టిన వైసీపీ నేతలు నేడు తోక ముడుచుకున్నారని అన్నారు. ఇప్పటికైనా జగన్ తన వక్రబుద్ధి మాని నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలని కేఈ కోరారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, మణిగాంధీ, ఏపీఎస్‌ఈడీసీ చైర్మన్ కేఈ ప్రభాకర్, మాజీ కేడీసీసీ బ్యాంకు చైర్మన్ మల్లికార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ తదితరులు పాల్గొన్నారు.

గత అనుభవంతోనే..

- ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాం
- అధికారులందరి సహకారంతోనే సాధ్యమైంది
- అభ్యర్థుల ఎన్నికల వ్యయం లెక్కలు తేల్చుతాం
- రిటర్నింగ్ ఆఫీసర్ ప్రసన్న వెంకటేష్



కర్నూలు(కలెక్టరేట్): గత అనుభవంతోనే నంద్యాల ఉప ఎన్నికను విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించామని రిటర్నింగ్ ఆఫీసర్, జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ గతంలో కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం ఎన్నికలో రిటర్నింగ్ ఆఫీసర్‌కు సహాయకుడిగా విధులు నిర్వహించానని, ఆ అనుభవంతో మొదటిసారిగా ఆర్వోగా ప్రశాంత వాతావరణంలో ఎన్నిక నిర్వహించానన్నారు. శాంతియుతంగా ఏ పార్టీకి పక్షపాతంగా వ్యవహరించకుండా నిబంధనల మేరకు పని చేశానని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అతిక్రమించిన ప్రతి ఒక్కరికీ షోకాజ్ నోటీసులు ఇచ్చామని తెలిపారు. ఏదైనా సందేహం రాగానే ఎప్పటికప్పుడు రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారుల సలహాలతో ముందుకెళ్లామన్నారు. ప్రతి అధికారి కృషి వల్లే నంద్యాల ఉప ఎన్నికల ఇంత ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. ఎన్నికల అభ్యర్థుల ఎన్నికల వ్యయం లెక్కలు మాత్రమే ఇక మిగిలి ఉన్నాయని, కౌంటింగ్ రోజు నుంచి నెల రోజుల్లోపు ఎన్నికల్లో అభ్యర్థులు చేసిన ఖర్చుల లెక్కలను క్లియర్ చేస్తామన్నారు. నామినేషన్ సమయంలోనే ఖర్చుల వివరాలను తెలిపేందుకు రిజిస్టర్ ఇచ్చామన్నారు. అదే క్రమంలో షాడో ఎక్స్‌పెండేచర్ రిజిస్టర్ బృందాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ఈ బృందం ఎప్పటికప్పుడు వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థుల వ్యయాలను లెక్కించిందని అన్నారు. వారు సమర్పించిన రిజిస్టర్‌తో ఎన్నికల వ్యయ పరిశీలకుడి ఆధ్వర్యంలో అభ్యర్థి ఇచ్చిన లెక్కలు సరైనవా కాదా? అనే విషయాన్ని పరిశీలిస్తామన్నారు. తేడాలు వస్తే నోటీసులు ఇస్తామన్నారు. ఈనెల 31తో ఎన్నికల కోడ్ ముగుస్తుందని అన్నారు.

సాధారణ ప్రజలు పోటీ చేయలేరు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

కర్నూలు(న్యూసిటీ): రాష్ట్రంలో సాధారణ ప్రజలు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందని, దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ విమర్శించారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో ప్రత్యేకంగా ఎన్నికలు పెట్టాల్సిన అవసరం లేదని, ఎవరికి ఎక్కువ డబ్బు ఉంటే వారు ఓటర్లను కొనుక్కుంటే సరిపోతుందని, నేరుగా వారి ఖాతాల్లో డబ్బు వేస్తే చాలని విమర్శించారు. నంద్యాలలో జరిగిన ఎన్నికల్లో వందల కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. ఓటరుతో చిల్లర డబ్బుల వ్యవహారం లేకుండా మోదీ ప్రవేశపెట్టిన రూ.2 వేల నోటు ఉపయోగపడిందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ పరిస్థితుల్లో సాధారణ ప్రజలు ఎన్నికల్లో పోటీ పరిస్థితి లేదని ఆయన స్పష్టం చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో త్వరలో విజయవాడలో అన్ని రాజకీయ పార్టీలు, మేధావులు, మీడియా పెద్దలతో ఎన్నికలు-ప్రజాస్వామ్యం అనే అంశంపై సెమినార్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కే.రామాంజనేయులు, నగర కార్యదర్శి ఎస్.ఎన్.రసూల్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోలకు వాహనాలు కేటాయించాలి

జడ్పీ సీఈవో ఈశ్వర్‌తో సమావేశమైన ఎంపీడీవోలు

కర్నూలు(న్యూసిటీ): తమకు వాహనాలు కేటాయిస్తే అభివృద్ధి వేగవంతమవుతుందని ఎంపీడీవోలు కోరారు. జిల్లా వ్యాప్తంగా మండలాల్లో చేపట్టిన ఫారం పాండ్స్ నిర్మాణంలో లక్ష్యాలను చేరుకోలేదనే ఆరోపణలతో 45మంది ఎంపీడీవోలకు జడ్పీ సీఈవో ఈశ్వర్ ఈనెల 19న షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఫారం పాండ్స్ నిర్మాణాలు ఎందుకు జరగలేదో సంజాయిషీ ఇచ్చుకునేందుకు వారు మంగళవారం జడ్పీ సీఈవోను ఆయన చాంబర్‌లో కలిసారు. ముఖ్యంగా నంద్యాల ప్రాంతంలో సారవంతమైన భూములు ఉండటంతో అక్కడ ఫారం పాండ్స్ అవసరం లేదనే సంగతి ఇప్పటికే జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చామని వారు సీఈవోకు వివరించారు. అంతేకాకుండా మండల కేంద్రం నుంచి ఇతర గ్రామాలకు వెళ్లాలంటే తమకు వాహనాలు లేకపోవడం కూడా ఫారం పాండ్స్ నిర్మాణానికి అవరోధమైందని, వెంటనే ఎంపీడీవోలకు వాహనాలను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సీఈవోను కోరారు. డోన్, ఆళ్ళగడ్డ, ఆత్మకూరు తదితర మండలాల్లో ఫారం పాండ్స్ నిర్మాణానికి ఎవ్వరూ ముందుకు రావడం లేదని ఎంపీడీవోలు వివరించారు. దీంతో పాటు పాండ్స్ నిర్మాణానికి రమ్మంటే కూలి గిట్టుబాటు కాదని ఎవ్వరూ ముందుకు రావడం లేదని వారు తెలిపారు. అంతకుముందు కలెక్టర్ సత్యనారాయణను కలిసి ఫారం పాండ్స్ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీ నాటికి జిల్లాలో 156 గ్రామాలను మల విసర్జన రహిత గ్రామాలుగా చేయాలని ఆదేశించారు. ఈ మేరకు ఎంపీడీవో, ఈవో ఆర్డీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలకు ఆదేశాలు జారీ చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు నాగరాజునాయుడు, అమృతరాజు, వరలక్ష్మి, మాధవీలత, శోభారాణి, స్వర్ణలత, నాగరాజు, శివలీల, నాయుడు, రమణమూర్తి పాల్గొన్నారు.

ప్లానింగ్.. విన్నింగ్

● గెలుపులో కీలకం నలుగురు మంత్రులు ● ఓటరు నాడి పట్టుకోవడంలో సఫలీకృతం

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికను టీడీపీ, వైసీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నా.. వ్యూహాలు పక్కాగా అమలు చేయడంతో అధికారపార్టీ సఫలీకృతమైంది. తద్వారా భారీ విజయం వెనకేసుకుంది. ఉప ఎన్నిక అనివార్యమైనప్పటి నుంచే టీడీపీ ముఖ్య నాయకులు రంగంలోకి దిగారు. ప్రభుత్వం చేపట్టిన పనులను ప్రజల్లోకి తీసుకెళ్లారు. అసంతృప్త నాయకులను దారికి తెచ్చుకున్నారు. కింది స్థాయి నాయకులను, కార్యకర్తలను సమన్వయంతో ముందుకు నడిపించారు. దీంతో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఎవరూ ఊహించని విధంగా భారీ మెజార్టీ వచ్చింది.

మంత్రాంగం

అధికార పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు సాగింది. ఉప ఎన్నిక మొత్తం బాధ్యతను వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీసుకోగా.. ముఖ్య సమన్వయకర్తగా సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు వ్యవహరించారు. నంద్యాల రూరల్ గ్రామాల్లో పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు పరిశ్రమల శాఖ మంత్రి ఎన్ అమర్‌నాథ్‌రెడ్డి చక్రం తిప్పారు. వైసీపీకి భారీ మెజార్టీ, ఏకపక్ష పోలింగ్ ఉంటుందని ఆ పార్టీ నాయకులు డాంబికాలు పలికిన నేపథ్యంలో అధినాయకత్వం గోస్పాడు మండల బాధ్యతను మార్కెంటింగ్ గిడ్డంగుల శాఖ మంత్రి ఆదినారాయణ రెడ్డి భుజస్కంధాలపై ఉంచింది. ఈ నలుగురు మంత్రులు వ్యూహాత్మకంగా బూత్ స్థాయి నుంచి పార్టీ కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేయడంతో పాటు పార్టీలోకి చేరికలకు పెద్దపీట వేశారు. వైసీపీ అసంతృప్త నేతలను తమవైపు తిప్పుకోవడంలో సఫలీకృతులయ్యారు. మంత్రుల సారథ్యంలో నియోజకవర్గంలోని అర్బన్, రూరల్, గోస్పాడు మండలాల్లోని 255 పోలింగ్ బూత్‌లను 18 క్లస్టర్లుగా విభజించారు. ఒక్కొక్క క్లస్టర్‌కు ఒక ఎమ్మెల్యే సారథ్యం వహించేలా ప్రణాళిక అమలు చేశారు. క్లస్టర్ ఇన్‌చార్జిలతో పాటు జిల్లాకు చెందిన అన్ని నియోజకవర్గాల టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సైతం ఎన్నికల ప్రచారంలో కీలకంగా వ్యవహరించారు.

ఆత్మీయ సమ్మేళనాలతో..

గెలుపు, ఓటములను శాసించే ప్రధాన సామాజిక వర్గాల ఓటర్లను తమవైపు అనుకూలంగా మార్చుకునేందుకు టీడీపీ, వైసీపీ పోటీ పడ్డాయి. అయితే ఇందులో టీడీపీ విజయం సాధించింది. అత్యధికంగా ఉన్న ముస్లిం మైనార్టీల ఓటు బ్యాంక్‌పై పట్టు బిగించింది. ముఖ్య నాయకులు ఎన్ఎండీ ఫరూక్, ఎస్ఎండీ నౌమాన్ ఇందులో కీలకంగా వ్యవహరించారు. నేషనల్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎస్.ఇంతియాజ్ అహమ్మద్ ప్రిన్సిపాల్ ఉద్యోగానికి రాజీనామా చేసి టీడీపీలో చేరడం మరింత కలిసొచ్చిందని టీడీపీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ముస్లిం మైనార్టీ వర్గంలో ముఖ్యనాయకులంతా టీడీపీ వైపు ఉండటంతో వైసీపీ కూడా తమ వైపు కొంత మందిని చేర్చుకున్నప్పటికీ ఫలితం మాత్రం ఆశించినంత లేదు. 2014 ఎన్నికల్లో శిల్పా మోహన్‌రెడ్డి ఓటమికి ప్రధాన కారణమైన ఎస్‌డీపీఐ అభ్యర్థి హబీబుల్లాను వైసీపీలోకి చేర్చుకున్నప్పటికీ ఆ వర్గం ఓట్ల సాధనలో సఫలీకృతం కాలేకపోయారు. రెండో స్థానంలో ఉన్న బలిజ సామాజిక వర్గం ఓటర్లు టీడీపీకి పార్టీ ఆవిర్భావం నుంచి సానుకూలంగా ఉన్నారు. టీడీపీలో నాయకులు మారినప్పటికీ, బలిజ ఓటర్లు మాత్రం పార్టీ వైపే ఉన్నారు. ఆ విషయం ప్రస్తుత ఎన్నికల్లోనూ స్పష్టమైంది. బలిజ సామాజికవర్గానికి చెందిన ఓటర్లల్లో దాదాపు 85 శాతానికి పైగా టీడీపీ వైపు నిలబడ్డారు. ముఖ్యనేతలు డాక్టర్ మిద్దె శాంతిరాముడు, వెదుర్ల రామచంద్రారావు, డాక్టర్ రవికృష్ణ, ఏవీఆర్ ప్రసాద్ తదితరుల ఆధ్వర్యంలో టీడీపీకి బలిజ ఓటర్లు సంపూర్ణ మద్దతు తెలిపారు. దీంతో టీడీపీలో మంత్రులుగా ఉన్న గంటా శ్రీనివాసరావు, నారాయణతో పాటు కాపు సామాజిక వర్గం నుంచి బొండా ఉమామహేశ్వరరావు, తోట త్రిమూర్తులు, జ్యోతుల నెహ్రూ, ఆమంచి కృష్ణమోహన్ తదితర ముఖ్య నాయకులు ప్రచారంలో కీలకంగా వ్యవహరించారు. మూడో స్థానంలో ఉన్న ఆర్యవైశ్య సామాజిక వర్గం ఓటర్లను టీడీపీ వైపు మళ్లించడంలో రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో పాటు మంత్రి శిద్ధా రాఘవరావు, అంబికా కృష్ణ తదితర ముఖ్య నాయకులు చక్రం తిప్పారు. బీసీ వర్గాల ఓటర్లతో పాటు అన్ని వర్గాల ఓటర్లను సమన్వయం చేసేందుకు ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, డోన్ టీడీపీ ఇన్‌చార్జి కేఈ ప్రతాప్, నీటి పారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కేఈ ప్రభాకర్, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, బోయ ఫెడరేషన్ చైర్మన్ బీటీ నాయుడు, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవెళ్ల మురళి, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ కోటేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్, మాజీ మంత్రి మూలింటి మారెప్ప, బ్రాహ్మణ సేవా సమాఖ్య చైర్మన్ ఆనందసూర్య, జడ్పీ చైర్మన్ మల్లెల రాజశేఖర్, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, ఎమ్మెల్యేలు బీసీ జనార్దన్‌రెడ్డి, ఎస్వీ మోహన్‌రెడ్డి, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, మణిగాంధీ, జయనాగేశ్వరరెడ్డి, రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, జవహర్, పరిటాల సునీత, నక్కా ఆనంద్‌బాబు, మాజీ ఎంపీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, ఎంపీ ఎస్పీవై రెడ్డి, ఏవీ సుబ్బారెడ్డి, అభిరుచి మధు తదితరులు కీలకంగా వ్యవహరించారు. ప్రతి సామాజిక వర్గం ముఖ్య నేతలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనాల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, మంత్రి అఖిలప్రియ పాల్గొంటూ వచ్చారు. వీరితో పాటు ఎన్నికల ప్రచారంలో కీలకంగా వ్యవహరించిన మంత్రులు, నాయకులు హాజరై అభివృద్ధికి అండగా నిలవాలని ఓటర్లను కోరారు. ఇది టీడీపీ విజయంలో అత్యంత కీలకాంశంగా మారింది.

ప్రజల వద్దకు అభివృద్ధి

నియోజకవర్గంలో వందల కోట్ల అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ పనులు వేగంగా సాగుతున్నాయి. చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు సక్సెస్ అయ్యారు.

13 రోజులు జగన్ పర్యటించినా..

ఉప ఎన్నిక ప్రచారంలో 13 రోజులు ఏకధాటిగా వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నా ఫలితం కనిపించలేదు. ప్రచారంలో అన్నీతానై వ్యవహరించి పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిని డమ్మీ చేయడం ఆ పార్టీకి మైనస్ అయిందని ఆ పార్టీ నాయకులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ప్రచారంలో జగన్ చేసిన విమర్శలపై టీడీపీ తరపున ప్రచార బాధ్యతలను నిర్వర్తించిన మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, అమర్‌నాథ్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి ఎప్పటికప్పుడు ఎదురు దాడికి దిగారు. ఇందులో పైచేయి సాధించడం కూడా టీడీపీకి కలిసి వచ్చింది.



కాంగ్రెస్ అధోగతి

● ఉప ఎన్నికలో డిపాజిట్ కోల్పోయిన అభ్యర్థి
● భవిష్యత్తులో ప్రభావం ఇక కలేనా..!!

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జి.అబ్దుల్ ఖాదర్ డిపాజిట్ కూడా సాధించలేకపోయారు. ఉప ఎన్నికలో అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ అభ్యర్థులకు పోటీగా కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా స్థానికేతరుడైన హైకోర్టు న్యాయవాది, కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ నాయకుడు జి.అబ్దుల్ ఖాదర్‌ను రంగంలోకి దింపింది. 2014 ఎన్నికల్లో ఘోర పరాభవం పొందిన కాంగ్రెస్ ఇప్పటికీ ఇంకా కోలుకోలేకపోయింది. అయితే నంద్యాల ఉప ఎన్నికలో తన అభ్యర్థిని పోటీలో నిలబెట్టింది. గత ఎన్నికలో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన డాక్టర్ జూపల్లె రాకేష్‌రెడ్డికి కేవలం 2,459 ఓట్లు మాత్రమే వచ్చాయి. మూడేళ్ళ తర్వాత నంద్యాల ఉప ఎన్నికలో పోటీ చేయడానికి స్థానిక నాయకులు ఎవరూ ముందుకు రాలేదు. గత ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన రాకేష్ రెడ్డి వైసీపీలోకి వెళ్లిపోయారు. దీంతో అయితే 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం కోసం పోటీ పడిన అబ్దుల్ ఖాదర్‌ను అనూహ్యంగా నంద్యాల ఉప ఎన్నిక అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది. కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో నామినేషన్ అట్టహాసంగా నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ రఘువీరారెడ్డి, రాజ్యసభ్య మాజీ సభ్యుడు, పీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ తులసిరెడ్డి, కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రులు శైలజానాథ్, షబ్బీర్‌ఆలీ, మాజీ ఎమ్మెల్యే సుజాతమ్మ, ఇతర ముఖ్యనేతలు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగమయ్యారు. రఘువీరారెడ్డి ఏకంగా పాదయాత్ర నిర్వహించారు. టీడీపీకి ఓటు వేసినా.. వైసీపీకి ఓటు వేసినా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా తీరని అన్యాయం చేసిన కేంద్రంలోని బీజేపీకి ఓటు వేసినట్లేనని కాంగ్రెస్ ముఖ్య నాయకులు ప్రచారం చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చేది కూడా కాంగ్రెస్సేనంటూ ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నిర్వహించిన ప్రచారంతో ఓట్లు చీలితే తమకు లాభిస్తుందని ఒక పార్టీ, ఎదుటి పార్టీకి నష్టం కలగజేస్తుందని మరో పార్టీ నాయకులు అంచనా వేసుకున్నారు. అయితే ఉప ఎన్నికల ఫలితాలు వెలువడగానే కాంగ్రెస్ పరిస్థితి మరీ దిగజారిపోయిందని తేలిపోయింది. ఓ మోస్తరు ఓట్లు చీలుస్తామని ధీమాతో ఉన్న కాంగ్రెస్ అగ్రనాయకులకు నంద్యాల ప్రజలు షాక్ ఇచ్చారు. గత ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి 2,459 ఓట్లు రాగా ప్రస్తుత ఎన్నికలో కేవలం 1,382 ఓట్లు మాత్రమే వచ్చాయి. నంద్యాల నియోజకవర్గం అవిర్భావం నుంచి ఇప్పటి వరకు జరిగిన 15 సార్లు జరిగిన ఎన్నికలో ఐదు సార్లు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. 1959లో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గోపవరం వెంకటరెడ్డి, 1967లో కాంగ్రెస్ అభ్యర్థి ఎస్.బీ.నబీసాహెబ్, 1989లో కాంగ్రెస్ అభ్యర్థి వి.రామనాథ్‌రెడ్డి, 2004, 2009లో వరుసగా రెండుసార్లు శిల్పా మోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచారు. ఒకప్పుడు తన కంచుకోటగా ఉన్న నంద్యాల నియోజకవర్గంలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ చతికిల పడిపోయిందని ఈ ఉప ఎన్నిక ఫలితాలు తేల్చేశాయి. భవిష్యత్తులో ఎప్పుడు కోలుకుంటుందో అనే సందేహాన్ని కూడా ఈ ఉప ఎన్నిక ఫలితం ముందుకు తెచ్చింది.






పందెంలో డబ్బేశాడు.. హే జజ్జనక..

● కోటి గెలిచిన టీడీపీ అభిమాని
● నంద్యాల ఫలితాలపై భారీ బెట్టింగులు
● ఓడిన వారికి కన్నీళ్లు మిగిల్చిన ఉప పోరు

ఆంధ్రజ్యోతి - కర్నూలు: నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా అభ్యర్థుల్లాగే బెట్టింగ్ రాయుళ్లూ బోలెడు టెన్షన్‌కు గురయ్యారు. వందలా.. వేలా.. ఏకంగా లక్షల్లో కొందరు పందెం కాశారు. అదే నంద్యాల ఉప ఎన్నికల ప్రాధాన్యత. బెట్టింగ్‌లో కోటీశ్వరుడయ్యాడంటే నమ్మగలరా? తప్పదు నమ్మాలి. అదీ నంద్యాల ఉప ఎన్నిక ప్రత్యేకత. ఈ ఎన్నిక ఒక్క రోజులో కొందరిని కోటీశ్వరుల్ని చేస్తే.. మరి కొందరిని లక్షాధికారుల్ని చేసింది. పందెం అన్నాక గెలుపు ఓటములు తప్పవు కదా. మరి కొందరు భారీ మొత్తంలో నష్టపోయారు. నంద్యాల నియోజకవర్గానికి చెందిన టీడీపీ ద్వితీయశ్రేణి నాయకుడు అతను. పార్టీపై ఉన్న అభివమానంతో టీడీపీ గెలుస్తుందని మిత్రులంతా వాదించారు. అవతలి వ్యక్తి వైసీపీ గెలుస్తుందని బల్లగుద్ది చెప్పారు. వారిద్దరి మధ్య మాటామాటా పెరిగి బెట్టింగ్‌కు దారి తీసింది. సై అంటే సై అన్నారు. టీడీపీ గెలుస్తుందని రూ.50 లక్షలు పందెం కట్టారు. అదే నాయకుడు మరో వ్యక్తితో 5 వేలు పైచిలు మెజారిటీ వస్తుందని ఇంకో రూ.50 లక్షలు పందెం కాశారు. గెలుపుపై నమ్మకం ఉన్నా చివరి వరకు టెన్షన్.. టెన్షన్. ఆ నాయకుడి అంచనా ఫలించింది. ఒక్కరోజులోనే కోటీశ్వరుడయ్యాడు. నంద్యాల ఉప ఎన్నికా.. మజాకా. నంద్యాల్లో ఒక్కటే కాదు.. జిల్లాలోని కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ, డోన్, బనగానపల్లె, ఆళ్లగడ్డ, ఆత్మకూరు ప్రాంతాలతో పాటు రాష్ట్రంలోని 13 జిల్లాలు, కర్ణాటకలోని బళ్లారి, తెలంగాణాలోని మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాల్లో భారీగా నంద్యాల ఉప ఎన్నికపై బెట్టింగ్ జరిగింది. దాదాపు రూ.500 కోట్లు పైగా పందెం జరిగి ఉంటుందని అంచనా.. సామాన్య వ్యక్తుల నుంచి బడాబడా రాజకీయ నాయకుల నుంచి కాంట్రాక్టర్ల వరకు టీడీపీ గెలుపు, మెజారిటీపై కొందరి బెట్టింగ్ కడితే.. మరి కొందరు వైసీపీ విజయం తథ్యం అంటూ పందెం కట్టారు. వైసీపీ గెలుపుపై ప్రధానంగా కడప, గుంటూరు, బళ్లారి ప్రాంతాలతోపాటు నంద్యాల డివిజన్‌లో భారీ మొత్తంలో బెట్టింగ్ జరిగిన సంగతి తెలిసిందే. ఉప ఎన్నిక ఫలితాలు వచ్చి కొందరికి బెట్టింగ్ చెదిరి కన్నీళ్లు మిగిలాయి. ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయారు. మరికొందరు ఉన్నపళంగా కోటీశ్వరులు, లక్షాధికారులు అయ్యారు. ఎమ్మిగనూరులో ఓ సామాన్య కూలీ టీడీపీ గెలుస్తుందని రూ.3 లక్షలు పందెం కాసారు. ఆ కూలి లక్షాధికారి అయ్యారు. ఇలాంటి వాళ్లు ఎందరో..




ఆదోనిలో ఊరేగింపుగా వస్తున్న వినాయకులు


నంద్యాలలో నిమజ్జనం చేస్తున్న అధికారులు, నిర్వాహకులు




కౌతాళంలో


ఆదోనిలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ..


వినాయక పూజల్లో పాల్గొన్న అధికారులు, నాయకులు






నంద్యాలలో గంగమ్మ ఒడిలోకి వెళ్తున్న వినాయకుడు




ఎల్లెల్సీ కెనాల్‌లో వినాయకుడికి పూజలు చేసి నిమజ్జనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ప్రముఖులు


నంద్యాలలో నిమజ్జనాన్ని ప్రారంభిస్తున్న కమిటీ సభ్యులు


నంద్యాలలో వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం



బైబై గణేశా..

జిల్లాలోని పలు ప్రాంతాల్లో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది. ఆదోని, నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలంప్రాజెక్టు, కౌతాళం, ఆళ్లగడ్డ తదితర ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఐదురోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న వినాయకుడు మంగళవారం గంగమ్మ ఒడిలోకి చేరారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. భక్తుల నృత్యాలు, కేరింతలు, ఊరేగింపులు ఆకట్టుకున్నాయి. నిమజ్జనం చూసేందుకు ప్రజలు తరలివచ్చారు. దీంతో పట్టణాలు కిటకిటలాడాయి.


నంద్యాలలో వినాయకుడి విగ్రహం


ఆదోనిలో వివిధ రూపాల్లో ఉన్న వినాయకుల ప్రతిమల ఊరేగింపు


నంద్యాలలో నృత్యం చేస్తున్న కళాకారులు




వినాయక మండపం దగ్గర ఆనందోత్సాహంతో..


నంద్యాలలో నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలిస్తున్న పోలీసులు


నదికొట్కూరులో నిమజ్జనానికి తరలుతున్న వినాయక విగ్రహం


నృత్యం పారిశ్రామికవేత్త విట్టా రమేష్, ఎగ్గాటి ప్రతాప్


ఆళ్లగడ్డలో ఊరేగింపును ప్రారంభిస్తున్న కమిటీ సభ్యులు


నిమజ్జనం ఊరేగింపులో యువకుల ప్రదర్శన


సున్నిపెంటలో...


నంద్యాలలో నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు

‘భిన్న పరీక్ష’ నుంచి కచ్చితంగా ప్రశ్నలు

భిన్న పరీక్ష

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్‌ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది. ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.

ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..

1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

మోడల్ - 1
పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..

టైప్ 1: నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 2: నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: సి
వివరణ: భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

2. ఎ) అక్టోబరు బి) నవంబరు సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: బి
వివరణ: నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: ఎ
వివరణ: ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: డి
వివరణ: పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: డి
వివరణ: గాయిటర్ మినహా మిగిలినవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: ఎ
వివరణ: బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: బి
వివరణ: జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: సి
వివరణ: నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: ఎ
వివరణ: గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్ సి) థయామిన్ డి) రైబోఫ్లోవిన్
సమాధానం: ఎ



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబీ
సమాధానం: సి
వివరణ: తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: డి
వివరణ: కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: డి
వివరణ: లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: బి
వివరణ: గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: డి
వివరణ: వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

16. ఎ) బైకాల్ బి) ధాల్ సి) చిలక డి) థార్
సమాధానం: డి
వివరణ: థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: సి
వివరణ: ఎల్లోరా మినహా మిగిలినవన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం

18. ఎ) రుగ్వేదం బి) ఆయుర్వేదం సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: బి
వివరణ: ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. ఆయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.

19. ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటుమినస్
సమాధానం: ఎ
వివరణ: గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.

20. ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: డి
వివరణ: డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.

21. ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: బి
వివరణ: వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.

22. ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: ఎ
వివరణ: నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.

23. ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: సి
వివరణ: మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.

24. ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: డి
వివరణ: బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.

25. ఎ) పాదరసం బి) ఆక్సిజన్ సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: ఎ
వివరణ: నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.

26. ఎ) కలం బి) నల్లబల్ల సి) కాగితం డి) పలక
సమాధానం: ఎ
వివరణ: కలం మినహా మిగిలిన వాటిపై వివిధ వస్తువులతో రాయవచ్చు. కలం మాత్రం రాయడానికి ఉపయోగించేది.

27. ఎ) గారో బి) ఖాశీ సి) కాంగ్రా డి) జెంతియా
సమాధానం: సి
వివరణ: కాంగ్రా మినహా మిగిలినవి కొండలు. కాని, కాంగ్రా లోయ.

28. ఎ) జూన్ బి) సెప్టెంబరు సి) నవంబరు డి) ఆగస్టు
సమాధానం: డి
వివరణ: ఆగస్టు మినహా మిగిలిన నెలలకు నెలకు 30 రోజులు ఉంటాయి. ఆగస్టు నెలకు మాత్రం 31 రోజులు ఉంటాయి.

29. ఎ) మార్చి బి) జూలై సి) ఆగస్టు డి) మే
సమాధానం: సి
వివరణ: అన్ని నెలలకు 31 రోజులు ఉన్నాయి. మార్చి 3వ నెల, జూలై 7వ నెల, మే 5వ నెల అంటే మార్చి, మే, జూలై బేసి నెలలు. ఆగస్టు అనేది 8వ నెల అంటే సరి సంఖ్యకు సంబంధించిన నెల.

30. ఎ) నారింజ బి) పసుపు సి) ఆకుపచ్చ డి) గులాబీ
సమాధానం: డి
వివరణ: గులాబీ మినహా మిగిలినవి ఇంద్రధనస్సు రంగుల్లో ఉంటాయి.

31. ఎ) న్యూటన్ బి) మార్కోని సి) బీతొవన్ డి) ఫారడే
సమాధానం: సి
వివరణ: బీతొవన్ మినహా మిగిలిన వ్యక్తులు శాస్త్రవేత్తలు.

32. ఎ) క్యారట్ బి) అల్లం సి) బీట్‌రూట్ డి) ఆనపకాయ
సమాధానం: డి
వివరణ: ఆనపకాయ మినహా మిగిలిన కూరగాయలు భూమి నుంచి వస్తాయి.

33. ఎ) గుండె బి) చెవి సి) ముక్కు డి) నేత్రాలు
సమాధానం: ఎ
వివరణ: గుండె మినహా మిగిలినవి జ్ఞానేంద్రియాలు.

34. ఎ) బిందుసారుడు బి) బింబిసారుడు సి) అశోకుడు డి) సంప్రాప్తి
సమాధానం: బి
వివరణ: బింబిసారుడు మినహా మిగిలిన వ్యక్తులు మౌర్య వంశానికి చెందిన వారు. బింబిసారుడు హర్యంక వంశానికి వ్యక్తి.

35. ఎ) దాద్రానగర్ హవేలీ బి) అండమాన్ నికోబార్ దీవులు సి) పాండిచ్చేరి డి) జార్ఖండ్
సమాధానం: డి
వివరణ: జార్ఖండ్ మినహా మిగిలినవి కేంద్ర పాలిత ప్రాంతాలు. జార్ఖండ్ అనేది రాష్ట్రం పేరు.

36. ఎ) బుల్లి బి) కార్నర్ సి) బంకర్ డి) డ్రిబుల్
సమాధానం: సి
వివరణ: బంకర్ మినహా మిగిలిన పదాలు హాకీ క్రీడకు సంబంధించినవి.

37. ఎ) బీర్బల్ బి) ఫైజ్ అహ్మద్ సి) అబుల్ ఫజల్ డి) తాన్‌సేన్
సమాధానం: బి
వివరణ: ఫైజ్ అహ్మద్ మినహా మిగిలిన వ్యక్తులు అక్బరు ఆస్థానానికి చెందిన వారు.

38. ఎ) ఆసియా బి) అర్జెంటీనా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా
సమాధానం: బి
వివరణ: అర్జెంటీనా మినహా మిగిలినవి ఖండాల పేర్లు

39. ఎ) మెరీనా బి) జెర్సోప్పా సి) విక్టోరియా డి) ఏంజెల్
సమాధానం: ఎ
వివరణ: మెరీనా మినహా మిగిలినవి జలపాతాలు. మెరీనా అనేది ఒక బీచ్.

JOBS ఉద్యోగాలు

సిడాక్

నోయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 67

ప్రాజెక్ట్ మేనేజర్ **ఖాళీలు:** 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీతో పదకొండేళ్లు/ పీజీతో ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 50 ఏళ్లు మించరాదు

ప్రాజెక్ట్ ఇంజనీర్ **ఖాళీలు:** 65
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం మూడు నుంచి ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 37 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్న తరవా త హార్డు కాపీని నిర్దేశిత చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 18
చిరునామా: Section in Charge(HR - II), Ce ntre for Development of Advanced Comp uting(CDAC), Academic Block, B - 30, Institutional Area, Sector - 62, Noida - 201307
వెబ్‌సైట్: http://cdac.in/

ఎస్ఎస్‌సి ఎస్ఆర్

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ (ఎస్ఎస్‌సి ఎస్ఆర్) - కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 66

టెక్నికల్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 3
అర్హత: డిప్లొమా (హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 30 ఏళ్లు మించరాదు.

వర్క్‌షాప్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 1
అర్హత: బిఇ/ బిటెక్ (మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజ నీరింగ్)/ డిప్లొమా(హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్ టైల్ టెక్నాలజీ/ హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతోపాటు అనుభవం కూడా ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 34
అర్హత: 10వ తరగతి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

లేడీ మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 15
అర్హత: 10వ తరగతితోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 2
అర్హత: 10వ తరగతితోపాటు డిప్లొమా(సివిల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 9
అర్హత: 10వ తరగతితోపాటు ఐటిఐ సర్టిఫికెట్ (సివిల్ ఇంజనీరింగ్) ఉండాలి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

ఎవల్యూషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (స్టాటిస్టిక్స్/ మేథమెటిక్స్/ ఎకనామిక్స్/ సోషియాలజీ/ సోషల్ వర్క్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 24
దరఖాస్తు హార్డు కాపీ పంపేందుకు చివరి తేదీ: అక్టోబరు 4
వెబ్‌సైట్: www.sscsr.gov.in

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

భారత రాష్ట్రపతి

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్

2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్ డి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి

5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ

6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ

7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ

8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్టోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ

9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా

10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ

11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్

12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు

14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి

15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ

16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి

17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు

18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు

19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ

21. లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు

22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ

23. 1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు

24. రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ

25. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత

26. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం

28. మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా

29. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

30. ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4

31. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను నామినేట్ చేస్తాడు?
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ

32. 80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ట సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది

33. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) భైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు

34. భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ

35. తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్

36. భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ

37. భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్

38. భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ

39. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి

40. భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్

41. సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి

42. ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

43. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్

44. ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17

45. రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

46. ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా

47. జాకీర్ హుస్సేన్ మరణానంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా

48. రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు

49. ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

50. భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

1) సి	8) బి	15) ఎ	22) సి	29) డి	36) సి	43) సి
2) ఎ	9) సి	16) బి	23) ఎ	30) ఎ	37) బి	44) బి
3) ఎ	10) బి	17) సి	24) ఎ	31) సి	38) ఎ	45) డి
4) డి	11) ఎ	18) బి	25) సి	32) బి	39) సి	46) ఎ
5) ఎ	12) సి	19) సి	26) బి	33) సి	40) డి	47) బి
6) సి	13) సి	20) డి	27) ఎ	34) ఎ	41) సి	48) సి
7) బి	14) డి	21) ఎ	28) డి	35) డి	42) బి	49) ఎ
						50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీల్లో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డీ/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డీ డ్యూయెల్ డిగ్రీ
టెస్ట్ పేపర్స్ - కోడ్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11
ఫలితాల విడుదల: 2018 మార్చి 20
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10
వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్‌ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డీ పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

‘వరి ముదురు నార నాటే రైతులకు సూచనలు’

ఆళ్లగడ్డ: వరి సాగుచేసే రైతులు ముదురు (50-65 రోజుల) నార నాటే సమయంలో అధిక దిగుబడులు సాధించేందుకు సూచనలు పాటించాలని ఏవో ప్రవీన్ కుమార్‌రెడ్డి చెప్పారు. మండలంలో వర్షాలు కురుస్తుండటంతో వరి నాటేందుకు వీలు లేక నారు ముదిరిందన్నారు. దీంతో ఈ వరి నార నాటితే తక్కువ పిలకలు వచ్చి దిగుబడి తగ్గుందన్నారు. రైతులు ముదురు నాటే సమయంలో ఒక కుదురుకు 4, 5 మొక్కలు నాటాలన్నారు. ఆ తరువాత ఎకరాకు 50 కిలోల యూరియా చల్లితే పిలకల సంఖ్య పెరిగి దిగుబడి పెరుగుతుందన్నారు.

చాగలమర్రిలో కుండపోత వర్షం

● జలమయమైన వీధులు ● నీట మునిగిన పంట పొలాలు ● ఉయ్యాలవాడలో 2.9 సెంమీ వర్షపాతం నమోదు


కొత్తపల్లెలో నీట మునిగిన గుడిసెలు


నీట మునిగిన మల్లేపూల తోటలు

చాగలమర్రి, ఉయ్యాలవాడ మండలాల్లో మంగళవారం భారీ వర్షం కురిసింది. చాగలమర్రిలో 5 సెం.మీ,లు కురవగా, ఉయ్యాలవాడలో 2.9 సెం.మీ.ల వర్షపాతం నమోదైంది.

చాగలమర్రి: చాగలమర్రి మండలంలో మంగళవారం తెల్లవారుజామున కుండపోత వర్షం కురిసింది. రెండురోజులు తిరుగక ముందే వరుణుడు కరుణించటంతో గొడిగనూరు, కొత్తపల్లె దళిత కాలనీలు జలమయయ్యాయి. గొడిగనూరు దళిత కాలనీలో ఇళ్లలోకి నీరు ప్రవహించటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందిపడ్డారు. 5 సెం.మీ వర్షపాతం నమోదైనట్లు ఆర్‌ఐ కేశాల్‌రెడ్డి తెలిపారు. గోపాయపల్లె రహదారి సమీపంలోని అడ్డవాగు పొంగి ప్రవహించటంతో మల్లే, నిమ్మ, మినుము పంటలు నీటి ముంపునకు గురయ్యాయి. శెట్టివీడు ఎర్రవంక పొంగి ప్రవహించటంతో కల్వర్టు కోతకు గురై 10 ఎకరాల వరి పంట నీట మునిగి రైతు రామతీర్థంకు తీరనినష్టం వాటిల్లింది. వక్కిలేరు వాగు జలకళ సంతరించుకుంది.

2.9 సెం.మీ వర్షపాతం

ఉయ్యాలవాడ: మండలంలో సోమవారం రాత్రి 2.9 సెం.మీ వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ మోజస్ ప్రసన్ మంగళవారం తెలిపారు. రెండు గంటల పాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో మండల పరిధిలోని రూపనగుడి గ్రామంలో ఎర్రవాగు వంక ఉధృతంగా ప్రవహించింది. మండలంలో మూడు మట్టిమిద్దెలు కూలిపోయాయి.

నిలిచిన వర్షపు నీరు

ఉయ్యాలవాడ: మండల కేంద్రంలో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి ఉన్నత పాఠశాల ఆవరణ జలమయంగా మారింది. మంగళవారం మండల విద్యాధికారి రఘురామిరెడ్డి పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు నీరు బయటకు మళ్లించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రహరీ పక్కన కాలువ తవ్వి వర్షపు నీరు బయటకు వెళ్లేలా చేస్తామని అన్నారు. దీని విషయమై ఎంపీడీవోతో చర్చించి నీళ్లు బయటకు మళ్లించే ఏర్పాట్లు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరారెడ్డి ఉన్నారు.


పాఠశాల ఆవరణాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో రఘురామిరెడ్డి

‘తేనె కన్నా మధురమైన తెలుగు’


క్రీడాకారిణిలకు షీల్డ్ పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

రుద్రవరం: తేనెకన్నా మధురమైనది తెలుగు భాష అని మండల విద్యాశాఖ అధికారి సాహెబ్‌హుసేన్ అన్నారు. మంగళవారం రుద్రవరం మండలంలోని తువ్వపల్లెకొండపై నిర్మించిన ఆదర్శ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ తెలుగు వ్యవహారిక భాషోద్యమానికి గిడుగు వెంకటరామమూర్తి పం తులు చేసిన కృషి మరువరానిదని అన్నారు. తెలుగుభాష దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

మండలంలోని తువ్వపల్లె ఆదర్శ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. హాకి మాంత్రికుడైన ధ్యాన్‌చంద్‌కు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివశంకర్, పీడీ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ: తెలుగు గొప్పదనాన్ని ప్రపంచమంతా చాటి చెప్పాలని అధ్యాపకుడు పోకల సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం ఆదర్శ పాఠశాలలో తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, క్విజ్ వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులను శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాదాపీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చాగలమర్రి: తెలుగు భాష మధురమైనదని చాగలమర్రి బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం రాఘవయ్య అన్నారు. మంగళవారం పాఠశాలలో తెలుగుభాష, క్రీడల దినోత్సవాలను నిర్వహించారు. తెలుగు భాషా పితామహుడు గిడుగు రాంమూర్తి, క్రీడా పితామహుడు ధ్యాన్‌చంద్ర చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, బాలకృష్ణ, సరస్వతమ్మ, రూతమ్మ, పీఈటీ దాదాపీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

ఉయ్యాలవాడ: మండల పరిధిలోని రూపనగుడి గ్రామానికి చెందిన పుల్లయ్యపై అదే గ్రామానికి చెందిన మద్దిలేటి దాడిచేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హెడ్‌కానిస్టేబుల్ వెంకటేష్ తెలిపారు.

‘రైతు సమస్యలు పరిష్కరించండి’


మాట్లాడుతున్న తహసీల్దార్ సత్య శ్రీనివాసులు

ఆళ్లగడ్డ: గ్రామాల్లోని రైతులు, ప్రజల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ సత్య శ్రీనివాసులు కోరారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వీఆర్వోల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నిక పూర్తయిందని, అయిన ఎన్నికల కోడ్ సెప్టంబర్ 1 వతేదీ వరకు ఉంటుందని, ఈలోగా పెండింగ్‌లో ఉన్న గ్రామాల్లోని రైతుల, ప్రజల సమస్యల వివరాలు తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

వీఆర్వోలు తమ విధులు యథావిధిగా సాగించాలన్నారు.

‘గ్రంథాలయాలతోనే జ్ఞాన వికాసం’

దొర్నిపాడు: గ్రంథాలయాల ద్వారా జ్ఞాన వికాసం లభిస్తుందని గ్రంథాలయ అధికారి విజయలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నేటి నుంచి విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తామన్నారు. నేడు 4, 5 తరగతి విద్యార్థులకు పద్య పఠనం, దేశభక్తి గీతాలు, చదరంగం, నృత్య పోటీలు, 31న 6, 7 తరగతి విద్యార్థులకు నీతి కథలు చెప్పటం, రాయటం, 1వ తేదీన 8, 9, 10 విద్యార్థులకు భారత దేశం ఆవిష్కరణ తదితర అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తామన్నారు. అన్నారు. అక్కడ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు బహూకరిస్తామన్నారు.

ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు మొదటి బహుమతి రూ.50 వేలు, రెండో బహుమతి రూ.20వేలు, మూడో బహుమతి రూ.10 వేలు విలువ చేసే పుస్తకాలను అందిస్తామని ఆమె తెలిపారు.

‘అంగన్‌వాడీ కేంద్రాలు మూసేస్తే చర్యలు’


మాట్లాడుతున్న సీడీపీవో పద్మావతి

చాగలమర్రి: గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు మూత వేస్తే చర్యలు తప్పవని ఆళ్లగడ్డ సీడీపీవో పద్మావతి తెలిపారు. మంగళవారం ఆర్సీఎం పాఠశాలలో అంగన్‌వాడీ వర్కర్ల సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. కోడి గుడ్లు, పౌష్టికాహారం బ్లాక్ మార్కెట్‌కు తరలించినట్లు సమాచారం అందితే అంగన్‌వాడీ వర్కర్లపై సస్పెన్షన్‌వేటు తప్పదని హెచ్చరించారు. అనంతరం రెండో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సెప్టెంబర్ 1 నుంచి 254 అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలామృతం అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో సావిత్రిదేవి, సూపర్‌వైజర్ దస్తగిరమ్మ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ సమగ్ర శిశు సంక్షేమ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల పని తీరును ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిశీలిస్తున్నట్లు బనగానపల్లె సీడీపీవో భవాని చెప్పారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఐసీడీఎస్ ప్రాజెక్టుకు సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడి సీడీపీవోను నంద్యాల అర్బన్‌కు ప్రభుత్వం వెళ్లాలని ఆదేశించారన్నారు. బనగానపల్లె ప్రాజెక్టు పరిధిలోని సూపర్‌వైజర్లు కేంద్రాలకు వెళ్లి పరిశీలించి నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఈమె వెంట సూపర్‌వైజర్ రాజరాజేశ్వరి ఉన్నారు.

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్	: ఆనందో బ్రహ్మ
భవాని	: అర్జున్‌రెడ్డి
శ్రీరామ మినీ	: మాయన్మార్
ఏవీ	: జయ జానకి నాయక
రామలక్ష్మి	: వీఐపీ-2

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోటాలు	30,
వంకాయలు	30,
బంగాళాదుంప	20,
మట్టికాయలు	30,
బీన్స్	40,
కాకరకాయలు	30,
క్యాలిఫ్లవర్	30,
బెండకాయలు	30,
క్యారెట్	30,
క్యాబేజి	40,
ముల్లంగి	30,
బీరకాయలు	40,
దొండకాయలు	30,
బీట్రూట్	40,
పచ్చిమిర్చి	40,
ఉల్లిగడ్డలు	25,
చిక్కుడు కాయలు	40,
కొత్తిమీర కట్ట	15,
అల్లం	80

భర్త, అత్తామామలపై వేధింపుల కేసు నమోదు

శిరివెళ్ల: తన భర్త ప్రసాద్ నిత్యం వేధిస్తున్నాడని శిరివెళ్ల మండలం గుండంపాడు గ్రామానికి చెందిన ఉసేనమ్మ పిర్యాదు చేసినట్లు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఉయ్యాలవాడ మండలం నర్సిపల్లె గ్రామానికి చెందిన ప్రసాద్‌తో 2014లో ఉసేనమ్మకు వివాహం జరిపించారు. సంతానం కలగలేదని తనను మానసింగా, శారీరకంగా వేధించటంతోపాటు చంపుతానని భర్త ప్రసాద్, అత్తా, మామలు బెదిరిస్తున్నారని బాధితురాలు పిర్యాదులో పేర్కొన్నారు. దీంతో భర్త ప్రసాద్, అత్తామామలు రామలక్ష్మమ్మ, శివుడులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

'తల్లిదండ్రులను గౌరవించాలి'

ఆళ్లగడ్డ: తల్లిదండ్రులు, అమ్మమ్మ, నాయనమ్మలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూపారాణి సూచించారు. మంగళవారం పాఠశాలలో వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అమ్మమ్మల, నాయనమ్మల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. తల్లిదండ్రులు విధి నిర్వహణలో బయటకు వెళ్లినప్పుడు పిల్లల ఆలనా పాలనా అమ్మమ్మ, నాయనమ్మలదేనని అన్నారు. కార్యక్రమంలో అమ్మమలు, నాయనమ్మలు పిల్లల ఆలన, పాలన చూసుకోవటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జోనల్ ఇన్‌చార్జి పవన్‌కుమార్, డీన్ ప్రభాకర్ పాల్గొన్నారు.

'చైనా వస్తువుల కొనుగోళ్లను నిలిపి వేయాలి'


మాట్లాడుతున్న గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు

ఆళ్లగడ్డ: చైనా వస్తువులను కొనుగోలు చేయరాదని గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం గణేష్ నిమజ్జన కార్యక్రమానికి ముందు నాలుగు రోడ్ల కూడలిలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు టీఎంటీ వేణుగోపాల్, లాయర్ నీలకంఠం, మాజీ సర్పంచ్ ఎస్వీ నాగిరెడ్డి, త్రినేత్ర మోహన్‌రెడ్డి మాట్లాడారు. భారతదేశంపై చైనా కాలు దువ్వుతోందని, ఇందుకు ప్రతీకారంగా ఆ దేశం తయారు చేసిన వస్తువులు కొనరాదని సమావేశంలో పాల్గొన్న భక్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ వెంకట్రామిరెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ నాయకుడు పద్మనాభుడు, జిల్లా గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తేజ, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు లాయర్ వినోద్‌కుమార్, శిల్పి అన్నయాచారి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

'తెలుగు భాషను మరువరాదు'


గిడుగు రామమూర్తి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ: విద్యార్థులు తెలుగు భాషను మరువరాదని, చదువుతోపాటు క్రీడల్లో సమానంగా రాణించాలని ఎంఈవో శోభావివేకవతి పిలుపునిచ్చారు. పట్టణంలోని అరుణోదయ ప్రాథమికోన్నత పాఠశాలలో జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం ఉపాధ్యక్షుడు అమీర్‌బాషా ఆధ్వర్యంలో మంగళవారం తెలుగు భాషా, క్రీడల దినోత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు పండిట్ సంజీవరాయుడు, పీఈటీ దినకర్‌ను శాలువ కప్పి, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదని వివరించారు. పరభాషా మోజులో పడి తెలుగు భాషను మరచి పోరాదన్నారు. తెలుగు భాషను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అలాగే విద్యార్థులు క్రీడల్లో రాణించి పాఠశాలకు, గ్రామానికి పేరు తీసుకురావాలన్నారు. క్రీడలు ఆడటం వల్ల ఆరోగ్యం, మానసిక ఉల్లాసం వస్తాయన్నారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకొని చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో అరుణోదయ పాఠశాల ఉపాధ్యాయులు హుసేన్‌బాషా, ఇమామ్ హుసేన్, షాకీర్, హసీనా, గౌస్ పాల్గొన్నారు.

ఏవీఆర్ పాఠశాలలో..

పట్టణంలోని ఏవీఆర్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాష అభివృద్ధికి కృషి చేసిన గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించినట్లు ప్రిన్సిపాల్ మురళీ తెలిపారు. తెలుగు భాష అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిరివెళ్ల: తెలుగు భాషా ఔనత్యాన్ని కాపాడాలని యర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి అన్నారు. తెలుగు భాషా వికాసానికి కృషి చేసిన గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకొని మంగళవారం తెలుగుభాష దినోత్సవ వేడుకలను కళాశాలలో ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలుగు అధ్యాపకులు యోగీశ్వరనాయుడు మాట్లాడుతూ ప్రజలు పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడుతూ తెలుగును మరిచిపోతున్నారని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నాగరాజు, నాగేంద్ర, పార్వతి, నాగేశ్వరరావు, మహేశ్వర్‌రెడ్డి, గాయత్రి పాల్గొన్నారు.

ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

ఆళ్లగడ్డ: పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలో గణేష్ ఉత్సవ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వాహకులు 40 విగ్రహాలను వినాయకచవితి పండుగ రోజున ఏర్పాటు చేశారు. 5 రోజులపాటు వినాయకుడికి ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

వక్కిలేరుకు జలకళ


వక్కిలేరునదిలో ప్రవహిస్తున్న వర్షం నీరు

రుద్రవరం: నల్లమలలో భారీ వర్షాలు కురుస్తుండటంతో వక్కిలేరు నదికి జలకళ సంతరించుకుంది. మండలంలోని పేరూరు, ఎర్రగుడిదిన్నె, చందలూరు, మందలూరు గ్రామాల సమీపంలో వక్కిలేరు నది ప్రవహిస్తోంది. గతంలో నీరు లేక వెలవెలబోయింది. ప్రస్తుతం నల్లమలలో వర్షాలు కురుస్తుండటంతో వకులానదికి వర్షపు నీరు చేరింది. దీంతో జలకళ సంతరించుకుంది.

'చేసిన అభివృద్ధి పనులతోనే టీడీపీకి విజయం'


స్వీట్లు తినిపించుకుంటున్న భూమా వర్గీయులు

చాగలమర్రి: ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులే టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయానికి నాంది పలికాయని టీడీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో భూమా బ్రహ్మానందరెడ్డి విజయం పట్ల సంబరాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంచుకున్నారు. మంత్రి అఖిలప్రియ ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజాసమస్యలు తెలుసుకొని అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసినట్లు మండల కన్వీనర్ నరసింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అన్సర్‌బాషా, మండల కో-ఆప్షన్ సభ్యుడు మహబూబ్‌బాషా, ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, సర్పంచ్ నరసింహారెడ్డి, టీడీపీ నాయకులు ఖాదర్‌బాషా, స్వామిరెడ్డి, మాబులాల్, లక్ష్మిరెడ్డి, గుత్తి నరసింహులు, గోపాల్, శ్యాముల్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఇరిగెల వర్గీయులు..

మండల కేంద్రంలోని కోటగడ్డ వీధిలో నంద్యాల టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం పట్ల ఇరిగెల వర్గీయులు టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గంగవరం సుబ్బయ్య ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. టీడీపీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలుపునకు కారణమయ్యాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉప్పు మాబాషా, షరీఫ్, బాబు, బాషా పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ: మండల పరిధిలోని పడిగపాడు గ్రామంలో టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపొందిన విషయం తెలిసిందే. గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి స్వీట్లు పంచి పెట్టుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు కూడాల నారాయణరెడ్డి, హరివరం టీడీపీ నాయకులు పల్లె మహేశ్వర్‌రెడ్డి, రమణ, గ్రామ సర్పంచు కూడాల నాగలక్ష్మమ్మ, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'చెరువుల నాణ్యత పనుల పరిశీలన'

చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడు, చింతలచెరువు, డి.వనిపెంట గ్రామాల్లో నీరు-చెట్టు పథకం కింద చేపట్టిన పనులను మైనర్ ఇరిగేషన్ క్వాలిటీ కంట్రోలర్ ఏఈఈ దామోదర్‌రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. చింతల చెరువులో చేసిన పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. పనుల నాణ్యతను పరిశీలించి ఆన్‌లైన్‌లో కొలతలను నమోదు చేశారు. డి.వనిపెంట చెరువుకు రూ.9.90 లక్షలు, చింతలచెరువుకు రూ.9.80 లక్షలు, ముత్యాలపాడు చెరువుకు రూ.9.70 లక్షలతో పనులు చేపట్టామన్నారు. పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట మైనర్ ఇరిగేషన్ ఏఈ భాస్కర్ ఉన్నారు.

'ఉపాధి పనులు నాణ్యతగా చేపట్టాలి'

చాగలమర్రి: ఉపాధి హామీ పనులను నాణ్యతతో చేపట్టాలని ఏపీడీ సాంబశివరావు తెలిపారు. మంగళవారం ఉపాధి హామీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే చెత్తను విడివిడిగా ఏర్పాటు చేసి వాటితో ఎరువును తయారు చేసే కేంద్రాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ప్రకృతి సంపద కేంద్రాల పనులను వేగవంతం చేయాలని అన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఆటలు నేర్చుకోవటానికి నేలను చదును చేసి క్రికెట్, ఖోఖో, జాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు. సమావేశంలో ఏపీవో రామసుబ్బయ్య, టీఏ, ఎఫ్ఏ పాల్గొన్నారు.

దొర్నిపాడు: మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించే ఉపాధి పనుల్లో అలసత్వం వద్దని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ సాంబశివరావు అన్నారు. మంగళవారం దొర్నిపాడు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో కార్యాలయంలో ఉపాధి పనుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017-18 సంవత్సరానికి గాను మండలంలో 430 పనులకు గాను 326 పనులను మొదలు పెట్టడం జరిగిందని అన్నారు. వీటిలో 68 పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా గ్రామాల్లోని స్మశానాలు, జడ్పీహెచ్ పాఠశాలను అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రాముడు ఉన్నారు.

కూలిన పేదల గుడిసెలు


చిన్నవంగలిలో కూలిపోయిన గుడిసె

చాగలమర్రి: మండలంలో కురుస్తున్న వర్షాలతో చిన్నవంగలి, ముత్యాలపాడు గ్రామాల్లో పేదల గుడిసెలు మంగళవారం కుప్పకూలాయి. చిన్నవంగలి గ్రామంలో ఉసేన్‌బీ గుడిసె కూలిపోయి రూ. 50 వేల దాకా నష్టం వాటిల్లింది. ముత్యాలపాడులో నారాయణమ్మకు చెందిన గుడిసె కూలి వస్తు సామగ్రి దెబ్బతింది. రూ.60 వేల దాకా నష్టం వాటిల్లినట్లు బాధితురాలు విలపించారు. ఆయా గ్రామాల్లో కూలిన గుడిసెలను వీఆర్వోలు ఇమామ్ బాషా, నరసింహులు పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు. బాధితులకు పరిహారం కోసం నివేదికలను ఆర్ఐ కేశాల్‌రెడ్డికి సమర్పించారు. నష్టపరిహారం అందేలా చూడాలని బాధితులు అధికారులను కోరారు.

'టీడీపీ గెలుపు.. అభివృద్ధికి మలుపు'

దొర్నిపాడు: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలుపు అభివృద్ధికి మలుపు అని ఎంపీపీ గుర్రెడ్డియాదవ్, ఉప మండలాధ్యక్షుడు నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం దొర్నిపాడు మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ కార్యాలయంలో టీడీపీ విజయోత్సవాలను నిర్వహించి సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొండాపురం సొసైటీ అధ్యక్షుడు రాజశేఖరరెడ్డి, ఎంపీటీసీలు వేమయ్య, శ్రీదేవి, సర్పంచులు లక్ష్మీనర్సమ్మ, గుర్రెడ్డి, జహిరాబీ, మండల కోఆర్డినేటర్ జర్మియా ఉన్నారు.

'8లోగా పల్స్ సర్వే పూర్తి చేయండి'

ఉయ్యాలవాడ: ప్రజా సాధికారిక సర్వే ఆధారంగా వచ్చిన గృహ నిర్మాణాల లబ్ధిదారుల పల్స్ సర్వేను సెప్టెంబర్ 8లోగా పూర్తి చేయాలని ఆళ్లగడ్డ హౌసింగ్ డీఈ సుబ్బారెడ్డి ఎంపీడీవో, తహసీల్దార్‌ను కోరారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో, తహసీల్దార్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016లో ప్రజాసాధికార సర్వే ఆధారంగా మండలంలో 3020 మంది గృహ లబ్ధిదారులను గుర్తించారని అన్నారు. మండలంలో మూడు బృందాలుగా ఏర్పడి గ్రామాలను సందర్శించి లబ్ధిదారులను కలిసి వారికి గృహాలు ఉన్నాయా లేదా, వారు ఉన్న గృహం ఎలాంటిది తదితర అంశాలను పరిశీలించాలని అన్నారు. అనంతరం నివేదికలు తయారు చేసి ఇవ్వాలన్నారు. ఈ ప్రక్రియ సెప్టెంబర్ 8లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోజెస్ ప్రసన్, ఎంపీడీవో మహేష్‌కుమార్, నారాయణరెడ్డి, వీఆర్వోలు పాల్గొన్నారు.

సిమెంట్ లారీ బోల్తా..

దొర్నిపాడు: దొర్నిపాడు కేసీ కెనాల్ మలుపు వద్ద ఆర్అండ్‌బీ రోడ్డుపై సిమెంట్ లారీ బోల్తా పడింది. దీంతో వాహనదారులు, స్కూల్ బస్సు విద్యార్థులు పలు ఇబ్బందులు పడ్డారు. బనగానపల్లెలోని జయజ్యోతి సిమెంట్ ఫ్యాక్టరీ నుంచి తమిళనాడుకు టీఎన్ 52జె 4788 నెంబర్ గల లారీ సిమెంట్ లోడుతో బయలు దేరింది. మంగళవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో దొర్నిపాడు కేసీ కెనాల్ మలుపు వద్ద అదుపు తప్పి రోడ్డుపై బోల్తా పడింది. ఆళ్లగడ్డ నుంచి కోవెలకుంట్లకు వెళ్లే వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితు ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడ



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జన సంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వర్షం రాకతో..
ఖరీఫ్ సాగు లక్ష్యం దిశగా చర్యలు

• 100 శాతం సబ్సిడీ విత్తనాలు

కర్నూలు(అగ్రికల్చర్): గత పది రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాలకు ఖరీఫ్ సాగు లక్ష్యం 6.36 లక్షల హెక్టార్లలో పంటలు సాగు చేసే అవకాశం ఉంది. ప్రభుత్వం బీడు పొలాల్లో 100 శాతం సబ్సిడీతో విత్తనాలు పంపిణీ చేస్తుండటంతో రైతు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సాధారణంకంటే ఎక్కువ సాగు

ఆగస్టులో సాధారణ సాగు విస్తీర్ణం 6,36,424 హెక్టార్లు. ఇప్పటి దాకా సాగైంది 4,53,759 హెక్టార్లు. ఇంకా 1.83 లక్షల హెక్టార్లలో పంటలు సాగు కావాల్సి ఉంది.

25 మండలాల్లో 100 శాతం సబ్సిడీ విత్తనాలు

జిల్లాలో 25 మండలాల్లోని బీడు పొలాల్లో స్వల్ప కాలిక పంటల విత్తనాలను పంపిణీకి వ్యవసాయ శాఖ యంత్రాంగం చర్యలు చేపట్టింది. కోడుమూరు, క్రిష్ణగిరి, పాణ్యం, గడివేముల, బనగానపల్లె, కోవెలకుంట్ల, కొలిమిగుండ్ల, అవుకు, సంజామల, దొర్నిపాడు, ఆదోని, కౌతాళం, కోసిగి, పెద్దకడుబూరు, ఎమ్మిగనూరు, ఆలూరు, ఆస్పరి, హాలహర్వి, హోళగొంద, చిప్పగిరి, దేవనకొండ, పత్తికొండ, మద్దికెర, తుగ్గలి, బేతంచెర్ల మండలాల్లో ఈ సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేస్తున్నారు.

పూర్తిస్థాయిలో విత్తనం ఏదీ ?

జిల్లాలో ఇప్పటి దాకా 4.53 లక్షల హెక్టార్లలోనే పంటలు సాగయ్యాయి. ఇంకా 1.83 లక్షల హెక్టార్లలో సాగు కాలేదు. ఈ భూముల్లో పంటలు సాగు చేయాలంటే 20 వేల క్వింటాళ్లకు పైగానే విత్తనాలు కావాలని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. ప్రభుత్వం మాత్రం 1816 క్వింటాళ్ల విత్తనాలనే 100 శాతం సబ్సిడీపై ఇచ్చేందుకు అనుమతి ఇచ్చింది. ఈ విత్తనం ఏ మూలకు సరిపోతుందని రైతులు పెదవి విరుస్తున్నారు.

రైతులకు పంపిణీ చేస్తున్న విత్తనాలు

ఉలువలు, కొర్ర, సజ్జ, జొన్న, మొక్కజొన్న, కందులు, పెసలు, మినుములు విత్తనాలను 1816 క్వింటాళ్లు పంపిణీ చేస్తోంది.

జిల్లాలో ఇప్పటి వరకు సాగైన పంటల వివరాలు

పంట	సాధారణం	సాగైంది
వరి	76474	7568
జొన్న	12613	186
సజ్జ	8492	4553
మొక్కజొన్న	31399	31770
కొర్ర	14192	4490
కందులు	60835	56423
మినుములు	1811	788
పెసలు	5571	12255
వేరుశనగ	110224	71210
పొద్దుతిరుగుడు	4764	123
ఆముదం	35731	10580
మిరప	11090	6475
ఉల్లి	20724	11165
టమోట	1951	840
పత్తి	218221	218421
ఇతర పంటలు	24773	9316
మొత్తం	636624	453759



స్వల్పకాలిక పంటలు వేయండి

వర్షాలు బాగా కురుస్తున్నాయి. రైతులు స్వల్పకాలిక పంటలు సాగు చేయాలి. బీడు పెట్టుకోవద్దు. ప్రభుత్వం 100 శాతం సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేస్తోంది. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

- ఉమామహేశ్వరమ్మ, జేడీ

కర్నూలువ్యవసాయ మార్కెట్ ధరలు

పంట	వచ్చింది	కనిష్టం	గరిష్టం
వేరుశనగ	81	2940	4631
పొద్దుతిరుగుడు	10	2298	2368
ఆముదం	30	3340	4269
వాము	708	3000	10118
ఉల్లి	6826	630	1790
కందులు	6	3270	3450

గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి పెట్టాలి

• ఈవోఆర్డీలను ఆదేశించిన డీపీవో పార్వతి

కర్నూలు(కలెక్టరేట్): వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని ఈవోఆర్డీలను డీపీవో పార్వతి ఆదేశించారు. మంగళవారం డీపీవో కార్యాలయంలో ఈవోఆర్డీలతో పారిశుధ్యం, పెండింగ్‌లో పనుల పురోగతిపై మాట్లాడా రు. గ్రామాల్లో మురుగు కాలువలను శుభ్రం చేయకముందు ఒకసారి, చేశాక మరోసారి ఫొటోలు తీసి పీఆర్ఐఎస్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. శుభ్రం చేసిన ప్రాంతంలో స్థానికులతో సంతకాల చేయించి దాన్ని అప్‌లోడ్ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సాలిడ్ వేస్టు ప్రాసెసింగ్ సెంటర్ నిర్మాణాలను అక్టోబర్ 2లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో తాగు నీటిని శుద్ధి చేయడంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో రోజుకు 2 వేల నివాసాలను జియోట్యాగింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకు సరిపడా ఎన్యూ మరేటర్లను ఎంపిక చేస్తామన్నారు. 4జీ ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న యువతీ, యువకులు ముందుకు రావాలన్నారు. జియో ట్యాగింగ్ చేసిన ఒక్కో ఇంటికి రూ.8 చొప్పున ఇస్తామన్నారు. సమావేశంలో డీపీవో ఏవో భద్రప్ప, తదితర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో

37 మంది రైతులకు నోటీసులు

రుణాలు చెల్లించక పోతే ఆస్తులు జప్తు: సహకార బ్యాంకు అధికారులు

రుద్రవరం: రుద్రవరం సహకార బ్యాంకులో చాలా కాలం నుంచి రుణాలు చెల్లించని 37 మంది రైతుల ఆస్తులు జప్తు చేయాలని బ్యాంకు ఉన్నతాధికారుల నుంచి తమకు నోటీసులు వచ్చాయని సహకార సంఘం చైర్మన్ పత్తి సత్యనారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక సహకార సంఘంలో ఆయన మాట్లాడారు. మొత్తం 342 మంది రైతులు రూ.35 లక్షల దాకా చెల్లించాల్సి ఉందని అన్నారు. 37 మంది రైతులు రూ.10లక్షలు, దీర్ఘకాలిక రుణాలు తీసుకున్న మరో 29 మంది రైతులు రూ.12.89 లక్షలు దాకా చెల్లించాల్సి ఉందన్నారు. ఉన్నతాధికారుల నుంచి నోటీసులను బకాయి పడ్డ రైతులకు పంపనున్నామని చెప్పారు.

నేటి నుంచి డీ ఫార్మసీలో ప్రవేశానికి కౌన్సిలింగ్

కర్నూలు(ఎడ్యుకేషన్): స్థానిక బి.తాండ్రపాడులోని ఎస్‌జీపీఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో బుధవారం నుంచి డీఫార్మసీలో ప్రవేశాలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తిరుపతిరెడ్డి తెలిపారు. విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ర్యాంక్ కార్డు, పది, ఇంటర్మీడియట్ మార్కుల జాబితా, ఆరు నుంచి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో రావాలన్నారు. వెరిఫికేషన్ చేయించుకున్న విద్యార్థులు 30, 31వ తేదీన కళాశాల ప్రవేశానికి ఆప్షన్ ఇచ్చుకోవాలన్నారు.

రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేసిన డీఆర్‌ఎం

కర్నూలు(రూరల్): దక్షిణమధ్య హైదరాబాద్ డివిజన్ రైల్వేమేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ మంగళవారం కర్నూలు సిటీ రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేశారు. సికింద్రబాద్ నుంచి ప్రత్యేక రైలులో వచ్చిన ఆయన ఉదయం డోన్ నుంచి బోగోలు, వెల్దుర్తి, ఉల్లిందకొండ స్టేషన్‌లను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు కర్నూలుకు చేరుకొన్నారు. కర్నూలు స్టేషన్ కార్యాలయంలో రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఎక్స్‌కవేటర్, రైల్వేకాలనీ, అధికారుల విశ్రాంతి గది, గార్డ్స్ విశ్రాంతిగది, సర్కులేటింగ్, రైల్వే హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో కలియ తిరిగారు. అనంతరం ప్లాట్ ఫామ్‌పై సిద్ధంగా ఉన్న తుంగభద్ర రైలును అన్ని కోచ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ ఆవరణలోని మరుగుదొడ్లలో టైల్స్ లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రైల్వే ఆసుపత్రి శుభ్రంగా ఉండడంతో రూ. 5 వేలు అవార్డును డీఆర్‌ఎం ప్రకటించారు. స్టేషన్‌లో వైఫై సేవలు అందుబాటులోకి తేవాలని రైల్వే అసోసియేషన్ సభ్యులు డీఆర్‌ఎంను కోరారు. సాయంత్రం 5.15 గంటలకు తిరిగి సికింద్రాబాద్‌కు ఆయన ప్రత్యేక రైలులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట సీనియర్ డీఎంఈ వాసుదేవయ్య, డీవోఎం రాజ్‌కుమార్, ఏడీఎన్ వర్మాజీ, స్టేషన్ మేనేజర్ మగ్బుల్‌హుసేన్, హెల్త్ సూపర్‌వైజర్ సుందర్‌రాజు, రైల్వే డాక్టర్ రహిమాన్‌సిద్ధిక్ ఉన్నారు.



కర్నూలు రైల్వే స్టేషన్‌లో అరుణ్‌కుమార్ జైన్

కర్నూలు సినిమాగైడ్


ఆనంద్ సినీ కాంప్లెక్స్: అర్జున్ రెడ్డి, ఫిదా, ఆనందో బ్రహ్మ, జయ జానకి నాయక, విజన్, **శ్రీరామ:** జయ జానకి నాయక, **రాజ్:** నేనే రాజు నేనే మంత్రి, **వెంకటేష్ కాంప్లెక్స్:** వీఐపీ -2, విజన్, ఆనందో బ్రహ్మ, **భరత్ కాంప్లెక్స్:** లై, ఎ జెంటిల్‌మన్, ప్రతీకారం **విక్టరీ:** డీజే

తాతయ్య కోసం.. ఓ యాప్



ఓ పదహారేళ్ల అమ్మాయి.. తన తాతయ్య కంటి సమస్యను చూడలేక .. దాని గురించి తెలుసుకోవడం మొదలుపెట్టింది. ఆ సమస్యను పరిష్కరించే పనిలో భాగంగా పరిశోధన మొదలుపెట్టింది. ఎంతోమంది పేదవాళ్లు, వృద్ధులు 'డయాబెటిక్ రెటినోపతి'తో బాధపడుతున్నారని తెలుసుకుని బాధపడింది.ఆ వ్యాధిని నిర్ధారించేందుకు 'ఐ అగ్నోసిస్' (eyeagnosis) అనే ఓ యాప్‌ను కనిపెట్టింది. మీట్ అవర్ తెలుగమ్మాయి కావ్య కొప్పరపు.

క్లిక్ అండ్ ఫైండ్



కావ్య కొప్పరపు తన ఇంటర్ మొదటి సంవత్సరం(2016) పూర్తి చేసుకుని, వేసవి సెలవుల్లో తాతయ్య ఇంటికి వచ్చింది. వాళ్ల తాతయ్యకు 2013లో 'డయాబెటిక్ రెటినోపతి' ఉన్నట్లు తెలిసింది. 'ఈ వ్యాధి కారణంగా రెటినాలోని రక్తనాళాలు దెబ్బతింటాయి. అంతేకాదు ఆ వ్యాధి ముదిరితే పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. తన తాతయ్యకు వచ్చిన జబ్బు గురించి కావ్య తెలుసుకోవడం మొదలుపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా 415 మిలియన్ ప్రజలు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని, అందులో 25 శాతం మందికి 'రెటినోపతి' వచ్చే అవకాశం ఉందని తెలుసుకుంది. ఎక్కువమంది పేదలు, వృద్ధులే ఈ వ్యాధి బారినపడుతున్నారు. రెటినోపతి వచ్చిందో, రాలేదో తెలుసుకోవడానికి ఎంతో ఖర్చవుతుంది. ఆర్థిక సమస్యల కారణంగా చాలామంది ఈ వ్యాధి నిర్ధారించుకోలేక అంధులుగా మారుతున్నారనే విషయం కావ్యకు బోధపడింది. అందుకే 'ఐ అగ్నోసిస్' అనే యాప్‌ను రూపొందించింది. రెండు గంటల్లో నిర్ధారించే 'రెటినోపతి' వ్యాధిని ఈ యాప్ ఆధారంగా కేవలం కొన్ని నిమిషాల్లోనే చెప్పొచ్చు. త్రీడీ లెన్స్ కలిగిన 'ఐ అగ్నోసిస్' యాప్ కంటిని ఫొటో తీయడం ద్వారా 'రెటినోపతి' ఉందో, లేదో ఈజీగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ తయారు చేయడంలో కావ్య తమ్ముడు నియంత్, క్లాస్‌మేట్ జాంగ్ సహకారం అందించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో గత నెలలో జరిగిన 'ఓ రియాలిటీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాన్ఫరెన్స్'లో ఈ ప్రాజెక్టు గురించి కావ్య వివరించింది.

పదహారేళ్ల కావ్య చక్కగా చదువుకుంటోంది. ప్రశాంతత కోసం పాటలు వింటుంది, తన ఆనందం కోసం పియానో ప్లే చేస్తుంది. ఇతరులకు సాయం చేయాలనే తపనతో ఓ స్వచ్ఛంద సంస్థను నడిపిస్తోంది. బాలికలు, స్త్రీలకు కంప్యూటర్ స్కిల్స్ పెంపొందించాలనే ఉద్దేశంతో 'గర్ల్స్ కంప్యూటింగ్ లీగ్' పేరుతో ఓ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించింది. పేదపిల్లలకు 'కోడింగ్ వర్క్‌షాప్స్' కూడా నిర్వహిస్తోంది.



'నేను ఎంతో మంది కంటి డాక్టర్లు, నిపుణులతో పాటు పాథాలజిస్ట్స్, బయోకెమిస్ట్స్, ఎపిడెమియోలజిస్ట్స్, న్యూరో సైంటిస్ట్‌లను సంప్రదించాను. వారి సలహాలు, సూచనలు తీసుకున్నాను. గూగుల్‌లో కూడా ఎంతో శోధించాను. చివరగా అనుకున్నది సాధించాను. నాకెంతో సంతోషంగా ఉంది.'

- కావ్య

'కావ్య అద్భుతం చేసింది. తాను రూపొందించిన ఈ యాప్ ఎంతోమందికి ఉపయోగపడుతుంది. ఇప్పుడున్న నిర్ధారణ చికిత్సలన్నింటి కన్నా దీంతో వ్యయం చాలా తక్కువ అవుతుంది. ప్రాసెస్ కూడా చాలా తేలిక. ఎంతోమంది నిపుణులు చేయలేని పని ఈమె చేసి చూపించింది. కావ్యకు నా అభినందనలు.'

- హెజ్ మాన్సిక్ (అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లో విజువల్ డిసీజ్ ఎక్స్‌పర్ట్)

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off, it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

నవ్వుల్ నవ్వుల్

డిశ్చార్జ్ అయి వెళ్లిపోతున్న పేషెంట్‌తో

డాక్టర్: ఇప్పుడు తేలిగ్గానే అనిపిస్తోందా?

రోగి: (పర్సు తడుముకుంటూ): హా... చాలా తేలిగ్గా అనిపిస్తోంది.

సూక్తి


పని చేసేటప్పుడు.. ఆలోచన పని మీదే ఉండాలి. ఫలితం మీద కాదు.

రంగులు వేయండి




ఔనా!

నెమళ్లలో మగవాటిని 'పీకాక్', ఆడవాటిని 'పీహెన్', పిల్లను 'పీచిక్', గుంపును 'పార్టీ' అంటారు.



దారి కనుక్కోండి



చెప్పగలరా?


జారులో ఉన్నా కానీ
పోరులో లేను
తీపిలో ఉన్నా కానీ
తాపిలో లేను
ప్రాయంలో ఉన్నా కానీ
ప్రాణంలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?



అరటిపండ్లు సూర్యుని దిశగా పెరగటం వల్ల వంకరగా ఉంటాయట!

చుక్కలు కలపండి



పదాలు గుర్తించండి



shoe	x	k	c	o	l	b
duck	l	n	e	e	r	g
doll	l	g	l	o	b	e
globe	o	q	n	c	w	c
block	d	n	s	h	o	e
green	u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ....
2. LDOR ▶ ....
3. ALPM ▶ ....
4. TLAL ▶ ....

జంతర్ మంతర్

1. రాయంజకీ ▶ ....
2. అన్నతంత్యు ▶ ....
3. నీఅతివి ▶ ....
4. నంవమార్త ▶ ....

జవాబులు

చెప్పగలరా? : జాతీయం
జంతర్‌మంతర్ : 1. రాజకీయం 2. అత్యున్నతం 3. అవినీతి 4. వర్తమానం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW/ BOWL 2. LORD 3. LAMP/PALM 4. TALL

గుండ్రేవులపై సాముకూలం..!

సుండ్రేవుల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. సీఎం చంద్రబాబు హామి ఇచ్చిన మూడేళ్ల తరువాత ఈ ప్రాజెక్టుపై డీపీఆర్ పంపించమని జిల్లా జలవనరుల అధికారులను కోరింది. ఎస్‌ఈ చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో నివేదిక పంపేందుకు ఇంజనీర్లు కసరత్తు చేస్తున్నారు. రెండు రోజుల్లో సర్కారుకు నివేదిక పంపనున్నారు. ఈ ప్రాజెక్టు కేసీ కాల్వ ఆయకట్టు రైతుల సాగు నీటి అవసరాలు తీర్చుతుంది. కర్నూలు నగర ప్రజల దాహం తీరుస్తుంది. సీమ గుండెకాయ గుండ్రేవుల ప్రాజెక్టు ఆవశ్యకతపై గతంలో ఆంధ్రజ్యోతి పలు కథనాలు ప్రచురించింది. ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించింది. గుండ్రేవు జలాశయంపై డీపీఆర్ కోరింది. దీంతో జలవనరుల నిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- ఆంధ్రజ్యోతి - కర్నూలు

- డీపీఆర్ పంపించమన్న ప్రభుత్వం
- ఆ పనిలో నిమగ్నమైన ఇరిగేషన్ ఇంజనీర్లు
- ఒకటి రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక

గుండ్రేవుల ప్రాజెక్టు స్వరూపం..:

ప్రాజెక్టు	: గుండ్రేవుల జలాశయం
పొడవు	: 1.2 కి.మీలు
ఎత్తు	:కనిష్ఠంగా 16, గరిష్ఠంగా 22 అడుగులు
ప్రాజెక్టు లెవెల్	: కనిష్ఠంగా 310 మీటర్లు, గరిష్ఠంగా 312 మీటర్లు
ప్రాజెక్టు వ్యయం	: రూ.2,400 కోట్లు
నీటి నిల్వ సామర్థ్యం	: 20.15 టీఎంసీలు
ముంపు గ్రామాలు	: కర్నూలు జిల్లాలో 11, మహబూబ్‌నగర్ జిల్లాలో 5
ముంపు విస్తీర్ణం	: 12,194 హెక్టార్లు


ప్రాజెక్టు లక్ష్యం..:

కేసీ కాల్వ కింద కర్నూలు, కడప జిల్లాల్లో 2.65 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. సుంకేసుల బ్యారేజీ నుంచి కేసీ కాల్వకు 39.90 టీఎంసీలు (10 టీఏంసీలు తుంగభద్ర డ్యాంను, 29.5 టీఏంసీ లు తంగభద్ర నది ప్రవాహం ద్వారా) బచావత్ అవార్డు నీటి వాటా కేటాయించింది. 25-30 టీఎంసీలకు మించి వాడుకోలేని పరిస్థితి. రెండు జిల్లాల్లో 2.04 లక్షల ఎకరాలకు మించి సాగునీరు అందడం లేదు. సుంకేసుల డ్యాం నీటి నిల్వ సామర్థ్యం 1.20 టీఎంసీలే. తుంగభద్రకు వరద ఉంటేనే కేసీ కాల్వకు సాగునీరు. చినుకు లేకపోతే ఆయకట్టు బీడుగా మారి రైతులకు మిగిలేది కన్నీరే. కాగా.. ఏటా సుంకేసుల నుంచి సగటున 250 నుంచి 300 టీఎంసీలకు పైగా వరద నీరు శ్రీశైలం రిజర్వాయర్‌కు విడుదల చేస్తున్నారు. కేవలం 20 టీఎంసీలు సుంకేసుల బ్యారేజీ ఎగువన నిల్వ చేసుకుంటే కేసీ కాల్వ ఆయకట్టుకు సాగునీరు, కర్నూలు నగర వాసులకు తాగునీటి సమస్య శాశ్వతంగా నివారించ వచ్చనే ఆశయంతో నీటిపారుదల నిపుణులు, రిటైర్డ్ ఈ ఈ సబ్బురాయుడు ఈ ప్రాజక్టుకు రూకల్పన చేసి ప్రభుత్వానికి నివేదించారు. సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో తుంగభద్ర నదిపై సుంకేసుల జలాశయం ఎగువన సి.బెళగల్ మండలం గుండ్రేవుల సమీపంలో ఈ జలాశయం నిర్మాణానికి 2013 నవంబర్ 1న అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి జీవో ఎంఎస్ నం.100 జారీ చేశారు. సర్వే కోసం రూ.51.95 లక్షలు నిధులు మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులు ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన ఆర్వీ అసోసియేట్స్ సంస్థ సర్వే పనులు దక్కించుకొని ఇటువైపు కర్నూలు, అటువైపు మహబూబ్‌నగర్ జిల్లాల్లో తుంగభద్ర తీరంలో పర్యటించి ప్రాజెక్టు సర్వే పూర్తి చేసింది. 2015లో రూ.2,400 కోట్లకు తుది నివేదిక (డీపీఆర్) రాష్ట్ర జలవనరుల శాఖకు అప్పగించింది. అంతకు మందే 2014 ఆగస్టు 15న జిల్లాలో జరిగిన నవ్యాంధ్ర తొలి స్వాతంత్ర్య వేడుకల్లో ఈ ప్రాజెక్టు నిర్మిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. సీఎం హామీ ఇవ్వడంతో గుండ్రేవుల నిర్మాణంతో కేసీ కాల్వ ఆయకట్టుకు సాగునీటి సమస్య ఉండదని, నిత్యం రెండు పంటలు పండించుకోవచ్చని కర్నూలు, కడప రైతులు ఆనందించారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం సర్వేకు జీవో-100 జారీ చేరి చేసి నిధులు కూడా ఇచ్చింది.

డీపీఆర్ పంపండి:

2014 ఆగస్టు 15న గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం కోసం సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ తర్వాత జిల్లాకు సీఎం చంద్రబాబు వచ్చిన ప్రతి సారి జిల్లా నాయకులు ఈ ప్రాజె క్టు కావాలని గుర్తు చేశారు. మూడు రాష్ట్రాల సమస్య ఇది త్వరలో పరిష్కరిస్తామని అప్పట్లో పేర్కొ న్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో గుండ్రేవుల ప్రాజెక్టు హాట్ టాపిక్‌గా మారింది. ఓటు కోసం గోస్పాడు, నంద్యాల మండలాలకు వెళ్లిన మం త్రులు సోమిరెడ్డి చంద్రమోహ న్‌రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, ఆది నారాయణరెడ్డి, అనంతపురం ఎమ్మెల్సీ పయ్యావుల కేశవుల దృష్టికి రైతులు గుండ్రేవుల ప్రాజెక్టు విష యం తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్టు విషయం మంత్రులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసు కెళ్లారు. ఎన్నికల కోడ్ వల్ల ప్రచారంలో సీఎం ఈ ప్రాజెక్టు అంశం ప్రస్తావించలేదని మంత్రులు పేర్కొంటున్నారు. అదే క్రమంలో ప్రతిపక్ష నేత జగన్ తాము అధికారంలోకి వస్తే గుండ్రేవుల ప్రాజెక్టు చేపడుతామని హామీ ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో ఈ ప్రాజెక్టు రాజకీయ చర్చకు తెర లేపింది. ఉప ఎన్నిక ముగిసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. తక్షణమే డీపీ ఆర్ పంపించమని జిల్లా జలవనరుల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇరిగేషన్ ఎస్‌ఈ చంద్రశే ఖర్‌రావు ఆధ్వర్యంలో ఇంజనీర్లు గుండ్రేవుల ప్రాజెక్టు డీపీఆర్ తయారీలో నిమగ్నమయ్యారు. రెండు మూడు రోజుల్లో డీపీఆర్ ప్రభుత్వానికి పంపించనున్నారు. వెంట నే ప్రభుత్వం పరిపాలనా అనుమతులు, నిధులు ఇస్తుందని ఆశిస్తున్నారు. కాగా.. సీమ గుండెకాయలాంటి ఈ ప్రాజెక్టు ఆవశ్యకతపై ఆంధ్రజ్యోతి పలు కథనాల ద్వారా వెలుగులోకి తెచ్చింది.

ప్రభుత్వం స్పందించడం అభినందనీయం



గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం డీపీఆర్ అడగడం అభినందనీయం. సుంకేసుల జలాశయం ఎగువన 20 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో ప్రతిపాదనలు పంపించాం. గత ప్రభుత్వం సర్వే కూడా పూర్తి చేయించింది. 2014 ఆగస్టు 15న సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇన్నాళ్లకు ప్రభుత్వం స్పందించి ఇరిగేషన్ అధికారులను డీపీఆర్ పంపమని ఆదేశించడం రైతులకు శుభవార్తే. పరిపాలనా అనుమతులు, నిధులు మంజూరు చేయించి ప్రాజెక్టు నిర్మాణానికి చొరవ చూపాల్సిన అవసరం జిల్లా ప్రజాప్రతినిధులపై ఎంతైనా ఉంది.

- సుబ్బరాయుడు, విశ్రాంతి నీటిపారుదల నిపుణుడు, కర్నూలు



రెండు రోజుల్లో డీపీఆర్ పంపిస్తాం

గుండ్రేవుల ప్రాజెక్టుపై డీపీఆర్ పంపమని ప్రభుత్వం కోరింది. గతంలో సర్వే చేసిన సంస్థ ఇచ్చిన డీపీఆర్ ప్రభుత్వం వద్ద ఉంది. ఆ డీపీఆర్‌ను పరిశీలించి నివేదికను తయారు చేసి రెండు రోజుల్లోగా పంపిస్తాం. గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణంలో ప్రభుత్వం స్పందించడం జిల్లా రైతులకు వరం లాంటిది. ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే కేసీ కాల్వ ఆయకట్టు 2.65 లక్షల ఎకరాలకు సాగు నీరు, కర్నూలు నగరం తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించవచ్చు.

- చంద్రశేఖర్‌రావు, ఇరిగేషన్ ఎస్‌ఈ, కర్నూలు



నేను సైతం..

లద్దగిరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చుట్టూ ఉన్న మురుగు కాల్వను రాయలసీమ ఐజీ ఇక్బాల్ మంగళవారం శుభ్రం చేశారు. కంప చెట్లను తొలగించారు. గోరంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీసు శాఖ తరపున కట్టించిన బాత్‌రూంలను ఆయన పరిశీలించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడారు.

-కోడుమూరు

సీపీఎస్ రద్దు అయ్యే వరకు పోరాడుతాం

● ఎస్టీయూ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

కర్నూలు(ఎడ్యుకేషన్): ఉపాధ్యాయ, ఉద్యోగాల అమలుకు అవరోధంగా ఉన్న సీపీఎస్ విధానం రద్దయ్యేంత వరకు ఉద్యమాలు ఆగవని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నర సింహారెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్రశాఖ పిలుపు మేరకు మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ మన దేశంలో 1991 ఆర్థిక సంస్కరణల అమలు ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆంక్షల మేరకు ప్రభుత్వ ఉద్యోగాల కుదింపు, పెన్షన్ రద్దులాంటి సంస్కరణలు తెరపైకి వచ్చిందన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న పెన్షన్, కుటుంబ పెన్షన్, పీఎఫ్ సౌకర్యం ఒక్క వేటుతో రద్దు చేశారన్నారు. పెన్షన్ చెల్లించడం సామాజిక బాధ్యత అనే విషయం ప్రభుత్వాలు విస్మరించాయని ఆయన ఆరోపించారు. ఉద్యోగులు చెల్లించే సొమ్మును కార్పొరేట్ వర్గాల వ్యాపార ప్రయోజనాలకు షేర్ మార్కెట్లో పెట్టి ఉపాధ్యాయ ఉద్యోగుల జీవితాలను బలి తీసుకుంటున్నాయని అన్నారు. 2004 నుంచి ఎస్టీయూ సీపీఎస్‌కు వ్యతిరేకంగా తొలి పోరాటం చేసిందని అన్నారు. రాష్ట్రంలో 94 వేల మంది ఉపాధ్యాయులు, 70 వేల మంది ఉద్యోగులు ఉన్నారని, అలాగే దేశవ్యాప్తంగా 46.83 లక్షల మంది సీపీఎస్ స్కీమ్‌లో ఉన్నారని తెలిపారు. వారి హక్కులు కాలరాయడం అన్యాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు యు.సుబ్బరాయుడు, జి.బసవరాజు, రాష్ట్ర నాయకులు పీ.శివశంకర్, వై.వెంకటరామిరెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షుడు కుంపటి నారాయణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జీవీఎస్ ప్రసాద్‌రెడ్డి, హెచ్.తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4
ఆదోని టౌన్
కర్నూలు। బుధవారం 30 ఆగస్టు 2017
ఆదోని | ఆలూరు | హొళగుంద | ఆస్పరి | హాలహర్వి | చిప్పగిరి

అంధకారంలో ఆదోని

ఆదోని: పట్టణంలో మంగళవారం వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది. మరోవైపు ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు ఆదోని అంధకారంలో మగ్గింది. ఎన్నడూ లేని విధంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీంతో చీకటిలో నుంచే విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. అయితే మహిళలు పడరాని పాట్లు పడ్డారు. వినాయక మండపాలను తిలకించేందుకు వచ్చిన వారు మందుబాబుల ఆగడాలతో ఇబ్బంది పడ్డారు. కనీసం వీధి దీపాలు లేకపోవడంతో విద్యుత్ అధికారులపై మహిళలు శాపనర్థాలు పెట్టారు.

గణపతికి ఘనంగా వీడ్కోలు

ఆనందోత్సాహాలతో ఎల్లెల్సీలో నిమజ్జనం


కాల్వ దగ్గర పూజలు చేస్తున్న ప్రముఖులు


క్రేన్ ద్వారా వినాయకులను నిమజ్జనం చేస్తున్న దృశ్యం


కాల్వలో నిమజ్జనం చేస్తున్న భక్తులు

ఆదోని: గణపతి బొప్ప మోరియా..! జైబోలో గణేశ్ మహరాజ్‌కి జై..!! అంటూ ఆదోని వీధులు ఎటు చూసినా గణనాథుడి నినాదాలు మిన్నంటాయి. మంగళవారం వినాయక నిమజ్జనం కన్నుల పండువగా సాగింది. పార్వతీ పుత్రుడికి తుది వీడ్కోలు పలికి గంగ ఒడిలో నిమజ్జనం చేసేందుకు అశేష భక్త జనవాహిని తరలివచ్చింది. మొద ట విశ్వహిందూ పరిషత్‌లో ప్రతిష్ఠించిన వినాయకుడికి వీహెచ్‌పీ కమిటీ, పట్టణ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజలు జరిపారు. ముందుగానే మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పూజలు చేశారు. అనంతరం వీహెచ్‌పీ, వినాయక ఉత్సవ కమిటీ నాయకు లు శ్రీకాంత్‌రెడ్డి, విట్టా రమేష్, ఎగ్గాటి ప్రతాప్, పెద్దహరివాణం దేవేంద్రప్ప, బసవన్నగౌడ్, కునిగిరి నీలకంఠ, దేవిశెట్టి ప్రకాష్, నీలకంఠప్ప, మంత్రాలయం బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిసె శివన్న, బీజేపీ జిల్లా అధ్యక్షుడు హరీష్‌బాబు ఆధ్వర్యంలో వీహెచ్‌పీ కార్యాలయం నుంచి వినాయకుడిని ఎల్లెల్సీ కాల్వ వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం వినాయక ఘాట్ వద్ద జెండాను ఆవిష్కరించి గంగమ్మకు పూజలు చేసి నిమజ్జనాన్ని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ప్రారంభించారు. ఆర్డీవో ఓబులేసు, తహసీల్దార్ శ్రీనివాసరావు, రజినీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

వీధి వీధిన వినాయక విగ్రహాలే..

ఆదోనిలో వీధివీధిన వినాయక విగ్రహాల ఊరేగింపుతో జాతర వాతావరణం నెలకొంది. పురపాలక ప్రధాన వీధు లు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రోడ్డు, పీఎన్ రోడ్డు, ఎంఎం రోడ్డు, ఎస్కేడీ కాలనీ, హౌసింగ్‌బోర్డు కాలనీ, శక్తి గుడి ఏరియా, క్రాంతినగర్, షరాఫ్ బజార్, బ్రాహ్మణవీధి, కల్లుబావి, హనుమాన్‌నగర్, ఆర్టీసీ కాలనీ, వాల్మీకినగర్.. ఇలా పట్టణంలో ఏ వీధి చూసినా విగ్రహాల ఊరేగింపుతో ఆధ్యాత్మికశోభను సంతరించుకున్నాయి. ఉదయం 8 గం టలకే మొదలైన నిమజ్జన ఊరేగింపు పట్టణంలోని ఆయా ప్రాంతాలలో ప్రతిష్ఠించిన విగ్రహాలన్నీ వినాయక ఘాట్ చేరుకునే సరికి రాత్రి 12 గంటలు దాటింది. నిమజ్జనం పూర్తయ్యే సరికి అర్ధరాత్రి 2గంటల దాటింది. 400లకు పైగా విగ్రహాలను ఎల్లెల్సీ కాల్వలో నిమజ్జనం చేశారు.

భక్తుల సేవలో..

నిమజ్జనం ఊరేగింపులో భక్తులు నృత్యాలు చేశారు. మహిళలు సైతం మంగళవాయిద్యాలకు అనుగుణంగా నృత్యం చేసి వినాయకుడికి తుది వీడ్కోలు పలికారు. ఊరేగింపులో తరలివెళ్లే భక్తులకు శీతలపానీయాలు, తాగునీరు, ఆహార పదార్థాలు ఆయా సంస్థలు అందిం చాయి. నందమూరి బాలకృష్ణ, మోక్షజ్ఞ అభిమాన సంఘం నాయకులు భూపాల్‌చౌదరి, కౌన్సిలర్ తిమ్మప్ప, ఏమోజీ, లక్ష్మీనారాయణ, బుద్దారెడ్డి, రంజిత్, వెంకటేష్, నాగరాజు, ఓబులేసు, గురు, శీను, స్వామి, రాజశేఖర్, సజ్జద్, జంగమ సంఘం నాయకులు బసవరాజస్వామి, చెన్నబసప్ప, బద్రి, రామలింగప్ప తదితరుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు.

తరలివచ్చిన నాయకులు

గణనాథుడి నిమజ్జనానికి పార్టీలకు అతీతంగా నాయకగణం తరలివచ్చింది. జిల్లా వినాయక ఉత్సవ కమిటీ సభ్యుడు కపిలేశ్వరయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షుడు హరీష్‌బాబు, ఉపాధ్యక్షుడు గుడిసె శివన్న, తెలుగు యువత రాష్ట్ర నాయకుడు భూపాల్‌చౌదరి, నలకదొడ్డి బత్తిన నాగేంద్ర, కౌన్సిలర్ తిమ్మప్ప, వెంకటేష్, ఏబీవీపీ, భజరంగ్‌దళ్ నాయకులు నాగరాజుగౌడ్, శ్రీనివాసచారి, సాయికుమార్, ప్రకాష్, మిరియాని చెన్నబసప్ప పాల్గొన్నారు.

మేము సైతం..

రెడ్‌క్రాస్ సొసైటీ డివిజన్ కార్యదర్శి ఆనంద్‌యాదవ్ ఆధ్వర్యంలో విశ్వనారాయణ, భీమా ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు 54 మంది నిమజ్జనానికి బందోబస్తుగా సర్వీస్ చేసేందుకు ముందుకు వచ్చారు. వీరందరిని డీఎస్పీ శ్రీనివాసరావుకు అప్పజెప్పి బందోబస్తులో రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

భారీ బందోబస్తు..

నిమజ్జనం సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ గోపినాథ్ జెట్టి నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షించా రు. అడిషినల్ ఎస్పీ షేక్షావలి, ఆదోని డీఎస్పీ శ్రీనివాసరావు, మరో ఐదుగురు డీఎస్పీలు బందోబస్తును పర్యవేక్షించారు. వినాయకుడికి ఒక్కో పోలీసును బందోబస్తు ఏర్పా టు చేశారు. ప్రశాంతంగా నిమజ్జనం ముగియడంతో ఇటు పోలీసులు, పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.


వినాయకుల ప్రతిమల ఊరేగింపు


నిమజ్జనాన్ని పరిశీలించడానికి వచ్చిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య




హాలహర్వి మండలం బాపురంలో విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం, విగ్రహాల ఊరేగింపులో చిందులు వేస్తున్న యువకులు, బందోబస్తుకు మేము సైతం అంటూ రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది

'దేవరగట్టు ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకుందాం'

ఆలూరు: విజయదశమి రోజున జరిగే దేవరగట్టు మాళమల్లేశ్వర స్వామి ఉత్సవాలను ఈ ఏడాది కూడా ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని తహసీల్దార్ సూర్యనారాయణప్రసాద్, ఎక్సైజ్ సీఐ మాధవస్వామి కోరారు. మంగళవారం మండల పరిధిలోని అరికెర గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా పూర్తి స్థాయిలో నాటుసారా నియంత్రిస్తామన్నారు. కర్రలు సంప్రదాయానికి స్వస్థిపలకాలని కోరారు.

నిమజ్జనం ఆనందంగా జరుపుకోవడం శుభదాయకం: ఎస్పీ


పట్టణంలో కలియదిరుగుతున్న ఎస్పీ గోపినాథ్ జెట్టి

ఆదోని: ఆదోని ప్రజలు మంగళవారం వినాయక నిమజ్జనం ఆనందంగా జరుపుకోవడం శుభదాయకమని ఎస్పీ గోపినాథ్ జెట్టి పేర్కొన్నారు. మంగళవారం ఎల్లెల్సీ కెనాల్ దగ్గర నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. ఆదోని టూటౌన్ పోలీస్ స్టేషన్ నుంచి పెద్ద మసీదు మీదుగా గణేశ్ సర్కిల్ వరకు, అక్కడి నుంచి మాసామసీదు మీదుగా శ్రీనివాసభవన్, భీమాస్ సర్కిల్ మీదుగా నడుచుకుంటూ శ్రీనివాసభవన్ కూడలిలో ఏర్పాటు చేసిన టెంట్‌లో కూర్చున్నారు. అనంతరం డీఎస్పీ శ్రీనివాసరావుతో నిమజ్జనం ఏర్పాట్లు, పట్టణ ప్రశాంతతపై చర్చించారు. వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్, తాలుకా సీఐలు సుబ్రహ్మణ్యం, శివశంకర్, చంద్రశేఖర్, దైవప్రసాద్‌ను నిమజ్జనం పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో నిమజ్జనం ప్రశాంతంగా జరగడమే కాకుండా, ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. అన్ని పండుగలను సోదర భావంతో ప్రశాంతంగా ఇదే విధంగా జరుపుకుందామని ఆయన అన్నారు.

ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో

క్రీడల్లో యువత రాణించాలి: డీఎస్పీ


ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

ఆదోని(అగ్రికల్చర్): హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో యువత క్రీడల్లో రాణించాలని డీఎస్పీ కొల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం అంతర్జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఆదోని డివిజన్ పీఈటీ అసోసియేసన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ క్రీడా మైదానం నుంచి క్రీడాకారులు, వెటరన్స్ క్రీడాకారులు వీధుల్లో ర్యాలీ చేపట్టారు. ముందుగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పారిశ్రామికవేత్త విట్టా రమేష్, డీఎస్పీ శ్రీనివాసరావు, ఎంఈవో శివరాములు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యాన్ని కూడా ఇస్తుందన్నారు. రియో క్రీడల్లో సింధు సిల్వర్ మెడల్ సాధించడం మన రాష్ట్రానికే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఆదోని డివిజన్ పీఈటీ, పీడీ అసోసియేషన్ నాయకులు కంబిరెడ్డి, ఎర్రిస్వామి, బీఎండీ కాశిం, వెంకటేష్, ఈరన్న, రామన్న, నాగరాజు, ముజాహిద్‌హుసేన్, నరసింహులు, నరసన్న, షాబిర్, నరసింహరాజు, వెటరన్ క్రీడాకారులు గోవిందురెడ్డి, సీమ, ఫర్హానా పాల్గొన్నారు.

'రేపటి నుంచి యువ సాంస్కృతిక పోటీలు'

ఆదోని(అగ్రికల్చర్): జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం నుంచి ఆర్ట్స్ కళాశాలలో డివిజన్ స్థాయి యువ సాంస్కృతిక పోటీలను నిర్వహిస్తున్నట్లు సెట్కూరు సీఈవో సుధాకర్‌రెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ తెలిపారు. మంగళవారం ఆర్ట్స్ కళాశాలలో పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా కళాశాలల నుంచి 15 నుంచి 29 సంవత్సరాలలోపు యువతీ యువకులు శాస్త్రీయ సంగీతం, భరతనాట్యం, కూచిపుడి, కథక్, ఒడిస్సీ, మణిపురితో పాటు వీణ, సితార, ఫ్లూటు, తబల, హార్మోనియం, గిటార్, వాయిలిన్ సంగీత వాయిద్యాలతో పాల్గొనవచ్చన్నారు. జానపద నృత్యం గ్రూపుగా, సోలోగా, వకృత్వ పోటీలు, తెలుగు, హింది, ఇంగ్లీష్ భాషల్లో కూడా ఉన్నాయన్నారు. పాల్గొనదలచిన కళాకారులు ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జోనాధన్ విక్లీఫ్ సెల్ నెం.9959381376కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. నేరుగా పోటీల్లో పాల్గొనడానికి ఉదయం 8.30 గంటలలోపు రావాలని సూచించారు. డివిజన్ స్థాయి పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన వారు సెప్టెంబర్ 12వ తేదీన జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికవుతారన్నారు. కార్యక్రమంలో సెట్కూర్ మేనేజర్ రాజేంద్ర, నరసింహులు, జోనాధన్‌విక్లీఫ్ పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుభాష దినోత్సవం




ఆర్‌ఆర్ లేబర్ కాలనీ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న విద్యార్థులు, ఆలూరులో బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపాల్ కిష్టప్ప

ఆదోని(అగ్రికల్చర్): అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని ఆయా పాఠశాలల్లో, కవులు, రచయితలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో జరిగిన మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం రామయ్య మాట్లాడుతూ మాతృభాష ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. అనంతరం గిడుగు రామ్మూర్తి జీవిత విశేషాలపై వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కలం ప్రహ్లాద, ఉపాధ్యాయులు సుధాకర్, జాన్‌విక్టర్, లోక్యానాయక్, నాగరాజు, ఉరుకుందప్ప, కల్యాణి, సువేద, అనిల్‌కుమార్, మారయ్య, వెంకటేష్, శామల, సులక్షణ పాల్గొన్నారు.

ఆర్‌ఆర్ లేబర్ కాలనీలో..

ఆర్‌ఆర్ లేబర్ కాలనీలోని పురపాలక ఉన్నత పాఠశాలలో తెలుగుభాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ తెలుగు టీచర్ రత్నమయ్య మాట్లాడుతూ తెలుగుభాషకు ప్రాచీనహోదా కల్పించాలని కోరారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయుడు రమేష్‌నాయుడు, రత్నమయ్యను సన్మానించారు. పదో తరగతిలో 10/10 తెలుగులో మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున, బాలాజీనాయక్, రమేష్‌రావు, సురేష్, రామయ్య, రంగన్న, రామకృష్ణ పాల్గొన్నారు.

'తెలుగు భాష అభివృద్ధికి కృషి'

ఆలూరు: తెలుగు భాష అభివృద్ధికి తామంతా కృషి చేస్తామని అరికెర గురుకుల పాఠశాల, ఆలూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్లు కిష్టప్ప, రంగన్న అన్నారు. మంగళవారం వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో తెలుగు భాష దినోత్సవం కరస్పాండెంట్ కెంజుండప్ప అధ్యక్షతన నిర్వహించారు. ఆంగ్ల భాష మోజులో తెలుగును మరిచిపోతున్నారని, ఈ తరుణంలో తెలుగును బతికించేందుకు తెలుగు దినపత్రికలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. తెలుగులోనే ఉత్తర, ప్రత్యుత్తరాలు జరపాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఇంకా ఇంగ్లీష్‌లోనే వస్తున్నాయన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు రాజాజయచంద్రన్, గిడ్డయ్య పాల్గొన్నారు.


నెహ్రూ మెమోరియల్‌లో రామ్మూర్తి చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఉపాధ్యాయులు

అభివృద్ధితోనే అంటరానితనం నిర్మూలన

ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండువీరయ్య మాదిగ


మాట్లాడుతున్న దండువీరయ్య మాదిగ

ఆస్పరి: రాష్ట్రంలో అభివృద్ధితోనే అంటరానితనం నిర్మూలన సాధ్యమని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండువీరయ్య మాదిగ అన్నారు. మంగళవారం ఆస్పరిలో ఎమ్మార్పీఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాదిగలనుద్దేశించి ఆయన మాట్లాడారు. జీవో 25ను అమలు చేసి ఉద్యోగ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంటరానితనం ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా ఉందన్నారు. ఆస్పరి మండలంలోని చిరుమాన్‌దొడ్డి గ్రామంలో దళితులు ఇప్పటి వరకు ఆలయ ప్రవేశానికి నోచుకోలేదన్నారు.

జిల్లా అధికారులు ఇప్పటి వరకు పరిస్థితిని సమీక్షించలేదని, అక్కడి అంటరానితనంపై రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. దళితులు తమ పిల్లలను బాగా చదివించుకొని ఉన్నతంగా రాణించినప్పుడే ఇలాంటి తారతమ్య పరిస్థితులు తొలగిపోతాయన్నారు. ఆయన వెంట ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి సుధాకర్, ఆలూరు నియోజకవర్గ నాయకుడు మూలింటి చంద్రశేఖర్, ఆస్పరి మండల కన్వీనర్ చక్రాళ్ల శ్రీనివాసులు, బీజేపీ మండల అధ్యక్షుడు కరుణాకర్, నాయకులు అంజినయ్య, నాగన్న పాల్గొన్నారు.

'ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం'

ఆస్పరి: ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఓబుల్‌కొండారెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం మండలంలోని ఆస్పరి, చిన్నహోతూరు, బిల్లేకల్, ముత్తుకూరు, పుటకలమర్రి, వలగొండ, కైరుప్పల, ములుగుందం గ్రామాలలో సీపీఎం ఆధ్వర్యంలో జీపుజాతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందారని వాపోయారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా పాలన సాగిస్తుండడంతో ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం తాలుకా నాయకులు కేపీ నారాయణస్వామి, మండల కార్యదర్శి బాలకృష్ణ, సీనియర్ నాయకులు మాణిక్యప్ప తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో ఆదోని

ఆదోని: పట్టణంలో మంగళవారం వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది. మరోవైపు ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు ఆదోని అంధకారంలో మగ్గింది. ఎన్నడూ లేని విధంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీంతో చీకటిలో నుంచే విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. అయితే మహిళలు పడరాని పాట్లు పడ్డారు. వినాయక మండపాలను తిలకించేందుకు వచ్చిన వారు మందుబాబుల ఆగడాలతో ఇబ్బంది పడ్డారు. కనీసం వీధి దీపాలు లేకపోవడంతో విద్యుత్ అధికారులపై మహిళలు శాపనర్థాలు పెట్టారు.

గణపతికి ఘనంగా వీడ్కోలు

ఆనందోత్సాహాలతో ఎల్లెల్సీలో నిమజ్జనం


కాల్వ దగ్గర పూజలు చేస్తున్న ప్రముఖులు


క్రేన్ ద్వారా వినాయకులను నిమజ్జనం చేస్తున్న దృశ్యం


కాల్వలో నిమజ్జనం చేస్తున్న భక్తులు

ఆదోని: గణపతి బొప్ప మోరియా..! జైబోలో గణేశ్ మహరాజ్‌కి జై..!! అంటూ ఆదోని వీధులు ఎటు చూసినా గణనాథుడి నినాదాలు మిన్నంటాయి. మంగళవారం వినాయక నిమజ్జనం కన్నుల పండువగా సాగింది. పార్వతీ పుత్రుడికి తుది వీడ్కోలు పలికి గంగ ఒడిలో నిమజ్జనం చేసేందుకు అశేష భక్త జనవాహిని తరలివచ్చింది. మొద ట విశ్వహిందూ పరిషత్‌లో ప్రతిష్ఠించిన వినాయకుడికి వీహెచ్‌పీ కమిటీ, పట్టణ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజలు జరిపారు. ముందుగానే మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పూజలు చేశారు. అనంతరం వీహెచ్‌పీ, వినాయక ఉత్సవ కమిటీ నాయకు లు శ్రీకాంత్‌రెడ్డి, విట్టా రమేష్, ఎగ్గాటి ప్రతాప్, పెద్దహరివాణం దేవేంద్రప్ప, బసవన్నగౌడ్, కునిగిరి నీలకంఠ, దేవిశెట్టి ప్రకాష్, నీలకంఠప్ప, మంత్రాలయం బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిసె శివన్న, బీజేపీ జిల్లా అధ్యక్షుడు హరీష్‌బాబు ఆధ్వర్యంలో వీహెచ్‌పీ కార్యాలయం నుంచి వినాయకుడిని ఎల్లెల్సీ కాల్వ వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం వినాయక ఘాట్ వద్ద జెండాను ఆవిష్కరించి గంగమ్మకు పూజలు చేసి నిమజ్జనాన్ని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ప్రారంభించారు. ఆర్డీవో ఓబులేసు, తహసీల్దార్ శ్రీనివాసరావు, రజనీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

వీధి వీధిన వినాయక విగ్రహాలే..

ఆదోనిలో వీధివీధిన వినాయక విగ్రహాల ఊరేగింపుతో జాతర వాతావరణం నెలకొంది. పురపాలక ప్రధాన వీధు లు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రోడ్డు, పీఎన్ రోడ్డు, ఎంఎం రోడ్డు, ఎస్కేడీ కాలనీ, హౌసింగ్‌బోర్డు కాలనీ, శక్తి గుడి ఏరియా, క్రాంతినగర్, షరాఫ్ బజార్, బ్రాహ్మణవీధి, కల్లుబావి, హనుమాన్‌నగర్, ఆర్టీసీ కాలనీ, వాల్మీకినగర్.. ఇలా పట్టణంలో ఏ వీధి చూసినా విగ్రహాల ఊరేగింపుతో ఆధ్యాత్మికశోభను సంతరించుకున్నాయి. ఉదయం 8 గం టలకే మొదలైన నిమజ్జన ఊరేగింపు పట్టణంలోని ఆయా ప్రాంతాలలో ప్రతిష్ఠించిన విగ్రహాలన్నీ వినాయక ఘాట్ చేరుకునే సరికి రాత్రి 12 గంటలు దాటింది. నిమజ్జనం పూర్తయ్యే సరికి అర్ధరాత్రి 2గంటల దాటింది. 400లకు పైగా విగ్రహాలను ఎల్లెల్సీ కాల్వలో నిమజ్జనం చేశారు.

భక్తుల సేవలో..

నిమజ్జనం ఊరేగింపులో భక్తులు నృత్యాలు చేశారు. మహిళలు సైతం మంగళవాయిద్యాలకు అనుగుణంగా నృత్యం చేసి వినాయకుడికి తుది వీడ్కోలు పలికారు. ఊరేగింపులో తరలివెళ్లే భక్తులకు శీతలపానీయాలు, తాగునీరు, ఆహార పదార్థాలు ఆయా సంస్థలు అందిం చాయి. నందమూరి బాలకృష్ణ, మోక్షజ్ఞ అభిమాన సంఘం నాయకులు భూపాల్‌చౌదరి, కౌన్సిలర్ తిమ్మప్ప, ఏమోజీ, లక్ష్మీనారాయణ, బుద్దారెడ్డి, రంజిత్, వెంకటేష్, నాగరాజు, ఓబులేసు, గురు, శీను, స్వామి, రాజశేఖర్, సజ్జద్, జంగమ సంఘం నాయకులు బసవరాజస్వామి, చెన్నబసప్ప, బద్రి, రామలింగప్ప తదితరుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు.

తరలివచ్చిన నాయకులు

గణనాథుడి నిమజ్జనానికి పార్టీలకు అతీతంగా నాయకగణం తరలివచ్చింది. జిల్లా వినాయక ఉత్సవ కమిటీ సభ్యుడు కపిలేశ్వరయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షుడు హరీష్‌బాబు, ఉపాధ్యక్షుడు గుడిసె శివన్న, తెలుగు యువత రాష్ట్ర నాయకుడు భూపాల్‌చౌదరి, నలకదొడ్డి బత్తిన నాగేంద్ర, కౌన్సిలర్ తిమ్మప్ప, వెంకటేష్, ఏబీవీపీ, భజరంగ్‌దళ్ నాయకులు నాగరాజుగౌడ్, శ్రీనివాసచారి, సాయికుమార్, ప్రకాష్, మిరియాని చెన్నబసప్ప పాల్గొన్నారు.

మేము సైతం..

రెడ్‌క్రాస్ సొసైటీ డివిజన్ కార్యదర్శి ఆనంద్‌యాదవ్ ఆధ్వర్యంలో విశ్వనారాయణ, భీమా ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు 54 మంది నిమజ్జనానికి బందోబస్తుగా సర్వీస్ చేసేందుకు ముందుకు వచ్చారు. వీరందరిని డీఎస్పీ శ్రీనివాసరావుకు అప్పజెప్పి బందోబస్తులో రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

భారీ బందోబస్తు..

నిమజ్జనం సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ గోపినాథ్ జెట్టి నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షించా రు. అడిషినల్ ఎస్పీ షేక్షావలి, ఆదోని డీఎస్పీ శ్రీనివాసరావు, మరో ఐదుగురు డీఎస్పీలు బందోబస్తును పర్యవేక్షించారు. వినాయకుడికి ఒక్కో పోలీసును బందోబస్తు ఏర్పా టు చేశారు. ప్రశాంతంగా నిమజ్జనం ముగియడంతో ఇటు పోలీసులు, పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.


వినాయకుల ప్రతిమల ఊరేగింపు


నిమజ్జనాన్ని పరిశీలించడానికి వచ్చిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య






హాలహర్వి మండలం బాపురంలో విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం, విగ్రహాల ఊరేగింపులో చిందులు వేస్తున్న యువకులు, బందోబస్తుకు మేము సైతం అంటూ రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది

శ్రీశైలంలో నేటి పూజలు

స్వామివారి ఆలయం: బుధవారం ఉదయం 3.30గంటలకు మంగళవాయిద్యాలు, 4గంటలకు సుప్రభాతసేవ, 4.15 గంటలకు గోపూజ, కాలపూజ, 5గంటలకు మహామంగళహారతి, 5.30గంటల నుంచి స్వామివారి దర్శనాలు ఉంటాయి.

అమ్మవారి ఆలయం: ఉదయం 5.40గంటలకు మహా మంగళహారతి 6గంటల నుంచి అమ్మవారి దర్శనాల సేవలు జరుగుతాయి. రాత్రి 7గంటలకు వెండి పల్లకీసేవ నిర్వహిస్తారు.

-శ్రీశైలంప్రాజెక్టు

ఘనంగా నిమజ్జనం

శ్రీశైలంప్రాజెక్టు: సున్నిపెంటలో వినాయకులు ఐదు రోజులుగా పూజలందుకొని మంగళవారం కృష్ణమ్మ ఒడిలోకి చేరారు. 29 విగ్రహలను నిర్వాహకులు ఆయా సెంటర్లలలో ఏర్పాటు చేశారు. గణపతి లడ్డును సొంతం చేసుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. డప్పుల మోతాలతో, మేళా తాళాలు, తప్పెట్ల దరువకు యువకులు, చిన్నారులు, మహిళలు సైతం చిందులు వేసుకుంటు నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. లింగాలగట్టు పెద్ద బ్రిడ్జి వద్ద నుంచి వినాయక విగ్రహలను నిమజ్జనం చేశారు. శ్రీశైలం సబ్ఇన్స్పక్టర్ వరప్రసాద్, టూటౌన్ ఎస్ఐ ఓబులేసులు సిబ్బందితో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించారు.


బందోబస్తులో పోలీసులు


ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

నిమజ్జనంలో అపశ్రుతి:20మందికి గాయాలు

శ్రీశైలంప్రాజెక్టు: వినాయక చవితి నిమజ్జన కార్యక్రమంలో అపశ్రుతి చోటు చేసుకుంది. నిమజ్జన అనంతరం తిరుగు ప్రయాణంలో ట్రాక్టర్ బోల్తా పడడంతో సుమారు 20మంది భక్తులు గాయపడ్డారు. మంగళవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని సున్నిపెంట కాలనీలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలకు నిమజ్జనానికి తరలించారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగింది. అయితే నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తిచేసుకున్న భక్తులు కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించి తిరుగు ప్రయాణంలో స్విచ్ యార్డు దాటిన తరువాత మలుపు వద్ద ట్రాక్టర్ బోల్తా పడడంతో భక్తులు గాయపడ్డారు. క్షతగాత్రులను ఎస్ఐలు వరప్రసాద్, ఓటులేసులు తమ వాహనాలలో ఆసుపత్రికి తరలించారు.


గాయపడ్డ క్షతగాత్రులు

'గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి'

కొత్తపల్లి: ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల కోసం మంజూరు చేసిన ఎన్టీఆర్ గృహనిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతం చేసుకోవాలని హౌసింగ్ ఏఈ రంగస్వామి తెలిపారు. మంగళవారం కొత్తపల్లిలోని హౌసింగ్ కార్యాలయంలో ఏఈ మాట్లాడుతూ మండలానికి 209 ఎన్టీఆర్ గృహాలు మంజూరు కాగా అందులో 140గృహాలు వివిధ దశల్లో నిర్మాణ పనులు సాగుతుండగా 63 గృహాలు పూర్తయ్యాయన్నారు. ఒక్కో గృహానికి రూ.1.50లక్షలు మంజూరు కాగా అందులో పూర్తయిన గృహానికి ఇప్పటికే రూ.95వేలు చెల్లించగా ఎన్ఆర్ఈజీఎస్ కింద ఇంకా రూ.55 వేలు రావాల్సి ఉందన్నారు.అలాగే ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన పథకం కింద మండలానికి 97గృహాలు మంజూరు కాగా అందులో 74 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని అన్నారు.వీటిలో ఇప్పటికే 26గృహాలు వివిధ దశల్లో కొనసాగుతున్నట్లు వివరించారు. త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకుంటే బిల్లులు మంజూరు చేస్తామన్నారు.

'ప్రజలకు అందుబాటులో కార్యాలయాన్ని నిర్మించాలి'


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

పాములపాడు: తహసీల్దార్ కార్యాలయాన్ని పాములపాడులో ప్రజలకు అందుబాటులో నిర్మించాలని ప్రజాసంఘాల నాయకులు స్వాములు, షర్ఫుద్దీన్అలి, అబ్రహం, నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగేంద్రరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాములపాడు గ్రామానికి దూరంగా తహసీల్దార్ నూతన భవనాన్ని నిర్మించేందుకు గతంలో భూమిపూజ చేశారని అయితే అక్కడికి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తహసీల్దార్‌కు కోరారు.

ఎన్టీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

వెలుగోడు: నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయం సాధించడం పట్ల పట్టణ శివార్లలోని ఆ పార్టీ వ్యవస్థాపకులు దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుతమ్ముళ్లు క్షీరాభిషేకం చేశారు. మంగళవారం సర్పంచ్ అబ్దుల్‌కలాం, టీడీపీ నాయకులు కలిలుల్లాఖాన్, రఫీ, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం గావించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నంద్యాల ఉప ఎన్నికలో ఓటర్లు ప్రగతికి పట్టం కట్టారని అన్నారు. వైసీపీ ఎన్ని కుయుక్తులు పన్నినా ఓటర్లు మాత్రం ధర్మానికి నాందిపలికారని పేర్కొన్నారు.

మద్దూరులో కూలిన మట్టిమిద్దె

పాములపాడు: మండలంలోని మద్దూరు గ్రామంలో గత నాలుగురోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు గోగుల వెంకటస్వామికి చెందిన మట్టిమిద్దె కూలిపోయింది. ఈ సందర్భంగా బాధితుడు వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నాడు. మట్టిమిద్దె కూలిపోవడం వల్ల తన గూడు లేదని, ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయంమంజూరు చేయాలని బాధితుడు తహసీల్దార్ నాగేంద్రరావుకు మంగళవారం విన్నవించారు.

'అర్హులైన లబ్ధిదారులను గుర్తించండి'

పాములపాడు: ప్రజాసాధికారిక సర్వేలో గృహనిర్మాణాల కోసం నమోదు చేసుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని కలెక్టర్ సత్యానారాయణ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులకు ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్‌లో తహసీల్దార్ నాగేంద్రరావు, కొత్తపల్లి తహసీల్దార్ రామకృష్ణుడు, హౌసింగ్ ఏఈ ప్రసాదరెడ్డి పాల్గొన్నారు. వచ్చే నెల 8లోగా గ్రామసభలు నిర్వహించి అనర్హులను తొలగించాలని సూచించారు. ఎంపీడీవో, తహసీల్దార్, ఈవోఆర్డీలు మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకుని గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించాలని అన్నారు. వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు గ్రామసభల్లో పాల్గొనాలని తెలిపారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ , కాపు కార్పొరేషన్లకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని మండల అధికారులకు సూచించారు. వీడియో కాన్పొరెన్స్ అనంతరం తహసీల్దార్ నాగేంద్రరావు మాట్లాడుతూ.. గ్రామసభలకు సంబంధించి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు

'కాయ తొలుగు పురుగును నివారించవచ్చు'

ఆత్మకూరురూరల్: పత్తిపంటలో ఆశించే గులాబీకాయతొలుచు పురుగును నివారించవచ్చునని మండల వ్యవసాయాధికారి హేమలత అన్నారు. మంగళవారం మండలంలోని నల్లకాల్వ గ్రామంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు మెలవకులు పాటిస్తే.. కాయతొలుచు పురుగును సమర్థవంతంగా నివారించుకోవచ్చునని సూచించారు. ఎకరాకు 4చొప్పున లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకుని పురుగు ఉనికిని గమనించాని అన్నారు. గులాబీరంగు కాయతొలుచు పురుగు పెట్టిన గుడ్లను పొదగనీయకుండా ఒక లీటర్ నీటికి 5మిమీల చొప్పున వేపనూనె కలుపుకుని పిచికారి చేయాలని అన్నారు. ఈమె వెంట ఎంపీఈవో ప్రవల్లిక ఉన్నారు.

'రూ.1.50కోట్లతో సీసీ రోడ్లకు ప్రతిపాదనలు'

కొత్తపల్లి: మండలంలోని నందికుంట, వీరాపురం, ఎదురుపాడు గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు రూ.1.50కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు పంపినట్లు మండల పంచాయతీరాజ్ ఏఈ రామచంద్రయ్య తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఆయా గ్రామాల్లో ఒక్కో దానికి రూ.50లక్షల చొప్పున 10శాతం ఎంపీ నిధులు, 90శాతం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కోసం ప్రతిపాదనలు పంపించిట్లు చెప్పారు. నిధులు మంజూరైన వెంటనే ఆయా గ్రామాల్లో అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలను చేపడతామని వెల్లడించారు.

'ఉపకార వేతనానికి దరఖాస్తు చేసుకోండి'

పాములపాడు: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో బాలాజీనాయక్ తెలిపారు. మంగళవారం విద్యావనరుల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జిల్లా పరిషత్, ఎయిడెడ్, వసతిసదుపాయం లేని ఆదర్శ పాఠశాలలు, 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల అర్హులని పేర్కొన్నారు. తగిన వివరాలను ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయంలో పొందాలని సూచించారు. పరీక్ష రుసుము జనరల్, బీసీ విద్యార్థులకు రూ.100, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ విద్యార్థులకు రూ.50 చెల్లించాలని తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లావిద్యాశాఖ ఉన్నతాధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. సెప్టెంబరు 18లోగా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని నవంబర్ 5వ తేదిన పరీక్ష ఉంటుందని వెల్లడించారు.

వీఆర్ఏ కుటుంబానికి ఆర్థిక సాయం

ఆత్మకూరురూరల్: మండలంలోని శ్రీపతిరావుపేట వీఆర్ఏ షేక్‌చిన్నహుసేన్‌బాషా(59) మంగళవారం మృతిచెందారు. దీంతో తహసీల్దార్ రాజశేఖరబాబు ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సురేంద్రరావు, వీఆర్వోలు రెవెన్యూశాఖ తరపున మృతుడి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీఆర్ఏ ఆకస్మిక మరణం దురదృష్టకరమని చెప్పారు. ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబానికి రావాల్సిన రాయితీలను మంజూరు చేయించేందుకు తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈయన వెంట వీఆర్వోలు వెంకటరమణ, అశోక్, శంకర్‌రెడ్డి, బాబుమియ్యా, గ్రామసేవకుల సంఘం నాయకులు మహబూబ్‌బాషా, సాయిబాబా, ముర్తుజా, శ్రీనివాసులు, షేక్షావలి, శివ తదితరులు ఉన్నారు.

'మాతృభాషాభిమానం చాటుకోవాలి'

ఆత్మకూరురూరల్: మాతృభాష పట్ల ప్రతి ఒక్కరూ అభిమానాన్ని చాటుకోవాలని అమలాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొజ్జయ్య పేర్కొన్నారు. మంగళవారం మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ భాషలెందు తెలుగు లెస్స అంటూ విజయనగర సామ్రాజ్యాధిపతి శ్రీకృష్ణదేవరాయలు తెలుగు భాషా కీర్తిని చాటిచెప్పారన్నారు. వ్యవహారక భాషా ఉద్యమంతో తెలుగు భాషా గొప్పధనాన్ని ప్రపంచవ్యాప్తంగా గిడుగు రామ్మూర్తి పంతులు తీసుకెళ్లారని అన్నారు. ఇంతటి గొప్ప చరిత్ర వున్న తెలుగు భాషాకు నేడు ఆదరణ లేకపోవడం బాధాకరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుక్మిణి, సుబ్బరాయుడు, మహేశ్వరి ఉన్నారు.



మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు బొజ్జయ్య

'గృహాల మంజూరులో దళారులను నమ్మవద్దు'

పాములపాడు: గృహ నిర్మాణ మంజూరులో దళారులను న మ్మవద్దని హౌసింగ్ ఏఈ ప్రసాదరెడ్డి లబ్ధిదారులకు సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ నూతన గృహాల మంజూరుకు కొందరు వసూళ్లు చేస్తున్నారని తనదృష్టికి వచ్చిందని దళా రులను ఆశ్రయించవద్దని అన్నారు. గృహనిర్మాణాలకు సం బంధించిన బిల్లులను వివిధ దశల్లో నేరుగా లబ్ధిదారుడి ఖా తాలోనే జమచేస్తామని పేర్కొన్నారు.



క్రీడలే

- గ్రామీణ క్రీడాకారుల పట్ల కొనసాగుతున్న నిర్లక్ష్యం
- ఆట స్థలాలు కరువై.. క్రీడలకు దూరమవుతున్న విద్యార్థులు

ఆత్మకూరు: చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరం. శారీరకంగా కూడా దోహదపడతాయి. అయితే ప్రభుత్వ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. అలాగే క్రీడా వస్తువులు కూడా పంపిణీ చేయకపోవడంతో విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. కొన్ని పాఠశాలలో అయితే క్రీడా మైదానాలు లేవు. గ్రామీణ విద్యార్థులు క్రీడల్లో రాణించాలని అధికారులు చెబుతుంటారు. అయితే పాఠశాలలో సరైన సౌకర్యాలు లేకపోతే ఎలా రాణించేది? అధికారులకు సమస్యలు కనిపించినా పట్టించుకోవడం లేదు. ఎలా ఆటలు ఆడేది? అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.



ఆత్మకూరు కస్తూర్బాగాంధీబాలికల పాఠశాల

ఆత్మకూరు సబ్‌డివిజన్ పరిధిలోని పాములపాడు, కొత్త పల్లి, వెలుగోడు, ఆత్మకూరు మండలాల్లో మొత్తం 156 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 120 ప్రాథమిక పాఠశాలలు, 28 ప్రాథమికోన్నత పాఠశాలలు, 28 జిల్లా పరిషత్, ప్రభుత్వ, ఆశ్రమ, కాస్తుర్బాగాంధీ, మోడల్, ఎయి డెడ్ ఉన్నత పాఠశాలలు ప్రభుత్వ ఆధీనంలో నడుస్తు న్నాయి. అయితే ఇందులో 90శాతానికి పైగా ప్రభుత్వ పాఠశాలల్లో సరైన క్రీడామైదానాలు కరువై విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. ఉన్నత పాఠశాలల్లో వ్యా యామ పోస్టులను భర్తీ చేసినప్పటికీ వారిచే పిల్లలకు క్రీడల్లో నైపుణ్యత అందించలేని దుస్థితి దాపరించింది. దీంతో ఆయా పాఠశాలల్లో విద్యార్థులు క్రీడల్లో రాణించలే కపోతున్నారు. అదేవిధంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులతో పాటు క్రీడామైదానాలు లేకపోవడంతో చిన్నారులకు క్రీడలకు నో చుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

ఉన్నత పాఠశాలల్లోనూ..
క్రీడా మైదానాలు కరువు :

క్రీడల్లో రాణించే వారికే విద్యా, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వే షన్లు ఉన్నాయని ఓ వైపు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఆ స్థాయిలో సదుపాయాలను కల్పించడంలో విఫలమవుతు న్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కనీసం ఉన్నత పాఠశా లల స్థాయిలో కూడా క్రీడామైదానాలు అందుబాటులో ఉంచకపోతే విద్యార్థులు క్రీడల్లో ఏరకంగా రాణిస్తారన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రత్యేకించి డివిజన్ పరి ధిలోని 28 ఉన్నత పాఠశాలలు ఉండగా వాటిలో 9 పాఠ శాలకు క్రీడామైదానాలు లేవు. వీటిలో ఆత్మకూరు మండ లానికి సంబంధించి ఆత్మకూరులోని జడ్పీబాలికల ఉన్నత పాఠశాల, జిల్లాపరిషత్‌ఉర్దూ బాలికల ఉన్నత పాఠశాల, కొట్టాలచెరువు ఆశ్రమ పాఠశాలు ఉన్నాయి. కొత్తపల్లి మండలంలో శివపురం, పాలెంచెరువు ఆశ్రమ పాఠశా లలు, వెలుగోడు మండలంలో రేగడగూడూరు జిల్లా పరి షత్ హైస్కూల్ ఉన్నాయి. అదేవిధంగా డివిజన్‌లోని ఆయా మండలాల్లో వున్న అన్ని కస్తూర్బాగాంధీబాలికల ఉన్నత పాఠశాలల్లో క్రీడామైదానాలు లేవు. కాగా పలు పాఠశాలలకు క్రీడామైదానాలు ఉన్నప్పటికీ చుట్టూ ప్రహారీ లేకపోవడంతో పిచ్చిమొక్కలు, పశువుల సంచారం పెరిగింది. ఇదిలావుంటే జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్న ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానం లో అనవసర నిర్మాణాలను ఏర్పాటు చేయడం వల్ల ప్రస్తుతం ఆటస్థలం తగ్గిపో యింది. దీంతో క్రీడాకారులకు, వ్యాయామం కోసం క్రీడా మైదానానికి వచ్చే వారికి అసౌకర్యంగా మారింది. ఉప్పటి కైనా.. సంబంధిత విద్యాశాఖ యంత్రాంగం దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడామైదానాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.




క్రీడామైదానాలు ఏర్పాటు చేయాలి



ప్రభుత్వ పాఠశాలలన్నింటికి క్రీడామైదానాలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రహారీ నిర్మాణం, క్రీడాసామగ్రి, వ్యాయామ ఉపాధ్యాయల భర్తీ చేపట్టాలి. క్రీడలకు ప్రాధా న్యత కల్పిస్తున్నామని గొప్పలు చెబుతున్న పాలకులు అదే స్థాయిలో సదుపాయాలను కల్పించాలన్న విషయాన్ని గుర్తించుకోవాలి.

- చందు, ఏబీవీపీ, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, ఆత్మకూరు

ఏళ్ల తరబడి అలాగే కొనసాగుతున్నాయి



పాఠశాలలకు క్రీడామైదానాలు లేవన్నమాట వాస్తవమే. అయితే పాఠశాలల ఏర్పాటు సమయంలోనే క్రీడామైదానాల ఏర్పాటు చొరవ తీసుకుంటే బాగుండేది. ప్రస్తుతం పాఠశాలల వద్ద అను వైన స్థలాలు లేకపోవడంతో క్రీడలకు ఇబ్బందులు తప్పడం లేదు. మైదానాలు లేకున్నా విద్యార్థుల క్రీడానైపుణ్యాన్ని పెంచేలా తమ కృషి చేస్తాం.

- జానకీరామ్, మండల విద్యాశాఖాధికారి, ఆత్మకూరు

'పత్తిలో రసం పీల్చే పురుగులతో జాగ్రత్త'

కొత్తపల్లి: పత్తిసాగులో రసంపీల్చే పురుగులతో రైతులు జాగ్రత్తగా ఉండాలని వ్యవ సాయాధికారి నాగేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని దుద్యాల గ్రామంలో సాగుచేసిన పత్తిపంటను ఆయన పరిశీలించారు. పత్తిసాగులో తెల్లదోమ, పచ్చదోమల వల్ల పంటనష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. పచ్చదోమ నివారణకు ఒక లీటర్ నీటిలో మోనోక్రోటోపాస్ 2మిలీ, థయోమిథాక్సమ్ 2గ్రాముల, ఎసిఫేట్ 1.5గ్రాములను కలిపి పిచికారి చేయాలని అన్నారు. అలాగే తెల్లదోమ నివారణకు పసుపుపచ్చని జిగురు అట్టలతో ఉధ్రుతిని అంచనా వేసి మొదటి దశలో ఒక లీటర్ నీటిలో 5మిలీ వేపనూనె, తర్వాత దశలో 2మీలీ ట్రైజోపాస్ లేక అసిటమ్‌ప్రైడ్ 0.4 గ్రాములు లేక థైమెట్రోక్సామ్ 0.2గ్రాములు కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈవో వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.

'ప్రీతిబాయి ఆత్మహత్యపై విచారణ చేపట్టాలి'

ఆత్మకూరు: కర్నూలు నగరంలోని కట్టమంచిరామలింగారెడ్డి విద్యాసంస్థలో ప్రీతి బాయి అనే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై విచారణ చేపట్టాలని ఎస్‌ఎఫ్ఐ డివిజన్ నాయకులు శివశంకర్ డిమాండ్ చేశారు. మంగళవారంప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి ప్రీతిబాయి ఘటనపై కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రీతిబాయి ఆత్మహత్యకు గల కారణం గాపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోశారద, దినేష్ తదితరులు ఉన్నారు.

'మాతృభాషను మరవద్దు'

ఆత్మకూరు: మాతృభాషను మరవద్దని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సక్రూనాయక్, 19వ వార్డు కౌన్సిలర్ జెట్టి శివపార్వతమ్మ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషాదినోత్సవాన్ని, హాకీ క్రీడామాంత్రికుడు ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మాతృభాషాభిమాన్ని చాటుకోవాలని సూచించారు. తెలుగు భాషా సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి నప్పుడే భవిష్యత్ తరాలకు మాతృభాషాభిమాన్ని చాటేందుకు అవకాశం ఉందన్నారు. కాగా హాకీ క్రీడలో ధ్యాన్‌చంద్ రాణించారన్నారు. విద్యార్థులు ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకుని ఆటల్లో రాణించాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్, జగన్, ఉపాధ్యా యులు సిద్దయ్య, ప్రశాంత్, శేషయ్య, కిషోర్ తదితరులు ఉన్నారు.



ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం



వెలుగోడులో మాట్లాడుతున్న కళాశాల వైస్‌ప్రిన్సిపాల్

వెలుగోడు: మాతృభాషను మరువరాదని ఎస్ఎన్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరరెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవహారికీ భాషోద్యమనేత గిడుగు రామమూర్తి సరళ మైన భాషకు ఎంతో కృషిచేశారని అన్నారు. అనంతరం తెలుగు అధ్యాపకులు విద్యాసాగర్ మాట్లాడుతూ.. తెలుగుభాషా అమృతం లాంటిదని కొనియాడారు. మాతృభాషను ప్రతిఒక్కరు పరిరక్షించుకోవాల్సిన బాధ్యత వుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలని గంగమ్మకు పూజలు

బనగానపల్లె: నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ మంగళవారం తెలుగుపేటలో గంగమ్మ తల్లికి పూజలు చేశారు. వర్షాలు బాగా కురవాలని భక్తులు గంగమ్మ తల్లికి 1008 బిందెలతో జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.


గంగమ్మకు జలాభిషేకం చేస్తున్న ఇందిరమ్మ

'రైతులకు సాగుపై సలహాలు ఇవ్వాలి'



మాట్లాడుతున్న ఏడీఏ విశ్వనాథ్ రెడ్డి

కోవెలకుంట్ల: రైతులకు అందుబాటులో ఉండి సాగుపై సలహాలు, సూచనలు, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించాలని ఏడీఏ విశ్వనాథ్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం స్థానిక మార్కెట్‌యార్డు ఆవరణలో ఎంపీఈవోలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెగుళ్ల బారిన పడ్డ పంటలకు వాడాల్సిన క్రిమి సంహారక మందులను రైతులకు క్షేత్రస్థాయికి వెళ్లి చెప్పాలన్నారు. రబీ సాగుకు అనువైన పంటలపై అవగాహన కల్పించాలన్నారు. భూసార పరీక్షలు చేయించాలన్నారు. వ్యవసాయ సబ్సిడీ పరికరాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ ఏవో పవన్‌కుమార్, ఆత్మ పీటీఎం ఉమామహేశ్వరీ, కోవెలకుంట్ల, సంజామల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, అవుకు, కొలిమిగుండ్ల మండలాల వ్యవసాయాధికారులు వెంకటేశ్వర రెడ్డి, కిశోర్‌కుమార్, కళ్యాణ్‌కుమార్, సుధాకర్ రెడ్డి, శ్రీకృష్ణ, సురేష్‌రెడ్డి, ఎంపీఈవోలు రామానంద్, రాముడు, రామకృష్ణ, ప్రసాద్, శ్రావణి, మహారాణి, విజయకుమారి, నవీన, తేజ, నరసింహులుతో పాటు మరో 65 మంది ఎంపీఈవోలు పాల్గొన్నారు.

'విద్యార్థులకు క్రీడలూ అవసరమే'


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న బ్రహ్మానందచారి తదితరులు

బనగానపల్లె రూరల్: విద్యార్థులకు క్రీడలు కూడా అవసరమే అని జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బ్రహ్మానందాచారి అన్నారు. ఆవరణలో మండలంలోని చెర్వుపల్లె ప్రాథమిక ఉన్నత పాఠశాల, ఉర్దూ పాఠశాల ఆవరణలో అంతర్గత ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మానందచారి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. చదువులోనే కాకుండా క్రీడల్లో రాణించాలన్నారు. ఏ రంగంలోఅయినా రాణించాలంటే క్రమశిక్షణ, శ్రమ అవసరమన్నారు. ప్రభుత్వ వ్యాయామ విద్యను ప్రోత్సహించి క్రీడలను ప్రోత్సహించాలని కోరారు. ఉర్దూ పాఠశాల హెచ్‌ఎం అబ్దుల్ రహీం మాట్లాడుతూ తెలుగు భాష దినోత్సవం సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలల్లో నిర్వహించడం హర్షించదగిన విషయమన్నారు. సచిన్,పీవీ సింధులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వీరేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్ సుజాత, ఉపాధ్యాయులు మదార్ బాషా, సుబ్బరాయుడు పాల్గొన్నారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

జోముతో రూ.12లక్షల పంట నష్టం

బేతంచెర్ల: ఖరీఫ్‌లో కంది, కొర్ర, మొక్కజొన్న, మినుము పంటలను ఎం పెండేకల్ రైతులు సాగు చేశారు. భూములు కొండ ప్రాంతం సమీపంలో ఉండడంతో ఇటీవల కురిసిన వర్షాలకు వాటి స్థానంలో వరి పంట సాగు చేస్తున్నట్లు రైతులు వెంకటనాయుడు, రాజు, కంబగిరి ఆచారి, వెంకటేశ్వర్లు, జయన్న, నాయుడు, సర్పంచు వెంకటేశ్వర్లు,పుల్లన్న తెలిపారు. ఖరీఫ్‌లో సాగు చేసిన వివిధ పంటలు చేతికందక సుమారు రూ.12లక్షలు నష్టం వాటిల్లిందని వారు వాపోయారు. కొండ ప్రాంతం కావడంతో పొలాల్లో నీటి నిల్వ ఉండడం వలన వరి సాగు చేసుకుంటున్నామని వారు చెప్పారు.

'మీ ఇంటికి మీ భూమికి వచ్చిన వినతులను పరిష్కరించండి'


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు రామచంద్రారెడ్డి

కోవెలకుంట్ల: మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని తహసీల్దారు రామచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఆయన వీఆర్వోల సమావేశం నిర్వహించారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్‌కార్డు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. బ్యాంకు రుణాలు పొందే రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. వరి పంట ఎకరాకు రూ.200, ఇతర పంటలకు ఎకరాకు రూ.100 ప్రకారం భూమి పన్ను వసూలు చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు హుస్సేన్‌బాషా, ఆర్ఐ బాషా, వీఆర్వోలు రమణయ్య, పుల్లయ్య, వీరభద్రారెడ్డి, రామనాథ్ రెడ్డి, శంకర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి: ఎంఈవో

కొలిమిగుండ్ల: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈవో శ్రీధర్ రావు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని హనుమంతుగుండం, రామకృష్ణాపురం గ్రామాల్లోని ప్రాథమికపాఠశాలలను ఎంఈవో శ్రీధర్‌రావు ఆకస్మిక తనిఖీ చేశారు. హనుమంతుగుండం పాఠశాలలో విద్యార్థులతో పాఠ్య పుస్తకాలు చదివించారు. ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పని చేయాలని, ప్రార్థనాసమయానికి పాఠశాలకు చేరుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో సీఆర్పీలు మద్దిలేటి, రాజేష్ పాల్గొన్నారు.

చౌడేశ్వరీ మాత ఆలయానికి రూ.లక్ష విరాళం


విరాళం అందిస్తున్న దాత

బనగానపల్లె రూరల్: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన నందవరం చౌడేశ్వరీ మాత ఆలయ రాజగోపుర నిర్మాణానికి నంద్యాల పట్టణం మూలసాగరంకు చెందిన పెద్ద వెంకటరెడ్డి కుమారుడు చౌరెడ్డి, విద్యావతి దంపతులు రూ.1,00,116 నందవరం ఆలయ చైర్మన్ పీవీ కుమార్ రెడ్డికి విరాళంగా మంగళవారం అందించారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు లక్ష్మీరెడ్డి, నాగేశ్వర రావు, బోయవెంగన్న పాల్గొన్నారు.

ప్రారంభమైన జాతీయ క్రీడా దినోత్సవం


క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఫైర్‌స్టేషన్ అధికారి నబీసాహెబ్

బనగానపల్లె: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మండల వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మంగళవారం అంతర్ పాఠశాలల కబడ్డీ, వాలీబాల్ పోటీలను బనగానపల్లె ఫైర్ స్టేషన్ అదికారి నబీ సాహెబ్ మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యంగా ఉండగలుగుతామన్నారు. హాకీ క్రీడాకారుడుధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. హెచ్‌ఎం గురుస్వామి, పీడీ వేణుగోపాల్, నాగేశ్వర రెడ్డి, భుజంగరావు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలుర కబడ్డీ పోటీల్లో 5 టీంలు, వాలీబాల్ పోటీల్లో 5 టీంలు, బాలికల వాలీబాల్ పోటీల్లో 4 టీంలు పాల్గొన్నాయి. బాలికల విభాగంలో బనగానపల్లె ఉన్నత పాఠశాల బాలికల జట్టు విన్నర్స్‌గా, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల బాలికలు రన్నర్స్‌గా నిలిచారు. బాలుర విబాగంలో వాలీబాల్ పోటీల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఫైనల్‌కు చేరుకోగా, బాలుర ఉన్నత పాఠశాల, ఏపీ మోడల్ విద్యార్థుల జట్లు సెమీఫైనల్‌కు చేరాయి.

సెప్టెంబర్ 1న మిలినియన్ మార్చ్: శ్రీనివాసులు

బేతంచెర్ల: ప్రభుత్వం సీపీఎస్ వ్యవస్థను రద్దు చేయాలని సెప్టెంబర్ 1న అమరావతిలో జరిగే మిలినియన్ మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధికసంఖ్యలో తరలిరావాలని పీఆర్ టీయూ మండ ల శాఖ అధ్యక్షుడు శ్రీనివాసులు మంగళవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పీఆర్సీ బకాయిలు సమైఖ్యాంధ్ర ఉద్యమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు 33 రోజుల ఈఎల్ఎస్ 398 రూపాయల వేతనంతో పనిచేసిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రీమెంట్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పీఆర్ టీయూ ఉపాధ్యాయులు రాజశేఖర్, నాగేశ్వరయ్య, దానమయ్య, నాగసుబ్బారెడ్డి, ఆర్‌వి రమణ, శ్రీరాములు, శ్రీనివాస ఆచార్యులు పాల్గొన్నారు.

'వనిత కార్డుతో 10 శాతం రాయితీ '


వనిత కార్డును ప్రయాణికుడికి అందచేస్తున్న డిపో మేనేజర్ శశిభూషణ్

కొలిమిగుండ్ల: వనితా కార్డు ద్వారా ఆర్టీసీ బస్సు చార్జీల్లో 10 శాతం రాయితీని ఇస్తున్నట్లు బనగానపల్లె ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం శశిభూషణ్ తెలిపారు. మంగళవారం కొలిమిగుండ్ల ఆర్టీసీ బస్టాండును డిపో మేనేజర్ శశిభూషణ్ పరిశీలించారు. కొరియర్ పాయింట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి రూ.100కు వనిత కార్డులను ఇస్తున్నామన్నారు. డిపో పరిధిలోని కొలిమిగుండ్ల, అవుకు, బనగానపల్లె, బేతంచెర్ల మండలాల్లో వనిత కార్డుల విక్రయాలను ముమ్మరం చేస్తున్నామన్నారు. ఈ వనిత కార్డు ద్వారా 5 మంది కుటుంబసభ్యులు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌బస్సుల్లో 10శాతం రాయితీ చార్జితో ప్రయాణించవచ్చునన్నారు. 2 సంవత్సరాలు కార్డుకు కాలపరిమితి ఉంటుందన్నారు. రూ.1లక్ష ప్రమాద బీమా కల్పిస్తున్నామన్నారు. కిలోమీటరుకు రూ.5.15 పైసలు నష్టాన్ని భరిస్తున్నామని, ఈ నష్టాన్ని ఆర్టీసీ సిబ్బంది, అధికారుల సమిష్టి కృషితో అధిగమిస్తామన్నారు. కొత్తగా బనగానపల్లెకు డిపోకు 2 సూపర్‌లగ్జరీ, 3 ఎక్స్‌ప్రెస్ బస్సులు మంజూరయ్యాయన్నారు. ఇటీవల బనగానపల్లె వయా డోన్ మీదుగా కర్నూలుకు సర్వీసును ప్రారంభించామన్నారు. బనగానపల్లె నుంచి కొలిమిగుండ్ల మీదుగా ఉమ్మాయిపల్లెకి బస్సు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. బనగానపల్లె నుంచి రాత్రి 8.30 గంటలకు తాడిపత్రికి బయల్దేరే సమయాన్ని 9 గంటలకు మారుస్తామని, కొలిమిగుండ్లలో నౌట్ ఉండేట్లుచర్యలు తీసుకుంటామన్నారు. గత 26వ తేదీ నాటికీ ఏఎన్‌ఎల్ పార్సిల్ అగ్రిమెంట్ ముగిసిందని, ఆర్టీసీ ద్వారానే పార్సిల్స్, లగేజీ, కార్గో, కొరియర్ ప్రారంభించామన్నారు. కొలిమిగుండ్లలో పెద్దయ్య అనే వ్యక్తిని ఆర్టీసీ తరుపున ఏజెంట్‌గా నియమించామన్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ఆర్టీసీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కొలిమిగుండ్ల నుంచి కర్నూలుకు ఉదయం పూట బస్సును నడపాలని కల్వటాలకు చెందిన తిమ్మారెడ్డి కోరగా డిపో మేనేజర్ పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కొరియర్ ఏజెంట్ పెద్దయ్య, వెంకటసుబ్బన్న, కండక్టర్ శ్రీనివాసులుపాల్గొన్నారు.

ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ఠ పూజలు

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని నందిపాడు గ్రామంలో మంగళవారం సీతారామ లక్ష్మణ, ఆంజనేయ స్వాముల విగ్రహ ప్రతిష్ఠ పూజలు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని దళితవాడలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహాయంతో మండల సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీతారామ లక్ష్మణ ఆలయాన్ని నిర్మించారు. ఇందులో భాగంగా ప్రతిష్ఠ పూజలు, రుత్విజులు ప్రారంభించారు. గీతామందిర వ్యవస్థాపకులు జయదేవ స్వామి, విశ్వహిందూ పరిషత్ సంఘటనా కార్యదర్శి దొంతా వెంకటేశ్వర్లు, ఆధ్యాత్మిక ప్రసంగాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ధర్మప్రచారక్ శ్రీనివాసులు, కన్వీనర్ సుబ్బయ్య, లక్ష్మయ్యశెట్టి, శేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్‌కు ఘన నివాళి



వెంకటరామ్మూర్తికి నివాళి అర్పిస్తున్న హెచ్‌ఎం కమల్‌తేజారెడ్డి తదితరులు

బనగానపల్లె: నెప్రూ పాఠశాలలో తెలుగుభాష దినోత్సవాన్ని మంగళవారం కరస్పాండెంట్ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డి తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామ్మూర్తి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కమల్‌తేజారెడ్డి, డైరెక్టర్ రవి తేజారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధ్యాన్‌చంద్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

బనగానపల్లె: ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జీవితాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని లక్ష్య సాధన కోసం పట్టుదలతో కృషి చేయాలని కరస్పాండెంట్ హరినాథ్ రెడ్డి సూచించారు. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కమల్‌తేజారెడ్డి, డైరెక్టర్ రవితేజారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

బనగానపల్లె: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం తెలుగు బాషా దినోత్సవాన్ని వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన తెలుగు అధ్యాపకురాలు ప్రమీల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు తెలుగుభాష గొప్పదనాన్ని వివరించారు. గ్రాంథికం నుంచి వ్యవహారిక భాష వచ్చిన తీరును విద్యార్థులకు వివరించారు.న్యాక్ సమన్వయకర్త డాక్టర్ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ గిడుగు వెంకటరామ్మూర్తి పంతులు తెలుగు భాషకు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు నాగార్జున రాజు, గోకారి, వెంకటరెడ్డి, మాధవి పాల్గొన్నారు.

ఘనంగా క్రీడా దినోత్సవం



ధ్యాన్‌చంద్‌కు అర్పిస్తున్న సిస్టర్ అలీసా, సిస్టర్ జయంతి

బనగానపల్లె: పట్టణ శివారులోని ఆక్సీలియం స్కూల్లో హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ జయంతి, కరస్పాండెంట్ సిస్టర్ అలీసా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థిని హరిసాయి సుధ ధ్యాన్‌చంద్ జీవిత విశేషాలను వివరించారు. అలాగే వ్యవహారిక భాషోద్యమ కారుడు గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి సందర్భగా తెలుగుబాషా దినోత్సవం ఘనంగా జరిగింది. తెలుగు ఉపాధ్యాయుడు రమేష్ గిడుగు రామ్మూర్తి జీవిత విశేషాలను వివరించారు. కార్యక్రమంలో సిస్టర్ శోభ,సిస్టర్ సుమతి, వ్యాయామ ఉపాధాయుడు శివప్రసాద్ పాల్గొన్నారు.

సంజామల మండలంలో..

సంజామల: దేశభాషలందూ తెలుగు లెస్స అని నొస్సం జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంగళవారం గిడుగు వెంకట రామ్మూర్తి , హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతిని పాఠశాలలో నిర్వంహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలుగు భాషా గొప్పదనం, దేశ భాషల్లో తెలుగుభాష ప్రాధాన్యం, క్రీడల ప్రాధాన్యతను ఆయన వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు డ్రాయింట్ టీచర్ ఓబులేసు సొంత డబ్బుతో బహుమతి ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పార్వతి, సునీత, లక్ష్మీదేవి, మాధవి, ఉపాధ్యాయులు బాబు, మురళి, వలి, ఖలీల్, కృష్ణయ్య, నాయక్, రామాంజనేయులు, పీఈటీ చిన్నమౌలాలి పాల్గొన్నారు.



సంజామల మండలంలో..

మాతృభాషను మరువద్దు



గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

కోవెలకుంట్ల: మాతృభాషను మరువవద్దని ఆదర్శ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస యాదవ్, గ్రంథాలయాధికారి నరసింహారెడ్డిలు తెలిపారు. మంగళవారం గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి అందరూ పాటు పడాలన్నారు. తెలుగుభాషాభివృద్ధికి గిడుగు రామ్మూర్తి ఎనలేని కృషి చేశారన్నారు.

'లోడింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా'



సమావేశంలో మాట్లాడుతున్న బీఎస్ సంజీవరెడ్డి

బేతంచెర్ల: అయ్యలచెరువు ప్రాంతంలోని లోడింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు బీఎస్ సంజీవరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం టీఎన్‌టీయూసీ లోడింగ్ కార్మికుల కార్యాలయం ప్రథమ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి నాగేశ్వర రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో సంజీవరెడ్డి మాట్లాడారు. ప్రస్తుతం 16 లోడింగ్ గ్రూపులు ఉన్నాయని, మరో 4 కొత్త గ్రూపులు ఏర్పాటు చేసుకొని లోడింగ్‌కు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కార్మికులను కోరారు.

కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆజాం, పోలూరు లోకేశ్వర రెడ్డి, కందగడ్డల మోహన్‌రావు, యోగేంద్రబాబు, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ప్రథమ వార్షికోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ సర్పంచు బీసీ రాజారెడ్డి

బనగానపల్లె: ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కార్యాలయంలో ప్రథమ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాజీ సర్పంచు బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. సంజీవరెడ్డి మాట్లాడుతూ బీసీ రాజారెడ్డి కృషి ఫలితంగా కొత్త పెన్షనర్ల కార్యాలయ భవనాన్ని నిర్మించగలిగామన్నారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పక్కీరారెడ్డి, ఉపాధ్యక్షుడు మానేషా,గోపాల్ రెడ్డి, సభ్యులు మద్దిలేటి,ఇస్మాయిల్, సుధాకర్ రెడ్డి, ఓబుళరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

'ఉపాధి పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వర రావు

బేతంచెర్ల: పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులను వెంటనే చెల్లించకపోతే ఆందోళన ఉధ్రుతం చేస్తామని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వర రావు హెచ్చరించారు. స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో సంఘం డివిజన్ కార్యదర్శి ఈశ్వరయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని, అందులో భాగంగానే ఉపాధి కూలీలకు రాష్ట్రంలో రూ.400 కోట్లు, జిల్లాలో 644 కోట్లు బకాయిలు ఉన్నాయని చెప్పారు. జిల్లాలో జనవరి నుంచి ఇప్పటి వరకు రూ.44 కోట్ల బకాయి ఉందన్నారు. బ్యాంకు అకౌంట్, ఆధార్‌కార్డు, ఉపాధి జాబ్‌కార్డు ఆన్‌లైన్ కాలేదని జిల్లాలో మరో రూ.9 కోట్లు బకాయి ఉందన్నారు. ప్రభుత్వం రూ.197 కూలీ ఇస్తామని ప్రకటించినా డోన్ మండలం హెచ్‌కుంటలో రూ.30 నుంచి రూ.60, బేతంచెర్ల మండలంలోని కొలుములపల్లెలో రుక్మిణమ్మ గ్రూపునకు రూ.30 మాత్రమే కూలీ పడిందన్నారు. ఉపాధి బిల్లుల కోసం 30వ తేదీ నుంచి మండలస్థాయి దీక్షలను జిల్లా వ్యాప్తంగా చేపడతామని చెప్పారు. సమావేశంలో అధ్యక్షుడు ఘన మద్దిలేటి, అంజలి, హైమావతి, లక్ష్మీదేవి, దేవమ్మ పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

డోన్: మండలంలోని పెద్దమల్కాపురం గ్రామానికి చెందిన పెద్దబాబయ్య కుమార్తె దాసరి మౌనిక(14) సోమవారం అదృశ్యమైనట్లు రూరల్ ఎస్ఐ రామసుబ్బయ్య తెలిపారు. మౌనికను గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అదృశ్యం చేసినట్లు బాలిక తండ్రి మంగళవారం ఫిర్యాదు చేశాడన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

డోన్ సినిమాలు

రాజా : జయ జానకినాయక
శ్రీరామ : వివేకం
రాఘవేంద్ర: విఐపీ-2
శ్రీనివాస : ఫిదా

పోలీసు క్వార్టర్స్‌లో సమస్యలు



డోన్‌లోని పోలీసు క్వార్టర్స్, ఆవరణలో మొలిచిన పిచ్చిమొక్కలు

- శిథిలావస్థకు చేరిన భవనాలు
- రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు
- పట్టించుకోని అధికారులు

డోన్(రూరల్): పట్టణంలోని పోలీసు క్వార్టర్స్‌లో సమస్యలు తిష్ఠవేశాయి. స్థానికంగా పనిచేసే పోలీసుల కుటుంబాలు క్వార్టర్స్‌లో నివాసముంటున్నారు. దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ క్వార్టర్స్ లోపలి భాగాలు పెచ్చులూడి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. క్వార్టర్స్ చుట్టూ పిచ్చిమొక్కలు మొలిచాయి. దీంతో విషపురుగులు, పందులు క్వార్టర్స్ లోపలికి వస్తున్నాయి. వర్షం పడితే క్వార్టర్స్ ఆవరణమంతా చిత్తడిగా మారుతోంది. క్వార్టర్స్‌కు వెళ్లే దారి ముళ్లకంపలతో నిండి ఉండటంతో పోలీసు కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయి. పట్టణంలో అద్దె రేట్లు అధికంగా ఉండటంతో పోలీసులు అద్దెలు చెల్లించలేక క్వార్టర్స్‌లోనే ఉంటున్నారు. వర్షం వస్తే పలు గదులు కారుతున్నాయి. వీటికి చిన్నపాటి మరమ్మతులు చేయించుకున్నా ఫలితం లేదు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి పోలీసు క్వార్టర్స్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

పంట నమోదులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: ఏడీ

డోన్(రూరల్): పంట నమోదులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ ఏడీ రాఘవరెడ్డి హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ సమావేశ భవనంలో గ్రామ విస్తరణాధికారుల సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా గ్రామాల పంట నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పంట నమోదు కార్యక్రమానికి సహకరించడం లేదన్న కారణాలు చెప్పవద్దన్నారు. ఈ సమావేశంలో డోన్ వ్యవసాయాధికారి బాలవర్ధిరాజు, ప్యాపిలి, క్రిష్ణగిరి, వెల్దుర్తి మండల వ్యవసాయాధికారులు, విస్తరణాధికారులు పాల్గొన్నారు.

'చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు'

డోన్: బాగా చదువుకోవడం ద్వారానే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని డోన్ రోటరీక్లబ్ అధ్యక్షుడు సత్యసేనారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్సీ వసతి గృహంలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో న్యాయవాది నాగభూషణంరెడ్డి, వినోద్ గార్మెంట్స్ అధినేత సుంకన్నగౌడ్ సౌజన్యంతో విద్యార్థులకు గ్రూప్-2 అడ్మినిస్ట్రేషన్ పుస్తకాలు, మానసిక వికాసానికి సంబంధించిన పుస్తకాలను అందజేశారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు సత్యసేనారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ వ్యవసాపక అధ్యక్షుడు రాజావిజయ్‌కుమార్, క్లబ్ కార్యదర్శి రాజయ్యగౌడ్, ఎన్.ఎల్.మధు, క్రిష్ణకిషోర్, ఎస్.ఎండీ. రఫి, పీవీ.రంగయ్య, ఎస్వీ. సుబ్బయ్య, కె.హరిశ్చంద్రారెడ్డి, శివశంకర్‌రెడ్డి, హాస్టల్ వార్డెన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'మిలీనియం మార్చ్‌ను జయప్రదం చేయండి'

ప్యాపిలి: విజయవాడలో సెప్టెంబరు 1న నిర్వహించే మిలీనియం మార్చ్‌ను జయప్రదం చేయాలని యూటీఎఫ్ నాయకుడు లక్ష్మయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని హుసేనాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఎస్ విధానం వల్ల ఉపాధ్యాయ, ఉద్యోగుల కుటుంబాలు వీధిన పడే అవకాశాలున్నాయన్నారు. ఈ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధకరమన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ మిలీనియం మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఇన్నర్‌వీల్‌క్లబ్ అధ్యక్షురాలు శారదాదేవి

డోన్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని డోన్ ఇన్నర్‌వీల్‌క్లబ్ అధ్యక్షురాలు శారదాదేవి అన్నారు. పట్టణంలోని శాంతి టైప్ ఇన్స్టిట్యూట్‌లో క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొందిన విద్యార్థినులకు మంగళవారం సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. టైప్, కంప్యూటర్ పరిజ్ఞానం తప్పక తెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు రాజాసుజాత, క్లబ్ కార్యదర్శి రజిని, సభ్యులు సుమిత్ర, శైలజ, ఉమా, శాంతిటైప్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకుడు శ్రీరాములు పాల్గొన్నారు.

'పోలీసుల సేవలు భేష్'

డోన్(రూరల్): వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరగడానికి పోలీసుల కృషి ప్రశంసనీయమని జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు ఏఈ. నాగరాజు అన్నారు. మంగళవారం డోన్ పట్టణంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారన్నారు. డోన్ డీఎస్పీ బాబాఫకృద్దీన్ ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాసులు, పట్టణ ఎస్ఐలు శ్రీనివాసులు, జయశేఖర్‌గౌడ్ వినాయక నిమజ్జనాన్ని సమర్థవంతంగా నిర్వహించారన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్యాపిలి: తెలుగుభాష దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని రాచర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. తెలుగు, వ్యాయామ ఉపాధ్యాయులు నాగమద్ది, రవికుమార్, జ్యోతిలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రామ్మూర్తి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మమ్మ, రామాంజనేయులు, రాజ్‌కుమార్, జ్యోతి, సరోజమ్మ, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

'నాయీ బ్రాహ్మణులు ఐక్యతతో ముందుకు సాగాలి'

డోన్(రూరల్): నాయీ బ్రాహ్మణులు ఐకృతతో ముందుకు సాగాలని డోన్ పట్టణ నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కొత్తకోట మురళి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని కేఈ మద్దమ్మ నగర్‌లో నాయీ బ్రాహ్మణుల నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులు హక్కుల సాధన కోసం పోరాడాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు చంద్ర, నాగేష్, మల్లి పాల్గొన్నారు.

ప్రతి స్టేషన్‌లో సౌకర్యాలు కల్పిస్తాం

దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజనల్ రీజనల్ మేనేజర్



రైల్వేస్టేషన్‌ను పరిశీలిస్తున్న డీఆర్ఎం అరుణ్‌కుమార్‌జైన్

వెల్దుర్తి: దక్షిణ మధ్య రైల్వేలోని అన్ని రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజనల్ రీజనల్ మేనేజర్ అరుణ్‌కుమాన్‌జైన్ అన్నారు. మంగళవారం ఆయన వెల్దుర్తి, బోగోలు రైల్వేస్టేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ బోగోలు నుంచి హైదరాబాద్ వరకు స్పెషల్ ట్రైన్ ద్వారా ట్రాక్ సేఫ్ చెకింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఆయా స్టేషన్లల్లో సౌకర్యాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు. వెల్దుర్తి స్టేషన్‌కు సంబంధించిన క్వార్టర్స్‌ను పరిశీలించారు. ఈ క్వార్టర్స్‌లలో అన్ని సౌకర్యాలు కల్పించి వాడులోకి తెస్తామన్నారు. స్టేషన్‌లో తాగుబోతుల ఆగడాలు ఎక్కువగా ఉన్నాయని వెల్దుర్తి స్టేషన్ డీఆర్ఎం దృష్టికి రైల్వే సిబ్బంది తీసుకెళ్లారు. రైల్వే రహదారి ఆక్రమణకు గురైతమ దృష్టికి వచ్చిందని, రహదారి వెడల్పు కోసం కలెక్టర్‌కు లేఖ రాస్తామన్నారు. ఆయన వెంట డివిజనల్ బ్రాంచ్ మేనేజర్లు ప్రసాద్, రాజీవ్‌కుమార్, డీఈఈ రమణ, ఈ వోఎం రాజ్‌కుమార్, ఈసీఎం, ఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ సాంబశివరావు ఉన్నారు.

'మహానీయులను మరువకూడదు'



ధ్యాన్‌చంద్, గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న నాయకులు

డోన్(రూరల్): మహానీయులను యువత మరువకూడదని డోన్ సమగ్ర వినియోగదారుల సంక్షేమ సంస్థ అధ్యక్షుడు రామక్రిష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని జ్యోతిస్టూడియో ఆవరణలో తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి, హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిడుగు రామ్మూరి తెలుగుభాష అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ధ్యాన్‌చంద్ హాకీలో భారతదేశానికి ఎనలేని కీర్తి సంపాదించారని కొనియాడారు. కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షుడు ఏఈ నాగరాజు, ఆర్ఎంపీ రఫి, వీడియో గ్రాఫర్ రఫి, ఉమేష్, హరిష్, జూనియర్ శ్రీను, శ్రీధర్, సాయి, తులసిగౌడ్ పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని క్రిష్ణవేణి, అక్షర పాఠశాలలో కూడా తెలుగుభాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు రామక్రిష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాతృభాషను కాపాడుకుందాం: ప్రిన్సిపాల్

ప్యాపిలి: మాతృ భాషను కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగుభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గిడుగు వెంకటరామ్మూర్తి మాతృభాష అభివృద్ధికి చేసిన కృషిని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులకు వివరించారు. అలాగే స్థానిక సరస్వతి శిశుమందిరంలో కూడా మాతృభాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నవీన్‌పాటి, అధ్యాపకులు నారాయణస్వామి, మీనాక్షి, ఓబులరావు, శంకరయ్య, శ్రీను, రమణ, వెంకటేశ్వర్లు, అంజి, ఓబులేసు, ముస్తాక్, వెంకట్, విజయభాస్కర్‌రెడ్డి, వాసు పాల్గొన్నారు.

ఐదుగురిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

ప్యాపిలి: కులం పేరుతో దూషించినందుకు ఐదుగురిపై మంగళవారం ప్యాపిలి ఎస్ఐ తిమ్మయ్య కేసు నమోదు చేశారు. ప్యాపిలికి చెందిన కమాల్, గఫూర్, మస్తాన్, ఖాదర్‌బాషా, జహంగీర్‌లపై కేసు నమోదు చేశారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ స్థలం విషయంలో సుగాలి శ్రీరాములుకు, ఈ ఐదుగురికి వివాదం జరుగుతోంది. ఇందులో భాగంగా రెండు నెలల క్రితం ఐదుగురు సుగాలి శ్రీరాములును కులం పేరుతో దూషించి, దౌర్జన్యం చేసి స్థలాన్ని ఆక్రమించుకున్నారు. బాధితుడు శ్రీరాములు కర్నూలు ఎస్సీ, ఎస్టీ కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు ఆదేశాల మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రేపు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

డోన్: మున్సిపల్ కౌన్సిల్ సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు చైర్‌పర్సన్ కోట్రికె గాయత్రిదేవి మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి మున్సిపల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు హాజరుకావాలని చైర్‌పర్సన్ కోరారు.

కలిసి పండుగ చేసుకుందాం: ఎమ్మెల్యే

కర్నూలు(కార్పొరేషన్): బక్రీద్ పండుగ, వినాయక నిమజ్జనం ఒకే రోజు వస్తున్నందున ప్రజలందరూ కలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి కోరారు. ఎస్వీ కాంప్లెక్స్‌లోని ఎస్వీ సమావేశ భవనంలో శాంతి కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ, ముస్లిం సోదరులు ఒకరినొకరు గౌరవించుకుంటూ ఐక్యతను చాటి చెప్పాలన్నారు. రెండు సంవత్సరాలుగా పండుగలు ఇలాగే శాంతియుతంగా జరుపుకున్నారని, ఈ ఏడాది కూడా ఐక్యమత్యం చాటాలని సూచించారు. పండగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బక్రీద్, వినాయకనిమజ్జనం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన సలహాలు, సూచనలు తెలపాలని ఎమ్మెల్యే కోరారు. సమావేశంలో జుబేర్ మౌలానా, ఇలియాస్ మౌలానా, సలాం, సోహేల్, షబ్బీర్, అబ్దుల్లా, అబ్దుల్ సలాం, మనేసుక, రషాదిమౌలానా తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేని కలిసిన శాంతి కమిటీ సభ్యులు

'సమస్యలు పరిష్కరించండి'

కర్నూలు(కార్పొరేషన్): ముజఫర్‌నగర్, ఫారూక్ నగర్‌లో సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మించాలని కాలనీకి చెందిన కిరణ్, రామన్న, సుంకన్న, సుశీల, శివమ్మ, సువేద తదితరులు మున్సిపల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఇంటి పన్నులు, కొళాయి పన్నులు, సక్రమంగా చెల్లిస్తున్నప్పటికీ అధికారులు తమ కాలనీలపై వివక్ష చూపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షం కురిసినా మట్టిరోడ్లు బురద గుంతలుగా మారుతున్నాయని, కాలినడకన వెళ్లేందుకూ ఇబ్బంది పడుతున్నామని వివరించారు. మురుగునీరు వీధుల్లో పారుతోందని, దోమలు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పందులు, కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు కమిషనర్‌కు విన్నవించారు. వినతి పత్రం అందజేసిన వారిలో భాగ్యమ్మ, సుదర్శన్, దామోదర్, రామదాసు, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.


ముజఫర్ నగర్‌లో రోడ్ల దుస్థితి

'యాజమాన్యాన్ని అరెస్టు చేయాలి'

కర్నూలు(ఎడ్యుకేషన్): కట్టమంచి రామలింగారెడ్డి స్కూల్‌లో విద్యార్థిని ప్రీతిబాయి హత్యకు కారకులైన పాఠశాల యాజమాన్యాన్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రీతిబాయి న్యాయపోరాట కమిటీ నాయకులు ఆర్.చంద్రప్ప, ఆనంద్, ఓబులేసు డిమాండ్ చేశారు. విద్యాసంస్థ ఎదుట వారు మంగళవారం ధర్నా చేశారు. ప్రీతిబాయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల గుర్తింపు రద్దుచేసి, విద్యార్థి సంఘాల నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని కోరారు. ప్రీతిబాయి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు రాఘవేంద్ర, రవీంద్రనాయక్, శివ, గుండాల్‌నాయక్, రామకృష్ణ, వెంకటేశ్ పాల్గొన్నారు.

'అమరావతిని ప్రజా రాజధాని చేయాలి'

కర్నూలు (కల్చరల్): రాజధాని అమరావతిని ప్రజా రాజధానిగా నిర్మించాలని మాకినేకి బసవ పున్నయ్య (ఎంబీ) విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మురళీకృష్ణ కోరారు. కేకే భవన్‌లో ప్రజాశక్తి బుక్‌హౌస్ ప్రచురించిన 'బాబుగారి ఊహా నగరం' పుస్తక పరిచయ సభను బుక్‌హౌస్ ఇన్‌చార్జి మధు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ల్యాండ్ పూలింగ్ వల్ల రాజధాని రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలుదారులు పడుతున్న ఇబ్బందులను రచయితలు వకుళాభరణం వంశీ, పురేంద్ర ప్రసాద్ వివరించారని అన్నారు. రాజధానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సాయం అందించకపోవడంతో రైతు భూములే పెట్టుబడిగా విదేశీ కంపెనీలకు అప్పగిస్తున్నారని, తద్వారా వచ్చే నిధులతో అమరావతిని నిర్మించాలని చూస్తున్నారని పుస్తకంలో రాశారని అన్నారు. కార్యక్రమంలో ప్రజాశక్తి మేనేజర్ నరసింహ, ప్రజాశక్తి బుక్‌హౌస్ మేనేజర్ సుజాత, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మురళీకృష్ణ

నీడీ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదానం

కర్నూలు(రాజ్‌విహార్): ఆదిత్య నగర్‌లో నీడీ సొసైటీ వారి సహకారంతో ఆదిత్య నగర్ వినాయక ఉత్సవకమిటీ రక్తదాన శిబిరం నిర్వహించింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు అచ్చిరెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేసి బాధితుల ప్రాణాలు కాపాడాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీసెల్ జిల్లా కార్యదర్శి జావిద్, సొసైటీ అధ్యక్షులు సోయబ్, ప్రవీణ్, షబ్బీర్ రక్తదానం చేశారు.


రక్తదానం చేస్తున్న యువకుడు

తాగునీరు ఇవ్వండి: కాటసాని


నీటి సమస్య కమిషనర్‌కు వివరిస్తున్న బీజేపీ నేత కాటసాని

కర్నూలు(కార్పొరేషన్): నగరంలోని రోజావీధి, ప్రకాశ్‌నగర్, దౌలత్ నగర్, కారల్ మార్క్స్ నగర్‌లో మంచినీటి సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని బీజేపీ సీనియర్ నాయకుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి కమిషనర్‌ను కోరారు. కాలనీ మహిళలతో కలిసి ఆయన కమిషనర్ హరినాథ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మునగాలపాడు వద్ద మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మించి సమస్య పరిష్కరించాలని కోరారు. ఎస్‌ఎస్ ట్యాంకు నిర్మాణానికి స్థల సేకరణ చేసినప్పటికీ పనులు చేపట్టలేదన్నారు. 47వ వార్డులో రక్షిత నీటి ట్యాంకు ఏర్పాటు చేయాలని, అమృత్ పథకం కొళాయిలకు సక్రమంగా నీరు విడుదల చేయాలని కాటసాని కోరారు. కార్యక్రమంలో శేషమ్మ, రామస్వామి, సుమలత, తరణి పాల్గొన్నారు.

1 న ఏపీజే ఏసీ అమరావతి మిలీనియం మార్చ్


పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

కర్నూలు(కలెక్టరేట్): విజయవాడలో సెప్టెంబర్ 1న చేపట్టబోతున్న మిలీనియం మార్చ్‌ని విజయవంతం చేయాలని ఏపీజేఏసీ అమరావతి జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్‌బాబు పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని పొదుపుభవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన మిలీనియం మార్చ్‌ను ఉద్యోగ, ఉపాధ్యా, కార్మిక, పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఏపీసిపిఎస్‌ఈఏ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రతి ఉద్యోగి సంఘీభావం తెలపాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొనే ఉద్యోగులు 30వ తేదీ సాయంత్రం లోగా ఏపీసీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడి వద్ద పేరు నమోదు చేయించుకోవాలన్నారు. సమావేశంలో ఏపీజేఏసీ ప్రధాన కార్యదర్శి నాగరమణయ్య, ఏపీజేఏసీ సెక్రటరీలు నాగమణి, కె.వై. కృష్ణ, రాముడు, ఏపీరెవిన్యూ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరికుమార్‌రెడ్డి, డిఆర్‌డిపి రాష్ట్ర అధ్యక్షుడు గిడ్డయ్య, సిపిసిఎస్ కో కన్వీనర్ టి.బుద్ధకవి, మౌళిబాష తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్, జేసీకి ప్రశంసలు

కర్నూలు(కలెక్టరేట్): నంద్యాల ఉప ఎన్నికను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించినందుకు కలెక్టర్ ఎస్.సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌లను జిల్లా అధికారుల సంఘాల నాయకులు విడివిడిగా ప్రశంసించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా అధికారుల సంఘం నాయకులు సుబ్బారెడ్డి, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ భాస్కర్‌రెడ్డి, డ్వామా పీడీ పుల్లారెడ్డి, వ్యవసాయశాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ తదితర శాఖల అధికారులు కలెక్టర్‌ను పుష్పగుచ్ఛంతో అభినందించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో ప్రసన్న వెంకటేష్‌ను పుష్పగుచ్ఛంతో అభినందించారు. అలాగే ఏపీ రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌బాబు ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లను కలిసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు. నంద్యాల ఉప ఎన్నిక శాంతియుత వాతావరణంలో నిర్వహించడంలో జిల్లాలోని ప్రతి ప్రభుత్వ అధికారి సహాయ సహకారాలు మరువలేనివని జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు.

మూడేళ్ల పాలనపై రేపు సభ: సీపీఎం

కర్నూలు(సి.క్యాంప్): మోదీ, బాబు మూడేళ్లపాలనపై సీపీఎం సభ నిర్వహిస్తున్నట్లు సీపీఎం నగర కార్యదర్శి గౌస్‌దేశాయ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం 5 గంటలకు నగరంలోని లలిత కళా సమితిలో సభ ఉంటుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడానికి దేశ వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నగర, పాణ్యం డివిజన్ కమిటీలు సంయుక్తంగా నిర్వహించే సభలో వక్తలుగా సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎం.గఫూర్, జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, పాణ్యం డివిజన్ కార్యదర్శి రామకృష్ణ ప్రసంగిస్తారని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

'1 నుంచి డిపాజిట్ల సేకరణ'

కర్నూలు(న్యూసిటీ): ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు కర్నూలు రీజియన్ పరిధిలోని 66 శాఖలలో సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు డిపాజిట్ల సేకరణ మాసోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు రీజినల్ మేనేజర్ రామ సుబ్బారావు తెలిపారు. భాగ్యనగర్‌లోని ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. బ్యాంక్‌లో 15 రోజుల నుండి 5 సంవత్సరాల వరకు వివిధ పరిమితులతో చేసిన డిపాజిట్లపై 0.25 శాతం నుండి 0.50 శాతం వరకు ఇతర బ్యాంకుల కన్నా అధిక వడ్డీ లభిస్తుందని తెలిపారు. సీనియర్ సిటిజన్లకు సాధారణ వడ్డీతో పాటు అదనంగా 0.60 శాతం వడ్డీ అందజేస్తారన్నారు. సేవింగ్స్ ఖాతాలపై తమ బ్యాంకు 4 శాతం వడ్డీని కొనసాగిస్తుందని తెలిపారు.

కేఈ నివాసంలో నాగ్ పుట్టినరోజు వేడుక


కేక్‌కట్ చేస్తున్న ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి

కర్నూలు(కార్పొరేషన్): హీరో అక్కినేని నాగార్జున 59వ జన్మదిన వేడుకలను కర్నూలులో అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి నివాసంలో మంగళవారం నాగార్జున అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, కేఈ ప్రభాకర్ కట్‌చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్, అక్కినేని అభిమానుల సంఘం రాయలసీమ జోన్ అధ్యక్షుడు అయ్యపురెడ్డి, నగర అధ్యక్షుడు విజయ్, సర్వేశ్వరరావు, సోహెల్, రామసుబ్బయ్య, అల్తాఫ్ పాల్గొన్నారు.

కనీస వేతనాలు ఇవ్వాలి

● డీఆర్ఎంకి ఐఎన్‌టీయూసీ వినతి


మేనేజర్‌ను కలిసిన ఐఎన్‌టీయూసీ నాయకులు

కర్నూలు(రూరల్): కర్నూలు సిటీ రైల్వే స్టేషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు కనీస వేతనాలు ఇవ్వాలని ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకులు వైవీ రమణ, ఎంవీ నారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కర్నూలుకు వచ్చిన డీఆర్ఎం అరుణ్‌కు మార్జెన్, స్టేషన్ మేనేజర్ మగ్బుల్‌హుసేన్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. రైల్వేలో కొంత మంది కాంట్రాక్టర్లు పారిశుధ్య కార్మికులకు చాలీచాలని వేతనాలు ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ, సదుపాయం కల్పించి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అరియర్స్ బకాయిలు తక్షణమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ఎస్‌ను కలిసిన వారిలో రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారు.

'సమష్టి కృషితోనే బాలికలకు చదువు'

కర్నూలు (కల్చరల్): బాలికలకు చదువు కోసం సమష్టిగా కృషి చేయాలని సిల్వర్ జూబ్లీ కళాశాల తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ డి.పార్వతీదేవి అన్నారు. స్థానిక సెయింట్ లూర్ద్స్ పాఠశాలలో 'అమ్మాయిల చదువు కొరకు విద్యార్థులు సామూహిక యత్నం' అనే అంశంపై మంగళవారం చర్చించారు. ఈ సందర్భంగా బాలికా విద్యపై అవగాహన కల్పించేందుకు కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మాయిలను చదువులో ప్రోత్సహించాలని, లింగ వివక్ష లేకుండా పుట్టిన ప్రతి ఆడపిల్లను బతికించుకోవాలని సూచించారు. ఆడపిల్లలను సమాజంలో ఉన్నత విద్యావేత్తలుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కోఆర్డినేటర్ రంగమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.జోజమ్మ, డైరెక్టర్ ఎస్. శ్రీనాథ్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మేరీ షర్మిల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కరపత్రం విడుదల చేస్తున్న ఉపాధ్యాయినులు

విదేశీ శిక్షణతో రగ్బీ అభివృద్ధి

● టీజీ భరత్



రగ్బీ విదేశీ కోచ్‌లతో కలిసి మాట్లాడుతున్న టీజీ భరత్

కర్నూలు(స్పోర్ట్స్): జిల్లాలో రగ్బీ క్రీడను విస్తరించి అభివృద్ధి చేస్తామని గెట్ ఇన్ టూ రగ్బీ విత్ ఫారిన్ కోచెస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ టీజీ భరత్ అన్నారు. మౌర్యాఇన్ ప్రజాదర్బార్‌లో మంగళవారం విలేఖరులతో మాట్లాడారు. రగ్బీపై మంగళవారం నుంచి సెప్టెంబర్ 2 వరకు 5 రోజులపాటు విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు విదేశీ కోచ్‌ల రప్పించామన్నారు. రగ్బీ పట్ల ఆసక్తి, చైతన్యం కల్పించేందుకు విద్యార్థులలో ఉత్సాహం కల్పించేందుకు విదేశీ కోచ్‌లు జేమ్స్ (ఇంగ్లాండ్), ఇయానో ట్రైలర్ (ఆస్ట్రేలియా) దేవ్‌కుక్ బర్న్ (స్కాట్‌లాండ్), అలెన్ హర్పాస్ వేల్స్ దేశం నుంచి కర్నూలు రావడం విశేషం అన్నారు. అలాగే ఇండియన్ రగ్బీ నిపుణులు ఒరిస్సా, తమిళనాడు నుండి 3 కోచ్‌లచే 29న రిడ్జ్ పాఠశాల, 30న సీఆర్ఆర్ స్కూల్, 31న డీఎస్‌ఏ స్టేడియం, 31న నంద్యాల ఎస్‌డీఆర్ పాఠశాల, సెప్టెంబర్ 1, 2న ఇండస్ పాఠశాలలో రగ్బీపై అవగాహన ఉంటుందన్నారు. భారత ఒలింపిక్ సంఘం, భారత క్రీడాప్రాధికార సంస్థ, ఇండియన్ రగ్బీ, ఫుట్‌బాల్ యూనియన్‌తో ఏపీ రగ్బీ సంఘం కర్నూలు కేంద్రంగా రగ్బీ కార్యక్రమాలు కొనసాగిస్తున్నదని తెలిపారు. జిల్లాలో 11 వేల మంది క్రీడాకారులను రగ్బీ అవగాహన కల్పించేందుకు కోచ్‌ల సేవలు వినియోగించుకుంటామని రాష్ట్ర రగ్బీ సంఘం కార్యదర్శి రామాంజనేయులు తెలిపారు. సమావేశంలో జిల్లా రగ్బీ సంఘం అద్యక్షులు సురేంద్ర, విదేశీ కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రీడాదినోత్సవం



ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల



మాంటిస్సోరి పాఠశాలలో..

కర్నూలు(స్పోర్ట్స్): చిత్తారివీధిలోని కేశవరెడ్డి పాఠశాలలో జాతీయ క్రీడాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ భరత్‌రెడ్డి, డీన్ మల్లికార్జుననాయుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ అన్నారు. ఒలింపిక్స్‌లో ఏడు సార్లు బంగారు పతకం హాకీలో సాధించడం వెనుక ధ్యాన్‌చంద్ కృషి ఎనలేనిదని అన్నారు. పాఠశాల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తు అనేక పతకాలు సాధించారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పీఈటీలు అవినాష్, రాజు, సరస్వతి, జుబేర్, ఉపాధ్యాయులు, జిల్లాస్కేటింగ్ సంఘం కార్యదర్శి సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

మాంటిస్సోరి పాఠశాలలో..

విద్యానగర్ బ్రాంచిలో ధ్యాన్‌చంద్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హెచ్‌ఎం స్వర్ణలత హాజరయ్యారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను రెజినాల్డ్ నెమ్మిపాటి లక్ష్మిదేవి సత్కరించారు. కార్యక్రమంలో ఏఓ డా.కే.కృష్ణమోహన్, పీఈటీలు శ్రీనివాసులు, గౌడు తదితరులు పాల్గొన్నారు.

హాకీ సంఘం కార్యదర్శికి సన్మానం



సుధీర్‌ను సత్కరిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

కర్నూలు(స్పోర్ట్స్): జడ్పీహెచ్ పాఠశాల తెర్నేకల్‌లో జాతీయ క్రీడాదినోత్సవ సందర్భంగా జిల్లా హాకీ సంఘం కార్యదర్శి సుదీర్‌కు ఘనంగా సత్కరించారు. హెచ్‌ఎం ఉచ్చీరప్ప ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పూలమాలలు, జ్ఞాపికతో సత్కరించారు. అతిథులు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హేమకుమార్, రాజశేఖర్, రామన్న, పీడీ వెంకటేశ్వర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీ.క్యాంప్ రైతు బజార్

మంగళవారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	26
వంకాయ	30-36
బెండ	12
పచ్చిమిర్చి	16-20
కాకర	14
బీర	16
క్యాలీఫ్లవర్	26
క్యారెట్	60
క్యాబేజీ	24
బీన్స్	56
దొండ	24
ఆలు	20
ఉల్లి	16-20
చౌలేకాయలు	16
సొరకాయ	10
బుడంకాయ	14
దోసకాయ	14
చిక్కుడు	36
బీట్‌రూట్	36
ముల్లంగి	16
సీమవంకాయ	30
మునగ(1)	3
నిమ్మ(1)	2
అల్లం	60
చామ	40
క్యాప్సికం	50
ఎర్రమిర్చి	42

\- కర్నూలు(అగ్రికల్చర్)

ధ్యాన్‌చంద్ చిరస్మరణీయుడు: కలెక్టర్



ధ్యాన్ చంద్ చిత్రపటం వద్ద కలెక్టర్ నివాళి

కర్నూలు(స్పోర్ట్స్): హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. కర్నూలు డీఎస్‌ఏ ఔట్‌డోర్ స్టేడియంలోని బాస్కెట్‌బాల్ ఎరేనాలో నిర్వహించిన జాతీయ క్రీడాదినోత్సవానికి కలెక్టర్ హాజరయ్యారు. జిల్లా క్రీడాకారులు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో ఇండోర్ స్టేడియాలు ఏర్పాటు చేశారని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కరణం మల్లేశ్వరి, పూజారి శైలజ, సింధూ, సైనా నెహ్వాల్ స్ఫూర్తిగా క్రీడలలో రాణించాలని విద్యార్థులకు సూచించారు. స్పెషల్ కలెక్టర్ కే.మల్లికార్జునుడు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడలను వృత్తిగా స్వీకరించాలన్నారు. జిల్లాలో 3 సంవత్సరాల కాలంలో 33 కోట్లతో స్టేడియాలు ఏర్పాటు చేయడం విశేషమని అన్నారు. స్పోర్ట్స్ టాలెంట్ సెర్చ్ (పోర్టర్) క్రీడాకారుల సామర్థ్యం, శిక్షణ సౌకర్యాలు ప్రభుత్వ ప్రతిపాదనలో ఉన్నాయని సెట్కూర్ సీఈఓ సుధాకర్ రెడ్డి అన్నారు. అనంతరం అతిథులు డెఫ్ టెన్నిస్ ఒలింపిక్ విజేత షేక్ జాఫ్రీన్‌తో పాటు జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించిన క్రీడాకారులకు ట్రాక్ షూట్, మెడల్స్, జ్ఞాపికతో సత్కరించారు. జిల్లా అంతర్ పాఠశాలలు క్రీడాపోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. మాంటిస్సోరి విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సెట్కూర్ మేనేజర్ రాజేంద్రన్, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, సాయి హాస్టల్ ఇన్‌చార్జి దేవేందర్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్నాథరెడ్డి, జిల్లా హాకీ సంఘం అద్యక్షులు చాణిక్యరాజు, కార్యదర్శి డి.సుధీర్, డీఎస్‌ఏ కోచ్ భూపతిరావు, క్రీడాసంఘాల ప్రతినిధులు హర్షవర్ధన్, గంగాధర్, రవూఫ్, విజయకుమార్, నాగరత్నమయ్య, పీఈటీలు డీవీ సుబ్బారెడ్డి, ప్రసాద్, ప్రభాకర్, గంగాధర్, కబడ్డీ రాజశేఖర్ పాల్గొన్నారు.

నేడు బస్సుల్లో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సుల్లో		నాన్ ఏ/సీ బస్సుల్లో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	101	38	250	173
బెంగళూరు	35	33	213	207
చెన్నై	0	70	71	33
విజయవాడ	0	0	247	190

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)

మాతృభాషను మరువద్దు

● గిడుగు జయంతి సభల్లో భాషా ప్రేమికుల పిలుపు ● ఘనంగా మాతృభాషా దినోత్సవం


సిల్వర్ జూబ్లీ కళాశాలలో..


శ్రీసాయికృష్ణ డిగ్రీ కళాశాలలో..


శ్రీలక్ష్మి పాఠశాలలో..


శ్రీచైతన్య పాఠశాలలో ఎలమర్తికి సత్కారం

కర్నూలు (కల్చరల్)/ఎడ్యుకేషన్: మాతృభాషను మరువవద్దని, పరాయి భాషను నేర్చుకున్నా అమ్మభాషను మాత్రం విడవద్దని పలువురు భాషావేత్తలు సూచించారు. పాలన, బోధన, ఉపాధి రంగాల్లో తెలుగు భాషకు ప్రాధాన్యం లభించినప్పుడే మాతృభాష మనగలుగుతుందని వారు పేర్కొన్నారు. తెలుగు వాడుక భాషగా అమలుకు కృషి చేసిన గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా మంగళవారం వివిధ విద్యా సంస్థల్లో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గిడుగు, తెలుగు తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేశారు.

● సిల్వర్ జూబ్లీ కళాశాల్లో...
ముఖ్య అతిథిగా తెలుగు భాష వికాస ఉద్యమం సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేఎస్‌ఆర్‌కే శర్మ హాజరయ్యారు. పాలన, బోధన, ఉపాధి రంగాల్లో తెలుగు భాషకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అబ్దుల్ ఖాదర్, తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ విజయ కుమార్, అధ్యాపకురాలు డాక్టర్ పార్వతీదేవి, డాక్టర్ జగన్ తదితరులు తెలుగు భాష మాధుర్యాన్ని, గొప్పదనాన్ని విద్యార్థులకు తెలియజేశారు.

● శ్రీ సాయికృష్ణ డిగ్రీ కళాశాల్లో...
ప్రిన్సిపల్ రోసిరెడ్డి అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య వక్త, ఉస్మానియా కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ అన్వర్ హుసేన్ ప్రాచీన తెలుగుసాహిత్యం, నవలా సాహిత్యంపై మాట్లాడారు. కార్యక్రమంలో అడ్మిన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సీఈఓ కల్యాణ్, వైస్ ప్రిన్సిపల్ జానీబాషా, తెలుగు విభాగాధిపతి లీలావతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

● రవీంద్ర మహిళా ఇంజినీరింగ్ కళాశాల్లో...
ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఆంగ్ల భాషలో నైపుణ్యం సాధించినా, మాతృభాష పట్ల మమకారాన్ని దూరం చేసుకోకూడదని కళాశాల చైర్మన్ జీవీఎం మోహన్‌కుమార్, వైస్ చైర్మన్ జి.వంశీధర్ సూచించారు. ప్రతిభా పోటీల్లో రాణించిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సతీష్‌బాబు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారిణి శ్రీదేవి, ఐఎస్‌టీఈ కన్వీనర్ అహల్య, ప్రోగ్రాం ఆర్గనైజర్ ఎం.అనంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● సెయింట్ జోసెఫ్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో..
ముఖ్య అతిథిగా సాహితీవేత్త, జిల్లా సాహితీ స్రవంతి అధ్యక్షుడు జంధ్యాల రఘుబాబు హాజరై తెలుగు భాష ఔన్నత్యాన్ని వివరించారు. మాతృభాషను చక్కగా నేర్చుకుంటే అన్ని భాషల్లో పట్టు సాధించవచ్చని ప్రిన్సిపల్ ఐశ్వర్య తెలిపారు.

● శ్రీచైతన్య పాఠశాలలో..
ప్రిన్సిపల్ ఐ.రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీచైతన్య విద్యా సంస్థల ఏజీఎం సురేశ్, మధుర కవి ఎలమర్తి రమణయ్య ప్రసంగించారు. గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాష విశిష్టతను చాటేందుకు చేసిన కృషిని విద్యార్థులకు తెలియజేశారు. తెలుగు కవులు నన్నయ్య, తిక్కన, ఎర్రప్రగడ, శ్రీనాథుడు, తెనాలి రామకృష్ణ వేషధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. విద్యార్థులకు పద్య పఠనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

● ఆర్‌సీ రెడ్డి డిగ్రీ కళాశాలలో..
సిల్వర్‌జూబ్లీ కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ విజయకుమార్, తెలుగు పండితుడు లక్ష్మినారాయణ తెలుగు భాష ఆవశ్యకతను తెలియజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పుల్యాల రామచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ పుల్యాల స్రవంతి రెడ్డి, అధ్యాపకులు ప్రతాప్‌రాజు, మనీషా, నాయుడు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

● శ్రీలక్ష్మి పాఠశాలలో
టీటీడీ వాగ్గేయకారిణి గౌరీలాల్ అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించారు. చిట్టిబాబు, రామసుబ్బయ్య వాయిద్య సహకారం అందించారు. జాతీయాలు, సామెతలు, పొడుపుకథలు, పద్యాల పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయిని మాధవీలత, డైరెక్టర్ శివ అనురాగ్, అకడమిక్ అడ్వయిజర్ విష్ణుప్రియ, ప్రిన్సిపల్ నయీమ్ తస్నీమ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● భాష్యం పాఠశాలలో...
విద్యార్థులు తెలుగు కవులు, ప్రముఖుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. తెలుగు భాషను గౌరవించాలని, మాతృ భాషను ధారాళంగా మాట్లాడటం నేర్చుకోవాలని ప్రిన్సిపల్ రాంప్రసాద్ విద్యార్థులకు సూచించారు. పాఠశాల జోనల్ ఇన్‌చార్జి అనిల్‌కుమార్, లిటిల్ ఛాంప్స్ ఇన్‌చార్జి మాధవీ లత, వరలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● ప్రభుత్వ బీఎడ్ కళాశాలలో..
ప్రిన్సిపల్ వసుంధరాదేవి అధ్యక్షతన గిడుగు జయంతి ఘనంగా నిర్వహించారు. విశిష్ట అతిథిగా ఉస్మానియా బీఎడ్ కళాశాల ప్రిన్సిపల్ కరీముల్లా ఖాన్, ముఖ్య అతిథిగా ప్రముఖ కథా రచయిత ఇనాయతుల్లా హాజరయ్యారు. వేమన మొదలు అనేక మంది కవులు తెలుగు భాషకు ఎంతో సేవ చేశారని, గిడుగు రామ్మూర్తి పంతులు వాడుక భాషతో ప్రజలందరికీ భాషను చేరువ చేశారని వివరించారు. ఈ సందర్భంగా అతిథులను ఘనంగా సత్కరించారు. కళాశాల అధ్యాపకులు వి. సురేష్, కె. మద్దులేటి, ఎం. భీమన్న, డి. ప్రభుదాస్, ఎం. రాజమ్మ, ఎస్. ముంతాజ్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

● కేశవరెడ్డి పాఠశాలలో..
విద్యా సంస్థల్లోని అన్ని ప్రాంగణాల్లో తెలుగు భాష దినోత్సవం, గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాతృభాషకు ఎంతో ప్రాధాన్యం ఇవ్వాలని, అన్య భాషలు అభ్యసించినా, తల్లిభాషను దూరం చేసుకోకూడదని పాఠశాలల డైరెక్టర్ ఎన్. భరత్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డీన్ కె. మల్లికార్జున నాయుడు పేర్కొన్నారు. నేటి విద్యా విధానంలో మాతృభాషతోపాటు అన్ని భాషలకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

● సెయింట్ లూర్ధ్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాల్లో...
మాధవీ నగర్‌లోని సెయింట్ లూర్ధ్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాల్లో గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా మాతృభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జోజమ్మ మాతృభాషలోని గొప్పదనాన్ని, విశిష్టతను, గిడుగు రామ్మూర్తి మాతృభాషకు చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్.శ్రీనాథ్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేరి షర్మిల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


భాష్యం పాఠశాల్లో గిడుగు, తెలుగుతల్లి వేషధారణ


కథా రచయిత ఇనాయతుల్లాకు సత్కారం

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

కర్నూలు (కల్చరల్): ప్రతి పౌరునికి చట్టాలపై అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఎంఏ సోమశేఖర్ అన్నారు. బుధవారపేటలోని బాలభారతి హైస్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించాలనే ఉద్దేశంతో లోక్ అదాలత్ ఏర్పాటు చేశారని జడ్జి తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా సివిల్, క్రిమినల్ కేసులు రాజీద్వారా పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా మహిళలు, పిల్లలు, మానసిక వికలాంగులు, విపత్తులకు గురైన వారు, ఎస్సీ, ఎస్టీలు, రూ.లక్ష లోపు వార్షిక ఆదాయం ఉన్న వారికి సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఆదినారాయణ రెడ్డి, రవిరాజు, దేవకి, పారా లీగల్ వలంటీర్లు తాహెర్, శ్యామల, లక్ష్మినారాయణ, చాంద్ బాషా, పాఠశాల హెచ్‌ఎం సీఆర్ షాహెద్ బేగమ్ పాల్గొన్నారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న జడ్జి సోమశేఖర్

కేవీ కాలేజీలో ఫ్రెషర్స్ డే

కర్నూలు(ఎడ్యుకేషన్): డా.కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం డిప్లమా ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిమ్మయ్య మాట్లాడుతూ డిప్లొమా విద్యార్థులకు మంచి ఉద్యోగవాకాశాలు ఉన్నాయన్నారు. కష్టపడి చదివి దేశానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు ప్రతిరోజు కాలేజీకి హాజరై సబ్జెక్టుపై పట్టు సాధించాలని వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్రరెడ్డి సూచించారు. కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ రాధాక్రిష్ణ, ప్రొఫెసర్లు వెంకటరమణ, ప్రశాంత్, పృథ్వీకుమార్ రెడ్డి, భార్గవ్, రవికిరణ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అర్చరీలో బాలభారతి సత్తా

కర్నూలు(స్పోర్ట్స్): డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి విలువిద్య పోటీలో బాలబారతి విద్యార్థులు కావ్యప్రియ ప్రథమ స్థానం (30 మీటర్ల షూటింగ్) లోహిత కృష్ణ ద్వితీయస్థానం, అఫ్రీన్ తృతీయస్థానం, ప్రశాంతి 20 మీటర్లలో తృతీయ స్థానం సాధించారు. పాఠశాల కరస్పాండెంట్ షాహిదాబేగం విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు భీమన్‌నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి నీటి వేట

సుంకేసుల డ్యాంను పరిశీలించిన సీఈ, ఎస్ఈ

కర్నూలు(అగ్రికల్చర్): నగరంలో గణేష్ నిమజ్జనానికి నీటి లభ్యత అవకాశాలపై జలవనరుల శాఖ ఉన్నతాధికారులు వెతుకులాట ప్రారంభించారు. కర్నూలు చీఫ్ ఇంజనీర్ నారాయణరెడ్డి, ఎస్ఈ చంద్రశేఖర్‌రావు సుంకేసుల జలాశయంలో నీటి నిల్వను మంగళవారం పరిశీలించారు. ప్రస్తుతం ఈ జలాశయంలో 0.070 టీఎంసీల నీటి లభ్యత ఉన్నట్లు వారు నిర్ధారించారు. కేసీ కెనాల్‌లో ఇసుక సంచులను కాల్వకు అడ్డంగా ఏర్పాటు చేసి నీరు విడదల చేస్తే నిమజ్జనానికి వీలవుతుందని ఎస్ఈ నారాయణరెడ్డి తెలిపారు. అయితే సుంకేసులకు ఎటువంటి వరద రాకపోవడం, గాజులదిన్నె ప్రాజెక్టులో నీళ్లు కూడా నామమాత్రంగానే ఉండడం వల్ల నగర ప్రజలకు తాగునీటిని అందించే విషయంపై కూడా వీరు చర్చించారు. నిమజ్జనానికి నీటి లోటు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తామని ఎస్ఈ చంద్రశేఖర్‌రావు తెలిపారు. ప్రత్యామ్నాయాలపై బుధవారం కలెక్టర్‌తో చర్చిస్తామని తెలిపారు.

రవీంద్రభారతిలో గ్రాండ్ పేరెంట్స్‌డే

కర్నూలు(న్యూసిటీ): వెంకటరమణ కాలనీలోని రవీంద్రభారతి పాఠశాలలో మంగళవారం గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహించారు. పెద్దలతో ప్రవర్తించాల్సిన తీరును ప్రిన్సిపాల్ సురేఖ చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జు పవన్‌కుమార్,, డీన్ ప్రభాకర్, ఉపాధ్యాయ బృందం, తల్లితండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

కర్నూలు(న్యూసిటీ): నవసామ్రాట్ అక్కినేని నాగార్జున 59వ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పెద్దమార్కెట్ సమీపంలో వినాయక విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి చిన్నారులకు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బంగి శ్రీధర్, పవన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాలు పంపిణీ చేస్తున్న నాగార్జున అభిమానులు

ఘనంగా నాగార్జున జన్మదిన వేడుకలు

కోడుమూరు: సినిమా హీరో నాగార్జున 59వ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్థానిక హర్ష డెవలపర్స్ కార్యాలయంలో మంగళవారం ఎంపీటీసీ రఘునాథరెడ్డి చేత కేక్‌ను కట్ చేయించారు. అనంతరం అభిమానులు స్వీట్లు పంచుకొని వేడుకలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున అభిమానులు రమేష్ నాయుడు, రవిప్రకాష్‌రెడ్డి, డేవిడ్, రాజారమేష్, పాలాక్షిరెడ్డి, ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణేశ్ నిమజ్జనం





గూడూరులో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న యువకులు, సి.బెళగల్, కోడుమూరుల్లో నిమజ్జనానికి తరలుతున్న వినాయక విగ్రహాలు

గూడూరు: గూడూరు మండలంలోని గుడిపాడు గ్రామంలో గణేశ్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంగళవారం వినాయక మండపాల్లో స్వామివారికి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యువకులు డప్పు వాయిద్యాలతో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గుడిపాడు సమీపంలోని నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గూడూరు పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

సి.బెళగల్‌లో..

మండలంలోని పోలకల్ గ్రామంలో మంగళవారం వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించారు. ఐదు రోజుల పాటు వినాయకుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్‌ఐ శ్రీనివాసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

ప్యాలకుర్తిలో..

కోడుమూరు(రూరల్): మండలంలోని ప్యాలకుర్తిలో ఐదు రోజులుగా పూజలందుకుంటున్న వినాయక విగ్రహాలను మంగళవారం నిమజ్జనానికి తరలించారు. శుక్రవారం కొలువైన వినాయక విగ్రహాలకు ప్రతి రోజూ పూజలు నిర్వహించారు. గ్రామంలో దాదాపు 8 చోట్ల భక్తమండళ్లు మంటపాలు ఏర్పాటు చేసి విగ్రహాలను కొలువు ఉంచారు. ఆయా మంటపాల దగ్గర భక్తి వాతావరణం నెలకొనేలా కార్యక్రమాలు రూపొందించారు. మంగళవారం సాయంత్రం గ్రామ వీధుల గుండా విగ్రహాలను వాహనాలపై కొలువుంచి సమీపంలో ఉన్న బండ కుంట దగ్గరకు తరలించి అక్కడి నిమజ్జనం పూర్తి చేశారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విగ్రహాలకు వీడ్కోలు పలికారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

జడ్పీటీసీ బీకే నాగజ్యోతి



మాట్లాడుతున్నజడ్పీటీసీ బీకే నాగజ్యోతి

గూడూరు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని జడ్పీటీసీ సభ్యురాలు బీకే నాగజ్యోతి అన్నారు. మంగళవారం గూడూరు మండలంలోని పెంచికలపాడు గ్రామంలో భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు సందర్భంగా టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యురాలు బీకే నాగజ్యోతి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రజలు నంద్యాల గెలుపును ఇచ్చారన్నారు. అభివృద్ధికే నంద్యాల ఓటర్లు పట్టం కట్టారని అన్నారు. అలాగే కోడుమూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్, కర్నూలు మండలాల్లో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు కృష్ణ, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

‘విద్యార్థిని కుటుంబానికి రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి’



జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న సీపీఐ, ఆర్‌పీఎఫ్ నాయకులు, విద్యార్థులు

ఓర్వకల్లు: విద్యార్థిని మృతికి కారణమైన టిప్పరు డ్రైవరును కఠినంగా శిక్షించి ఆమె కుటుంబానికి రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీపీఐ మండల నాయకుడు రమేష్, ఆర్‌పీఎఫ్ నాయకుడు రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు. ఓర్వకల్లు ఆర్‌సీ ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి శాంతికుమారి రోడ్డు ప్రమాదంలో మంగళవారం మృతిచెందడంతో పోలీసుస్టేషన్ ఎదురుగా రాస్తారోకో నిర్వహించారు. దీంతో రోడ్డుకిరువైపులా ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, గాయాలైన మరో ఏడుగురు విద్యార్థినులకు రూ.10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఓర్వకల్లు రోడ్డుకిరువైపులా సర్వీసు రోడ్లు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ కార్యాలయాల వద్ద బస్‌షెల్టర్లు కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు అరగంట పాటు రాస్తారోకో చేపట్టారు. ఎస్‌ఐ వెంకటేశ్వరరావు ఆందోళనకారులకు సర్దిచెప్పి రాస్తారోకోను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘా ల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

‘మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి’



మొక్కలు నాటుతున్న దృశ్యం

ఓర్వకల్లు: ప్రతి విద్యార్థి మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని బీజేపీ జిల్లా నాయకుడు ప్రభాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల పరిధిలోని మీదివేముల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ కర్నూలు న్యాసిటీ ఆధ్వర్యంలో వనం-మనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు, భోగేశ్వరరెడ్డి హాజరయ్యారు. అనంతరం ప్రాంగణ ప్రాంతంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ఎస్‌ఎఫ్ గాయత్రి అధ్యక్షత వహించారు. పాఠశాల అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. అనంతరం బీజేపీ నాయకుడు ప్రభాకర్‌రెడ్డిని రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పద్మనాభరెడ్డి, జగన్‌మోహనరెడ్డి, సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

గూడూరు: గూడూరు పట్టణంలోని ఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో తెలుగుభాషా దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం కళాశాల ఇన్‌చార్జ్ కాంతారావు అధ్యక్షతన తెలుగుభాషా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. గిడుగు రామమూర్తి పంతులు 153వ జయంతిని పురస్కరించుకొని తెలుగుభాషా దినోత్సవం జరుపుకుంటున్నట్లు వెల్లడించారు. డాక్టర్ ఎం.జయరాజ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కాంతారావు, జయరాజు, పురుషోత్తం, మధు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జయరాజ్

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాల వేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కోడుమూరు(రూరల్): మండలంలోని వర్కూరు జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. హెచ్‌ఎం సౌజన్య జైన్ మాట్లాడుతూ హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయంతిని క్రీడాదినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయిని పర్వీన్, తెలుగు ఉపాధ్యాయిని అజిరా, రేచలమ్మ పాల్గొన్నారు.

సి.బెళగల్‌లో..

సి.బెళగల్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం పాఠశాల పీఈటీ ఉపాధ్యాయుడు ఈరన్న, పీడీ రవికృష్ణ విద్యార్థులకు కబడ్డీ, త్రోబాల్, క్రికెట్, వాలీబాల్ ఆటలను నిర్వహించారు. మండలంలోని ఉన్నత పాఠశాలల్లో క్రీడలను నిర్వహించారు. ఎంఈవో జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లీలావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓర్వకల్లులో..

భారతజాతి గర్వించదగ్గ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ అని ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ఓర్వకల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో ధ్యాన్‌చంద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఫిజికల్ డైరెక్టర్ విజయకుమార్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, ఇమ్మానియేల్, రామకృష్ణారెడ్డి, విశ్వప్రసాద్, చంద్రశేఖర్, రామకృష్ణ, నిర్మల, శారదమ్మ, వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

బడిలోని ఆణిముత్యాలకు ప్రోత్సాహం అందించాలి: ఐజీ



ఐజీని సన్మానిస్తున్న గోరంట్ల మాజీ సర్పంచ్ దుబ్బన్న

కోడుమూరు: గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ బడిలో చదువుతున్న ఆణిముత్యాలకు ప్రోత్సాహం అందించడమే కాకుండా పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలు భాగస్వాములు కావాలని రాయలసీమ ఐజీ ఇక్బాల్ అన్నారు. సేవా కార్యక్రమంలో భాగంగా ఐజీ మండలంలోని గోరంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీసు డిపార్ట్‌మెంటు తరపున బాత్‌రూంలు కట్టించారు. ఈ సందర్భంగా మంగళవారం గోరంట్ల హైస్కూల్‌కు చేరుకొని బాత్‌రూంలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పేద విద్యార్థులకు సాయం చేయడం వలన భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్‌లు కావచ్చని అన్నారు. తమ స్వగ్రామం కోవెలకుంట్ల అని, తన తండ్రి ఉపాధ్యాయుడని తెలిపారు. తాను కర్నూలు జిల్లాలోని నందవరం, నన్నూరు తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నాని తెలిపారు. కరెంటు లేని సమయంలో రాత్రి వేళల్లో వీధి దీపాల కింద చదువుకొన్న పరిస్థితులను గుర్తు చేసుకొన్నారు. గోరంట్ల పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల చదువుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి పేరు తీసుకురావలని అన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు పట్టెక్రిష్ణ ఐజీని పూలమాలతో సత్కరించారు. లద్దగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చుట్టూ ఉన్న మురుగు కాల్వలను శుభ్రం చేయడంతో పాటు కంప చెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అనంతయ్య, కోడుమూరు, గూడూరు ఎస్‌ఐలు మహేష్‌కుమార్, పవన్, ఏఎస్‌ఐ ఎర్రన్న, గోరంట్ల మాజీ సర్పంచు దుబ్బన్న, లద్దగిరి సర్పంచు గంగాధర్‌రెడ్డి ఆయా పాఠశాలల ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

రాయలసీమ ఐజీకి సన్మానం

గోరంట్ల ప్రభుత్వ పాఠశాలకు విచ్చేసిన రాయలసీమ ఐజీ ఇక్బాల్‌ను మాజీ సర్పంచ్ దుబ్బన్న, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా ఆహ్వానించి సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉమా, శిరీష, వినీలా అనే విద్యార్థులు పాడిన వివిధ తెలుగు, ఇంగ్లీషు, హిందీ పాటలకు మెచ్చిన ఐజీ విద్యార్థులను పూల మాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

మరుగుదొడ్ల పరిశీలన

మంత్రాలయం రూరల్: మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో నిర్మించిన మరుగుదొడ్లను మంగళవారం ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి పరిశీలించారు. ముందుగా గ్రామంలో పర్యటించి లబ్ధిదారులు నిర్మించుకున్న మరుగుదొడ్లకు జియో ట్యాగింగ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్థులకు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వేణుగోపాల్, టెక్నికల్ అసిస్టెంటు మోహన్, సర్పంచ్ శ్రీరాముడు, బొచ్చప్ప పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనం



కోసిగి, కౌతాళం, మంత్రాలయంలలో ఊరేగింపు తరలుతున్న గణనాథులు

కౌతాళం: మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం గణేశ్ నిమజ్జన వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని తోవి, బదినెహాల్, కుంటనహాల్, ఉప్పరహాల్, రౌడూరు, గుడికంబాళి గ్రామాల్లో కొలువైన గణపయ్యలను మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ వీధుల గుండా ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం తుంగభద్ర దిగువ కాలువ, నదిలో గణనాథులను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కౌతాళం ఎస్ఐ సుబ్రహ్మణ్యంరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కోసిగి రూరల్‌లో.. మండలంలోని పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వినాయకుడి లడ్డూ కోసం పోటాపోటీగా వేలం పాటలు జరిగాయి. మండలంలోని కామనదొడ్డి గ్రామంలో రౌడూరు వెంకన్న, మల్లేష్ 9.5కిలోల లడ్డూను రూ.50వేలకు సొంతం చేసుకున్నారు. ఉట్టి కొట్టడంలో రూ.19వేలకు వందగళ్లు హనుమంతు దక్కించుకున్నారు. ఆంజినేయ స్వామి దేవాలయం దగ్గర 2.5 కిలోల లడ్డూను మల్లికార్జున రూ.18,500 వేలకు, స్వామి వారి టెంకాయను లక్ష్మయ్య రూ.16,000 వేలకు కైవసం చేసుకున్నారు. మారెప్ప దేవాలయం దగ్గర గౌడప్ప 3.5 కిలోల లడ్డూను రూ.25వేలకు కైవసం చేసుకున్నారు.

మంత్రాలయంలో.. మండలంలో వినాయక నిమజ్జనం మంగళవారం జరిగింది. ఐదురోజులపాటు గణపయ్యలకు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. తుంగభద్ర నది వరకు వినాయక విగ్రహాలను తీసుకొచ్చి నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ రాము, ఎస్ఐ శ్రీనివాసనాయక్ బందోబస్తు నిర్వహించారు.

ఘనంగా జాతీయ తెలుగు భాషా దినోత్సవం



గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

కౌతాళం: మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం జాతీయ తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ప్రతిభ హైస్కూల్‌లో తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి 154వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కరస్పాడెంట్ దూద్‌బాషా మాట్లాడుతూ తెలుగుభాషా అభివృద్ధికి గిడుగు రామ్మూర్తి ఎంతగానో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రాలయంలో : తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం మంత్రాలయంలోని పరిమళ పాఠశాల, రాంపురంలోని ఎంపీపీఎస్ పాఠ శాలలో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రతి ఒక్కరూ తెలుగు భాషపై నైపుణ్యం కలిగి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అంద జేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రావు, భాస్కర్‌బావు, హసీనాబీ, బసవన్న గౌడు, పీఈటీ వెంకటేశ్వరు, ప్రకాశం పాల్గొన్నారు.

అర్హులందరికీ పక్కా గృహాలు: ఎంపీడీవో

పెద్దకడబూరు: అర్హులందరికీ పక్కా గృహాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో పద్మజ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 2015-16 సంవత్సరంలో చేపట్టిన ప్రజా సాధికారిక సర్వేలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద మండలంలో మొత్తం 5,899 మంది అర్హులను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. 2017 సంవత్సరానికి సంబంధించి ఈ నెల 31వ తేదీ నుం చి సెప్టెంబరు 10లోగా తహసీల్దారు, ఎంపీడీవోలు రెండు బృందాలుగా ఏర్పడి అర్హులా, అనర్హులా అన్న అంశాలపై గ్రామాల్లో సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వేణుగోపాల్, సీనియర్ అసిస్టెంటు మురళీ మోహన్‌రావు, వర్క్ ఇన్‌స్పెక్టరు అరుణ కుమారి పాల్గొన్నారు.

'విద్యార్థులు మంచి మార్గంలో నడవాలి'

ఎమ్మిగనూరు టౌన్: విద్యార్థులు మంచి మార్గంలో నడవాలని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సైకాలజిస్టు క్రియేటర్ కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎస్ఎంఎల్ డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీఎస్ కుమార్, ఎన్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చంద్రమోహన్, సీనియర్ ఆధ్యాపకులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వార్డు సభ్యుడి మృతి

మంత్రాలయం రూరల్: గుండెపోటుతో వార్డు సభ్యుడు బోయ హనుమంతు(56) మృతి చెందిన సంఘటన మండలంలోని మాధవరం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాలివి.. హనుమంతుకు గుండె నొప్పి రావడంతో చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లేలోపే మృతిచెందాడు. ఈయన మృతికి మాజీ ఎంపీపీ రామిరెడ్డి, సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, రామకృష్ణా రెడ్డి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

కోసిగి రూరల్: మండలంలోని పల్లెపాడు గ్రామంలోని ప్రాథమికోన్నత గ్రామంలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రాగవేణి, పరుశురామ్‌లకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహబూబ్ బాషా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో ఆంజినేయులు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పావని, లావణ్య, భాస్కర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇరువర్గాల మధ్య తోపులాట

కోసిగి రూరల్: మండల కేంద్రమైన కోసిగిలో గణేష్ నిమజ్జనం సందర్భంగా వైసీపీ, టీడీపీ వర్గీయుల మధ్య తోపులాట జరిగింది. వైఎస్సార్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని వైసీపీ వర్గీయులు నిమజ్జనం కోసం తరలించారు. వారు సర్పంచ్ ఇంటి ముందు వెళ్తు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి పెద్ద శబ్దం చేస్తూ స్థానికులను ఇబ్బందులకు గురి చేశారు. దీంతో స్థానికులు, టీడీపీ వర్గీయులు ముందుకు వెళ్లాలని చెప్పారు. ఈ సందర్భంగా ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకొని తోపులాట జరిగింది.

'ఎల్లెల్సీకి నీరిచ్చి రైతులను ఆదుకోవాలి'



కౌతాళంలో పాదయాత్ర చేస్తున్న సీపీఎం నాయకులు

కౌతాళం: తుంగభద్ర దిగువ కాలువ(ఎల్లెల్సీ)కు పాలకులు నీరిచ్చి రైతులను ఆదుకోవాలని సీపీఎం డివిజన్ నాయకుడు మల్లయ్య, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రామన్న కోరారు. మంగళవారం కౌతాళం నుంచి సీపీఎం నాయకులు ప్రజా సమస్యలపై పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. మండలంలోని మేళిగనూరు వద్ద తుంగభద్ర నదిపై రిజర్వాయర్‌ను నిర్మిస్తే నదితీర గ్రామాల్లో దాదాపు లక్ష ఎకరాలకు సాగునీరు అందడంతోపాటు 60 గ్రామాలకు తాగునీటి సమస్య తీరుతుందన్నారు. గురురాఘవేంద్ర ప్రాజెక్టుతో సహా జిల్లాలోని ఎత్తిపోతల పథకాలను సంవత్సరంలోగా పూర్తి చేయాలని, ఉపాధి కూలీలకు 300 రోజులు పని కల్పించాలని, నిరుద్యోగ భృతిని రూ.2 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మండలంలోని కౌతాళం, ఎరిగేరి, బదినెహాల్, కుంటనహాల్, ఉప్పరహాల్, రౌడూరు గ్రామాల్లో సీపీఐ నాయకులు పర్యటించారు. కార్యక్రమంలో నాయకులు వీరేష్, వెంకటేశులు, మూకన్న, రాముడు, ఆళ్లయ్య, నాగప్ప పాల్గొన్నారు.

మంత్రాలయంలో తెలంగాణ రాష్ట్ర హోం సెక్రటరీ



స్వామి దర్శనార్థం వచ్చిన అనితా రాజేంద్రన్

మంత్రాలయం: రాఘవేంద్ర స్వామి దర్శనార్థం తెలంగాణ హోం సెక్రటరీ అనితా రాజేంద్రన్ మంగళవారం కుటుంబ సమేతంగా మంత్రాలయానికి వచ్చారు. వీరికి మఠం అధికారులు ఆలయ సంప్రదాయాలతో స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ దేవిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వీరికి మఠం పీఠాధిపతి సుభుదేంద్ర తీర్థులు స్వామి వారి మెమెంటో, పట్టుచీర, ఫలపుష్ప మంత్రాక్షింతలు ఇచ్చి ఆశీర్వాందించారు. ఆమె తహసీల్దారు వసుంధర, ఆర్ఐ సరస్వతి, వీఆర్వో జనార్దన్‌రావు ఉన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

మంత్రాలయం రూరల్: ఉద్యోగుల పదవీ విరమణ సర్వ సాధారణమని వైసీపీ రాష్ట్ర యూత్ నాయకులు వై. ప్రదీప్‌రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రాలయంలోని భూరమణ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రాలయం మండలంలోని బూదూరు గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. సుదర్శనం పాఠశాలకు ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. అనంతరం మండల విద్యాధికారి ఈరన్న ఆయనను సన్మానించారు. అలాగే తోటి ప్రధానోపాధ్యాయులను కూడా సన్మానించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకుడు భీమిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

కోసిగి రూరల్: మండలంలోని కోల్‌మన్‌పేట గ్రామంలో భూసంరక్షణ, నీటి సంరక్షణ వినియోగంపై రైతులకు ఏవో స్మృతి లావణ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలాల్లో నీటి కుంటలు, ఫారం పాండ్స్‌లు తవ్వించుకోవాలన్నారు. నీటి కుంటల ద్వారా పంటల పండించి మంచి దిగుబడి పొందాలన్నారు. దుద్ది, కోల్‌మన్‌పేట గ్రామాలకు భూ సంరక్షణ తరపున రూ.25లక్షలు మంజూరైనన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రామమద్దయ్య, రామాంజనేయ రెడ్డి, జానకి, సర్పంచ్ రామలింగమ్మ పాల్గొన్నారు.

'అక్షరాస్యతలో వెనుకబడిన మండలాలను ఆదుకోవాలి'

కోసిగి రూరల్: కోసిగి మండలం రాష్ట్రంలోనే అక్షరాస్యతలో వెనుకబడి ఉందని రాష్ట్ర విజ్ఞాన కేంద్రాల కన్వీనర్ మురళీకృష్ణ అన్నారు. రాష్ట్రంలో వెనుకబడ్డ కోసిగి మండలాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కోసిగిలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్, పలు పాఠశాలలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం మండలంలోని విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులతో చర్చించారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, సీఐటీయూ, యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

అంధత్వంపై అవగాహన అవసరం

ఎమ్మిగనూరు టౌన్: అంధత్వంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కంటి వైద్య నిపుణుడు ముర్తుబాషా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో 32వ నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహించారు. డాక్టర్ మాధవి, మౌనిక, మురళి తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రధానోపాధ్యాయుల సమావేశం

ఎమ్మిగనూరు పట్టణంలోని వైష్ణవి డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంఈవో నాగభూషణం మంగళవారం తెలిపారు.

చెత్త సేకరణ కేంద్రానికి స్థలం ఇవ్వొద్దని వినతి

నందికొట్కూరు రూరల్: కొణిదేల గ్రామంలో శ్మశాన వాటిక సమీపంలో చెత్తసేకరణ కేంద్రానికి స్థలాన్ని కేటాయించవద్దని బీసీ కాలనీ ప్రజలు మంగళవారం రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణాల కోసం ప్రభుత్వం స్థలాన్ని కేటాయించి అక్కడ ఇళ్లను నిర్మిస్తున్నారని కాలనీవాసులు తెలిపారు. చెత్త సేకరణ కేంద్రం నిర్మిస్తే దుర్వాసన వస్తుందని పేర్కొన్నారు. మరో ప్రాంతంలో నిర్మించాలని సీపీఎం నాయకుడు రాజు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు లక్ష్మీనారాయణ, మద్దిలేటి, ఎర్రన్న, రాముడు పాల్గొన్నారు.

ఏకదంతుడికి వీడ్కోలు


నిమజ్జనానికి తరలుతున్న వినాయక విగ్రహాలు

వేషధారణలు, నృత్య ప్రదర్శనలతో సాగిన ఊరేగింపు

ముచ్చుమర్రి పుష్కరఘాట్, ఎస్ఆర్ఎంసీ కాలువలో విగ్రహాల నిమజ్జనం

నందికొట్కూరు రూరల్: పట్టణంలో గణేశ్ నిమజ్జన యాత్ర భక్తుల కోలాహలం మధ్య మంగళవారం నిర్వహించారు. ఐదు రోజులపాటు పూజలు అందుకున్న ఏకదంతుడికి నిమజ్జన శోభయాత్ర మధ్యాహ్నం ప్రారంభమై రాత్రి 7గంటల వరకు సాగింది. గణేశ్ విగ్రహాలను ముచ్చుమర్రి పుష్కరఘాట్, ఎర్రగూడూరు వద్ద ఎస్ఆర్ఎంసీ కాలువకు ఊరేగింపుగా తరలించారు. ఉత్సవ కమిటీ సభ్యులు కాషాయ జెండాలు, టోపీలు పెట్టుకుని మోటార్ బైక్ ర్యాలీలో గణపతి బొప్ప మోరియా అంటూ నినాదాలతో మిన్నంటిపోయింది. పట్టణంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు ట్రాక్టర్లలో విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఉదయం విగ్రహాలకు పూజలు చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా లడ్డూలను వేలం పాటలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపులో వివిధ రూపాల్లో వేషాలు ధరించి నృత్య ప్రదర్శనలు చేశారు. పట్టణంలోని విగ్రహాలు అన్ని సాయంత్రం 4గంటలకు పటేల్ సెంటర్‌కు చేరుకున్నాయి. ఊరేగింపు వేడుకలను మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి మిద్దెలపైకి ఎక్కి తిలకించారు. నీలిషికారీలు ఊరేగింపులో కోలాటాలు, చెక్కభజన, గ్రూపు డ్యాన్స్‌లు, అందరినీ ఆకర్షించాయి. వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా వరుస క్రమంలో విగ్రహాలను తరలించారు. ఒక్కొక్క విగ్రహం వద్ద ఇద్దరు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. నందికొట్కూరు సీఐ వెంకటరమణ పర్యవేక్షణలో ఎస్ఐలు లక్ష్మీనారాయణ, బాలనరసింహులు, అశోక్, సుబ్రహ్మణ్యం బందోబస్తు నిర్వహించారు.

పటేల్‌సెంటర్‌లో ఉత్సవ కమిటీ వేదిక

పట్టణంలో నిమజ్జనం సందర్భంగా గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పటేల్ సెంటర్‌లో వేదికను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కేవీఎల్ఎన్‌రెడ్డి, చైర్‌పర్సన్ సుబ్బమ్మ, ఉత్సవ కమిటీ ప్రతినిధులు అల్వాల బాలయ్య, శ్రీకాంత్, శ్రీకాంత్‌గౌడు, సాయిరాం విద్యా సంస్థల అధినేత సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మంచినీటి ప్యాకెట్లు అందించిన మున్సిపల్ అధికారులు

గణేశ్ నిమజ్జనం సందర్భంగా మున్సిపల్ అధికారులు భక్తులకు మంచినీటి ప్యాకెట్లను అందజేశారు. పటేల్ సెంటర్‌లో మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేసి భక్తులకు అందించారు.

జూపాడుబంగ్లాలో..

మండలంలో నిమజ్జన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జూపాడుబంగ్లా, తూడిచెర్ల, 80బన్నూరు గ్రామాల్లో నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు నిర్వహించారు. యువకులు రంగులు చల్లుకుని నృత్యాలు చేశారు. తూడిచెర్ల వినాయకుడి విగ్రహాన్ని ఎస్ఆర్‌బీసీ కాలువలో నిమజ్జనం చేశారు. జూపాడు బంగ్లా, 80బన్నూరు విగ్రహాలను కాకిలేరు వాగులో నిమజ్జనం చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



కోట వీధిలో వినాయక విగ్రహ ఊరేగింపులో పాల్గొన్న ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు,


జూపాడుబంగ్లాలో గణేశ్ నిమజ్జనం సంబరాలు జరుపుకుంటున్న యువకులు

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ వెంకటరమణ

నందికొట్కూరు టౌన్: తెలుగులోనే మాట్లాడాలి, తెలుగులోనే రాయాలి, తెలుగు భాషలో ఉన్న కమ్మదనం ఏ ఇతర భాషలో ఉండదని నందికొట్కూరు సీఐ వెంకటరమణ అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిడుగు వెంకటరామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఇటీవల ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు తెలుగు భాషలో గొప్పదనాన్ని విజయవాడలో తెలిపారన్నారు. ప్రభుత్వం పరిపాలన విభాగంలో తెలుగు భాషను అభివృద్ధి చేయాలన్నారు. తెలుగు భాషలోనే రికార్డులను రాసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారని గుర్తు చేశారు. తెలుగు భాష మాతృభాష కాబట్టి తెలుగు పదాల్లో ఉన్న కమ్మదనాన్ని ఈతరం పిల్లలకు తెలియజేయాలన్నారు. సాధ్యమైనంత వరకు తెలుగు మీడియం చదువులను చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాబ్‌పాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

సాయిరాం కళాశాలలో..

తెలుగు భాషా దినోత్సవాన్ని సాయిరాం డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాయిరాం విద్యా సంస్థల అధినేత సుధాకర్‌రెడ్డి హాజరయ్యారు. గిడిగు వెంకటరామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని, విద్యార్థులు మాతృభాషపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాయిరాం కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవనంది పాఠశాలలో..

తెలుగు భాషా దినోత్సవాన్ని నవనంది పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు తెలుగు సంస్కృతిని ఉట్టి పడే విధంగా దుస్తులు వేయించి తెలుగు భాష ప్రాముఖ్యతను కరస్పాండెంట్ శ్రీధర్, తెలుగు పండితులు ఓబులేసు తెలియజేశారు. విద్యార్థులు ఇంగ్లీష్‌తోపాటు మాతృభాషపై పట్టు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం


ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

నందికొట్కూరు టౌన్: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని నవనంది ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో హాకీ క్రీడా మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు శ్రీధర్ మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ పండుగలా జరుపుకోవాలన్నారు. ధ్యాన్‌చంద్ 16వ ఏటనే మిలిటరీలో చేరి క్రీడల్లో రాణించారన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు క్రీడా దినోత్సవాన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించాలని కోరారు. క్రీడలతో కలిగే ఉపయోగాలను రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శంకర్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవనంది పాఠశాల ఉపాధ్యాయులు నరసప్ప, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపు అభివృద్ధికి దోహదం: భరద్వాజశర్మ

బండిఆత్మకూరు: నంద్యాల ఉప ఎన్నికలో తెలుగు దేశం పార్టీ గెలుపు అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని శ్రీశైలం ట్రస్టు బోర్డు మాజీ సభ్యుడు చిట్టిబొట్ల భరద్వాజ శర్మ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎవరూ ఊహించని రీతిలో నంద్యాలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27,466 ఓట్లతో అఖండ మెజార్టీ సాధించడం టీడీపీ ఘనతేనని అన్నారు. ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి నంద్యాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

కిలో మిరపకాయలు రూ.10

పాణ్యం: గోరుకల్లు గ్రామానికి చెందిన నారాయణ తన పొలంలో పండిన మిర్చిని కిలో రూ. 10 ప్రకారం విక్రయించడంతో వినియోగదారులు విశేషంగా కొనుగోలు చేశారు. ఇటీవల మిరపకాయ ధరలు విపరీతంగా పెరగడంతో కొనుగోలు పడిపోయింది. ప్రస్తుతం మార్కెట్‌లో రూ.30 నుంచి రూ.40 వరకు ధర పలుకుతుండగా మంగళవారం గోరుకల్లు గ్రామానికి చెందిన రైతు నారాయణ తన పంట భూమిలో పండించిన మిరప కాయలను ట్రాక్టర్లో తీసుకొచ్చి పాణ్యంలో కిలో రూ.10 కి అమ్మడంతో ప్రజలు తండోపతండాలుగా వచ్చి కొనుగోలు చేశారు. తెచ్చిన అరగంట లోపే ట్రాక్టర్ మిరపకాయలు అమ్ముడుకావడం విశేషం. మార్కెట్‌కు వెళ్లడం, అక్కడి దళారులు చెప్పిన ధరకు విక్రయించే బదులు నేరుగా ప్రజలకే విక్రయిస్తే మంచిదన్న నిర్ణయంతో ఈ అమ్మకాలు చేపట్టినట్లు రైతు నారాయణ తెలిపారు.

'విద్యతో పాటు క్రీడలూ అవసరం'


విద్యార్థులకు మెడల్స్ పంపిణీ చేస్తున్న షేక్షావలిరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని గురురాజ పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక గురురాజ పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. హాకీ మాంత్రికుడు భారతరత్న మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి షేక్షావలిరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వివిధ క్రీడల్లో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన గురురాజ పాఠశాల విద్యార్థులకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మైక్యూర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

పాణ్యం: మండలంలోని కొణిదేడులో మంగళవారం కర్నూలుకు చెందిన మైక్యూర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 80 మందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సెప్టెంబర్ 5వ తేదీ టీచర్స్‌డే సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులకు, సిబ్బందికి, కుటుంబ సభ్యులకు 10వ తేదీ వరకు అన్ని వ్యాధులకు నిర్ధారణ పరీక్షలు 50 శాతం రాయితీతో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డీజీఎం డాక్టర్ శ్రీకాంత్, సిబ్బంది రవిబాబు, రమణారెడ్డి పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో ఆహార పొట్లాల పంపిణీ

నంద్యాల (ఎడ్యుకేషన్): ప్రముఖ సినీ నటుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జనసేనా సేవాదళ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం రైల్వే స్టేషన్, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో నిరాదరణకు గురైన పేదలకు ఆహార పొట్లాలు, వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. రాముడు, జగదీష్, రవి తిరుపం, రమేష్, రసూల్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆహార ప్యాకెట్లను అందజేస్తున్న జనసేన కార్యకర్తలు

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలిగా రాజేశ్వరమ్మ

నంద్యాల (ఎడ్యుకేషన్): రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలిగా నంద్యాలకు చెందిన స్టార్ సొసైటీ అధ్యక్షురాలు ఎరుకల రాజేశ్వరమ్మ ఎంపికయ్యారు. ఆగస్టు నెల 3వ తేదీన అమరావతి సచివాలయంలోని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ స్పెషల్ కమిషన్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియను నిర్వహించటం జరిగింది. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 55 మంది అభ్యర్థులు పాల్గొన్నట్లు ఎరుకల రాజేశ్వరమ్మ తెలిపారు. కాగా సోమవారం రాత్రి సచివాలయంలో తనను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలిగా ఎంపిక చేశారని రాజేశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వరమ్మ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం, వీధి బాలలు, ఇంటి నుంచి పారిపోయిన పిల్లలు, అనాథ పిల్లల సంరక్షణ కోసం తాను చేసిన సేవలను గుర్తించి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సునీత ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం మరిన్ని సేవలు అందిస్తానని రాజేశ్వరమ్మ పేర్కొన్నారు.


బాధ్యతలు చేపడుతున్న రాజేశ్వరమ్మ
(ఇన్‌సెట్‌లో) రాజేశ్వరమ్మ

వర్షంతో రోడ్డుపై మురుగు నీరు



సంజీవనగర్ గేటు రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీరు

నంద్యాల టౌన్: పట్టణంలో వర్షం కురవడంతో మురుగునీరు రోడ్లపైనే ప్రవహించింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పట్టణంలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉండటంతో చిన్నపాటి వర్షానికే రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తోంది. పట్టణంలోని ప్రధాన కేంద్రమైన సంజీవనగర్ గేటు, శ్రీనివాససెంటర్, కల్పనా సెంటర్, బాలాజీ కాంప్లెక్స్ సర్కిల్‌లో మురుగునీరు రోడ్లపై ప్రవహించింది. మురుగు కాలువలు చిన్నగా ఉండటంతో పాటు శిథిలావస్థలో ఉండటం, నీరు వెళ్లడానికి మార్గం లేకపోవడంతో వరద నీటితో మురుగు నీరు కలిసి రోడ్లపై ప్రవహిస్తోంది. లోతట్టు ప్రాంతాల్లో మురుగునీరు నివాస గృహాల్లోకి వెళ్తుండటంతో బాధితులు ఇబ్బంది పడుతున్నారు. మురుగునీరు దుర్వాసన వెదజల్లడం, చెత్తా చెదారం రోడ్లపై నిల్వ ఉండటంతో ఇబ్బందిగా మారింది.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



గురురాజలో గిడుగు జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాలలోని గురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం తెలుగుభాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అమ్మభాష గొప్పతనంపై కవితా రచనా పోటీలను నిర్వహించారు. చిన్నారులు శతక పద్యాలు, కవితాగానంలో ఆలపించారు. పాఠశాల తెలుగు పండితులు వీరయ్య తెలుగుభాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

చైతన్య విద్యాసంస్థల్లో

పట్టణంలోని చామకాల్వ సెంటర్ సమీపంలోని చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ బ్రాంచి -4లో, స్థానిక రైతు బజార్ సమీపంలోని చైతన్య పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ రామునాథరెడ్డి, మనోరమలు గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యాసంస్థల ఏజీఎం సురేష్, సహాయ ఏజీఎం ప్రశాంత్‌కుమార్, ఏవోలు బాలు, చంద్రమౌళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నంది అకాడమీలో..

స్థానిక కాంతినగర్‌లోని నంది ఇంటర్నేషనల్ స్కూల్‌లో తెలుగుభాషా దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నంది అకాడమీ ఇన్‌చార్జి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆంగ్లం చదివితేనే గుర్తింపు అనే అపోహ తెలుగును క్షీణింప చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుభాషను, సంస్కృతిని, ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో షేకావత్, కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

నంద్యాల టౌన్: నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ దేశం సులోచన తెలిపారు. ఈ సమావేశంలో 14వ ఆర్థిక సంఘం నిధులు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధుల కింద టెండర్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొనాలని కోరారు.

అభిరుచి మధు ఇంటి వద్ద కారు ధ్వంసం

నంద్యాల (నూనెపల్లె): టీడీపీ నేత అభిరుచి మధు ఇంటి వద్ద సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు కారు అద్దాలు ధ్వంసం చేశారు. ఇటీవలే టీడీపీ నేత అభిరుచి మధుపై వైసీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి హత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. శిల్పాపై, ఆయన అనుచరులపై కేసు కూడా నమోదు అయింది. ఈ నేపథ్యంలో సోమవారం అర్ధరాత్రి అభిరుచి మధు ఇంటి వద్ద కరిముల్లాకు చెందిన ఏపీ 10 ఏకే 123 కారును గుర్తు తెలియని వ్యక్తులు అద్దాలు పగులగొట్టి వెళ్లిపోయారు. ఈ మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గణపతి లడ్డు రూ.లక్ష

తుగ్గలి: వినాయక చవితి పురస్కరించుకుని గణపతిని 5 రోజుల పాటు మండపాల్లో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. పగిడిరాయి గణపతి లడ్డు నియోజకవర్గంలోనే అత్యధిక ధర రూ. 1,03,000 పలికింది. మంగళవారం సాయంత్రం పగిడిరాయిలో గణేశ్ నిమజ్జనం సందర్భంగా భక్తులు స్వామివారి లడ్డును వేలం వేశారు. గ్రామానికి చెందిన ప్రభాకర్ రూ. 1,03,000లకు వేలంపాటపాడి లడ్డు దక్కించుకున్నాడు. అలాగే గ్రామంలో ఉన్న మరో 3 వినాయక మండపాల వద్ద వేసిన లడ్డు వేలం పాటలో రామాంజినయ్య, ఉప సర్పంచ్ పెద్ద సాలప్ప రూ.43వేలు, లక్ష్మీనారాయణ, చిన్న సాలప్ప రూ.15వేలు, రూ.35వేలు వేలం పాడి లడ్డులు దక్కించుకున్నారు.

'కార్పొరేట్ సంస్థలకు మంచి రోజులివి'

పత్తికొండ టౌన్: బీజేపీని గెలిపిస్తే అచ్చేదిన్ (మంచిరోజులు) వస్తాయని గత ఎన్నికల్లో మోదీ చెప్పారని, తీరా అధికారంలో వచ్చాక బడా కార్పొరేట్ సంస్థలకు అచ్చేదిన్ వచ్చిందని, రైతులకు మాత్రం చచ్చేదిన్(ఆత్మహత్యలు) వచ్చాయని సీపీఎం రాష్ట్ర నాయకుడు ఓబులు అన్నారు. రైతాంగ సంక్షోభంపై దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా మంగళవారం పత్తికొండలో సీపీఎం ఆధ్వర్యంలో కరువు పరిస్థితులను అధ్యాయనం చేసేందుకు చేపట్టిన జీపుజాతాను రాష్ట్ర నాయకులు ఓబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మూడున్నర ఏళ్ల బీజేపీ, టీడీపీ పాలనలో వ్యవసాయరంగం సంక్షోభంలో పడిందన్నారు. ఉపాధి కూలీలకు సక్రమంగా వేతనాలు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజి ప్రకటించి ఆదుకుంటామన్న పాలకులు విస్మరించారన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి పంట పొలాలకు సాగునీరు అందించాలన్నారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం సీపీఎం చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాల్లో రైతులు భాగ్యస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం డివిజన్ కమిటీ కార్యదర్శి వీరశేఖర్, సీనియర్ నాయకులు రంగారెడ్డి, వెంకటేశ్వర్లు, సిఐటీయూ నాయకులు దస్తగిరి, వెంకటేశ్వరరెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు సురేంద్ర, సిద్ధు, డీవైఎఫ్ఐ నాయకులు రాజశేఖర్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభాకర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర నాయకులు ఓబులు

హంద్రీనీవా ద్వారా 106 చెరువులు నింపాలి

మద్దికెర: ప్రభుత్వానికి రైతులు, ప్రజలపైన ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే 106 చెరువులకు హంద్రీనీవా ద్వారా నీరు నింపాలని సీపీఎం రాయలసీమ అభివృద్ధి కమిటీ కన్వీనర్ ఓబుల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బురుజుల, మద్దికెర, ఎం.అగ్రహారం, పెరవలి గ్రామాల్లో జీపుజాతాను నిర్వహించారు. ఈ జీపుజాతాను ఉద్దేశించి ఓబుల్‌తో పాటు సీపీఎం సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, రంగాగౌడ్‌లు మాట్లాడుతూ 106 చెరువులకు నీరు నింపితే ప్రజలకు నీటి కష్టాలు తీరుతాయన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాయలసీమ యూనివర్సిటీ అభివృద్ధి రూ.500కోట్లు, ఉర్దు యూనివర్సిటీ నిర్మాణానికి రూ. 200 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దస్తగిరి, సిద్ధు, రాజు, సురేంద్ర పాల్గొన్నారు.

రైతులకు మేలు చేసే జోకుమారుడు జన్మించాడు

ఈనెల 6న నిమజ్జనం

మద్దికెర: వినాయక చవితి ముగిసిన మరునటి రోజే జోకుమారుడు మడ్డికులస్తుల కులంలో జన్మిస్తాడని నమ్మకం. ఆ జోకుమారుడు ప్రతిమను గంపలో పెట్టుకుని వేపమండలతో ఇంటింటా తిరిగి 8 రోజుల పాటు భక్తుల వద్ద నుంచి ధాన్యాన్ని సేకరించి 6వ తేదీన ఒట్టి నేలలో నిమజ్జనం చేయడం ఆనవాయితీ ఉంది. జోకుమారుడు రైతులకు మేలు చేసే దేవుడిగా కొలుస్తారు.


జోకుమారుడిని ఇంటింటా ఊరేగిస్తున్న గ్రామస్థులు

'తెలుగుభాషను కాపాడుకుందాం'


తెలుగుభాషను పరిరక్షించుకుందామంటూ ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

పత్తికొండ టౌన్: దేశబాషలందు తెలుగులెస్స... అని, మన తెలుగు భాష చాలా మధురమైనదని ప్రతిభ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ప్రతిభ జూనియర్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని యువస్పందన సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుభాషా ఔన్నత్యాన్ని చాటిన గిడుగు వెంకటరామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. తెలుగుభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు యువస్పందన సొసైటీ అధ్యక్షుడు లక్ష్మన్న, కార్యదర్శి నాగరాజు, సభ్యులు ఇస్మాయిల్, భవశంకరరెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.

మద్దికెర: దేశభాషలందు తెలుగులెస్స అన్నాడు మహాకవి. తెలుగుబాషాను కాపాడుకోవాల్సిన అవసరం మన తెలుగువాళ్లందరిపైన ఉందని తెలుగు కవి పుల్లారామాంజినేయులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెరవలి జడ్పీ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో తెలుగు భాషపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 48 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రతిభ చూపిన వారికి ప్రధానోపాధ్యాయురాలు సాహిదాబేగం, రామాంజినేయులు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ: మండల పరిధిలోని తెర్నేకల్లు గ్రామంలోని జడీప ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.ఉచ్చూరప్ప ఎన్ఎస్ఎస్ స్కూల్‌లో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషా పితామహుడు గిడుగు వెంకటరామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ రఘునాథ్, ప్రధానోపాధ్యాయులు ఉచ్చూరప్ప మాట్లాడుతూ ఆంగ్లంపై ఉన్న మోజుతో తల్లిదండ్రులను మమ్మీ..డాడీ అని పిలుస్తూ మధురమైన అమ్మనాన్న పదాన్ని మరిచి పోయారని అన్నారు. కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు మహబూబ్‌బాషా, వీరప్రకాష్, నవ్యకుమారి, నవీనతరెడ్డి, వలి, పాండు, రాజశేఖర్, హిమకుమార్ పాల్గొన్నారు.

'ముగిసిన వినాయక నిమజ్జన వేడుకలు'

మద్దికెర: మండల పరిధిలోని మద్దికెర, పెరవలి, ఎం.అగ్రహారం గ్రామాల్లో వినాయకుడి నిమజ్జనం ఘనంగా జరిగింది. మంగళవారం మండపాల్లోని వినాయకులను ఎద్దులబండలపై, ట్రాక్టర్లపై వినాయకుడి భక్తులు మేళతాళాలతో రంగులు చల్లుకుంటూ వివిధ వేషధారణలతో గణేష్ మహారాజుకు జైజై అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ఊరేగింపుగా తీసుకెళ్లారు. అయితే బావులు, చెరువుల్లో నీరు లేకపోవడంతో సుదూర ప్రాంతాల్లో నిమజ్జనాన్ని చేశారు. 5 రోజుల పాటు వినాయక చవితి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగి నేటితో ముగిశాయి.


నిమజ్జనానికి తీసుకెళ్తున్న వినాయకుడు

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయక మండపాల వద్ద యువకులు ఉట్టికొట్టి సంబరాలు జరుపుకున్నారు. యువకులు నీళ్లు చల్లుకుంటూ వినాయక చవితిని జరుపుకున్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

పత్తికొండ టౌన్: ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు. కాపురంలో కలతలు రావడంతో మనస్థాపానికి చెందిన ఓ వివాహిత మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వివరాల్లోకి వెళితే... పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన లాలమ్మ కొన్ని రోజుల క్రితం దూదేకొండ గ్రామానికి చెందిన నవీన్‌గౌడ్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. కొన్నాళ్ల పాటు వీరి సంసారం సవ్యంగా సాగినా ఇద్దరి మధ్య తలెత్తిన మనస్పర్ధల కారణంగా జీవితంపై విరక్తి చెందిన ఆ యువతి మంగళవారం ఫినాయిల్ తాగింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పత్తికొండ ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స నిమిత్తం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

'ఎస్సీ వర్గీకరణ పోరుకు సిద్ధం కండి '

పత్తికొండ టౌన్: ఎస్సీ వర్గీకరణ కోసం పోరుకు సన్నద్ధం కావాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాత్రి సుబ్బయ్యమాదిగ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం రమేష్‌లాడ్జిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, సామాజిక న్యాయం, మాదిగల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ఏపీ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నవీన్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు రవిమాదిగ, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జిలు జయన్న, నగేష్, స్థానిక నాయకులు న్యాయవాది కాశీవిశ్వనాథ్, నరసన్న, చంద్రశేఖర్, ఈరన్న పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక: పత్తికొండ నియోజకవర్గ ఏపీ ఎంఆర్‌పీఎస్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాశీవిశ్వనాథ్, ఉపాధ్యక్షుడిగా నరసన్న, కార్యదర్శిగా చంద్రశేఖర్, ఉపకార్యదర్శి రామాంజినేయులు, కోశాధికారిగా ఈరన్న, ఉపకోశాధికారిగా రమేష్ ఎన్నుకున్నారు.

విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి: ఏఐఎస్ఎఫ్

పత్తికొండ టౌన్: పెద్దహుల్తి గ్రామ పొలాల్లో విద్యుత్ గాలిమరల ఫ్యాన్ల వద్ద విద్యుదాఘాతానికి బలైన విద్యార్థి సంజీవకుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కారుమంచి, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి హనుమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం విద్యార్థి సంజీవకుమార్ మృతి విషయం తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు స్థానిక బాలుర హైస్కూల్ నుంచి వందలాది మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి నాలుగు స్తంభాల కూడలిలో ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచి ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలిమరల ఫ్యాన్లు కొండల్లో, గుట్టల్లో ఏర్పాటు చేయాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా పచ్చని పొలాల్లో ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తిని పొందుతున్నారన్నారు. పొలాల మధ్య ఏర్పాటు చేసిన గాలిమరలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. విద్యుదాఘాతానికి బలై సంజీవకుమార్ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, గాలిమరల సంస్థ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఉపేంద్ర ఆచారి, ఏఐవైఎఫ్ నాయకులు ఖాజాహుసేన్, దివాకర్, మధుసూదన్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజశేఖర్, రాజేంద్ర, రామకృష్ణ పాల్గొన్నారు.

బైక్ బోల్తా.. ఒకరికి తీవ్ర గాయాలు

పత్తికొండ టౌన్: పత్తికొండ మండలం దూదేకొండ సమీపంలో అదుపు తప్పి బైక్ బోల్తాపడిన సంఘటనలో ఓ వ్యక్తికి కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల మేరకు .. కోతిరాళ్ల గ్రామానికి చెందిన మల్లికార్జున మంగళవారం పని నిమిత్తం మోటర్‌సైకిల్‌పై పత్తికొండకు వచ్చారు. పట్టణంలో పనులు ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా రాత్రి 7.30 గంటల సమయంలో దూదేకొండ గ్రామసమీపాన అదుపు తప్పి బైక్ కిందపడగా మల్లికార్జునకు కాలు విరిగింది. గాయపడిన ఆయనను వైద్యం కోసం పత్తికొండకు తరలించారు. ప్రథమ చికిత్స నిమిత్తం మెరుగైన వైద్యం కర్నూలు తరలించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

'టీడీపీ సంక్షేమ పథకాలే బ్రహ్మానందరెడ్డిని గెలిపించాయి'

పత్తికొండ టౌన్: చంద్రబాబునాయుడు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే నంద్యాలలో టీడీపీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డిని గెలిపించాయని రాష్ట్ర కనీస వేతన బోర్డు డైరెక్టర్ అశోక్‌కుమార్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ముత్యాల తిరుపాలు అన్నారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో హోరాహోరీగా జరిగిన ఉప ఎన్నికలో అఖండ మెజార్టీతో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపొందడం శుభపరిణామం అన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష నేత జగన్, వైసీపీ ఎమ్మెల్యే రోజా నోటి దురుసుతో నంద్యాల ఓటర్లు వైసీపీ అభ్యర్థిని ఘోరంగా ఓడించడానికి ఒక కారణమన్నారు. రాబోయే 2019 ఎన్నికల్లో కూడా అత్యధిక స్థానాల్లో టీడీపీ విజయం సాధించి మరోసారి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టడం ఖాయమని వారు అన్నారు. కార్యక్రమంలో నాయకులు శివశంకర్ నాయుడు, మేఘనాథ్ పాల్గొన్నారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

దేవనకొండ: కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన ఐదుగురు ఆ గ్రామబస్టాండ్ సమీపంలోని మామిడితోటలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు హెడ్‌కానిస్టేబుల్ వీరన్న ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.1500 స్వాధీనం చేసుకుని వారి అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గణపతి లడ్డు రూ.లక్ష

తుగ్గలి: వినాయక చవితి పురస్కరించుకుని గణపతిని 5 రోజుల పాటు మండపాల్లో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. పగిడిరాయి గణపతి లడ్డు నియోజకవర్గంలోనే అత్యధిక ధర రూ. 1,03,000 పలికింది. మంగళవారం సాయంత్రం పగిడిరాయిలో గణేశ్ నిమజ్జనం సందర్భంగా భక్తులు స్వామివారి లడ్డును వేలం వేశారు. గ్రామానికి చెందిన ప్రభాకర్ రూ. 1,03,000లకు వేలంపాటపాడి లడ్డు దక్కించుకున్నాడు. అలాగే గ్రామంలో ఉన్న మరో 3 వినాయక మండపాల వద్ద వేసిన లడ్డు వేలం పాటలో రామాంజినయ్య, ఉప సర్పంచ్ పెద్ద సాలప్ప రూ.43వేలు, లక్ష్మీనారాయణ, చిన్న సాలప్ప రూ.15వేలు, రూ.35వేలు వేలం పాడి లడ్డులు దక్కించుకున్నారు.

'కార్పొరేట్ సంస్థలకు మంచి రోజులివి'

పత్తికొండ టౌన్: బీజేపీని గెలిపిస్తే అచ్చేదిన్ (మంచిరోజులు) వస్తాయని గత ఎన్నికల్లో మోడీ చెప్పారని, తీరా అధికారంలో వచ్చాక బడా కార్పొరేట్ సంస్థలకు అచ్చేదిన్ వచ్చిందని, రైతులకు మాత్రం చచ్చేదిన్(ఆత్మహత్యలు) వచ్చాయని సీపీఎం రాష్ట్ర నాయకుడు ఓబులు అన్నారు. రైతాంగ సంక్షోభంపై దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా మంగళవారం పత్తికొండలో సీపీఎం ఆధ్వర్యంలో కరువు పరిస్థితులను అధ్యాయనం చేసేందుకు చేపట్టిన జీపుజాతాను రాష్ట్ర నాయకులు ఓబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మూడున్నర ఏళ్ల బీజేపీ, టీడీపీ పాలనలో వ్యవసాయరంగం సంక్షోభంలో పడిందన్నారు. ఉపాధి కూలీలకు సక్రమంగా వేతనాలు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజి ప్రకటించి ఆదుకుంటామన్న పాలకులు విస్మరించారన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి పంట పొలాలకు సాగునీరు అందించాలన్నారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం సీపీఎం చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాల్లో రైతులు భాగ్యస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం డివిజన్ కమిటీ కార్యదర్శి వీరశేఖర్, సీనియర్ నాయకులు రంగారెడ్డి, వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకులు దస్తగిరి, వెంకటేశ్వరరెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు సురేంద్ర, సిద్దు, డీవైఎఫ్ఐ నాయకులు రాజశేఖర్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభాకర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర నాయకులు ఓబులు

హంద్రీనీవా ద్వారా 106 చెరువులు నింపాలి

మద్దికెర: ప్రభుత్వానికి రైతులు, ప్రజలపైన ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే 106 చెరువులకు హంద్రీనీవా ద్వారా నీరు నింపాలని సీపీఎం రాయలసీమ అభివృద్ధి కమిటీ కన్వీనర్ ఓబుల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బురుజుల, మద్దికెర, ఎం.అగ్రహారం, పెరవలి గ్రామాల్లో జీపుజాతాను నిర్వహించారు. ఈ జీపుజాతాను ఉద్దేశించి ఓబుల్‌తో పాటు సీపీఎం సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, రంగాగౌడ్‌లు మాట్లాడుతూ 106 చెరువులకు నీరు నింపితే ప్రజలకు నీటి కష్టాలు తీరుతాయన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాయలసీమ యూనివర్సిటీ అభివృద్ధి రూ.500కోట్లు, ఉర్దు యూనివర్సిటీ నిర్మాణానికి రూ. 200 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దస్తగిరి, సిద్దు, రాజు, సురేంద్ర పాల్గొన్నారు.

రైతులకు మేలు చేసే జోకుమారుడు జన్మించాడు

ఈనెల 6న నిమజ్జనం

మద్దికెర: వినాయక చవితి ముగిసిన మరుసటి రోజే జోకుమారుడు మడ్డికులస్తుల కులంలో జన్మిస్తాడని నమ్మకం. ఆ జోకుమారుడు ప్రతిమను గంపలో పెట్టుకుని వేపమండలతో ఇంటింటా తిరిగి 8 రోజుల పాటు భక్తుల వద్ద నుంచి ధాన్యాన్ని సేకరించి 6వ తేదీన ఒట్టి నేలలో నిమజ్జనం చేయడం ఆనవాయితీ ఉంది. జోకుమారుడు రైతులకు మేలు చేసే దేవుడిగా కొలుస్తారు.


జోకుమారుడిని ఇంటింటా ఊరేగిస్తున్న గ్రామస్థులు

'తెలుగుభాషను కాపాడుకుందాం'


తెలుగుభాషను పరిరక్షించుకుందామంటూ ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

పత్తికొండ టౌన్: దేశబాషలందు తెలుగులెస్స... అని, మన తెలుగు భాష చాలా మధురమైనదని ప్రతిభ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ప్రతిభ జూనియర్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని యువస్పందన సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుభాషా ఔన్నత్యాన్ని చాటిన గిడుగు వెంకటరామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. తెలుగుబాష దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు యువస్పందన సొసైటీ అధ్యక్షుడు లక్ష్మన్న, కార్యదర్శి నాగరాజు, సభ్యులు ఇస్మాయిల్, భవశంకర్‌రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు.

మద్దికెర: దేశభాషలందు తెలుగులెస్స అన్నాడు మహాకవి. తెలుగుబాషాను కాపాడుకోవాల్సిన అవసరం మన తెలుగువాళ్లందరిపైన ఉందని తెలుగు కవి పుల్లారామాంజినేయులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెరవలి జడ్పీ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో తెలుగు భాషపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 48 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రతిభ చూపిన వారికి ప్రధానోపాధ్యాయురాలు సాహిదాబేగం, రామాంజినేయులు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ: మండల పరిధిలోని తెర్నేకల్లు గ్రామంలోని జడీప ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.ఉచ్చీరప్ప ఎఫ్ఆర్ఐ స్కూల్‌లో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషా పితామహుడు గిడుగు వెంకటరామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ రఘునాథ్, ప్రధానోపాధ్యాయులు ఉచ్చీరప్ప మాట్లాడుతూ ఆంగ్లంపై ఉన్న మోజుతో తల్లిదండ్రులను మమ్మీ..డాడి అని పిలుస్తూ మధురమైన అమ్మనాన్న పదాన్ని మరిచి పోయారని అన్నారు. కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు మహబూబ్‌బాషా, వీరప్రకాష్, నవ్యకుమారి, నవీనతరెడ్డి, వలి, పాండు, రాజశేఖర్, హిమకుమార్ పాల్గొన్నారు.

'ముగిసిన వినాయక నిమజ్జన వేడుకలు'

మద్దికెర: మండల పరిధిలోని మద్దికెర, పెరవలి, ఎం.అగ్రహారం గ్రామాల్లో వినాయకుడి నిమజ్జనం ఘనంగా జరిగింది. మంగళవారం మండపాల్లోని వినాయకులను ఎద్దులబండలపై, ట్రాక్టర్లపై వినాయకుడి భక్తులు మేళతాళాలతో రంగులు చల్లుకుంటూ వివిధ వేషధారణలతో గణేష్ మహారాజుకు జైజై అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ఊరేగింపుగా తీసుకెళ్లారు. అయితే బావులు, చెరువుల్లో నీరు లేకపోవడంతో సుదూర ప్రాంతాల్లో నిమజ్జనాన్ని చేశారు. 5 రోజుల పాటు వినాయక చవితి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగి నేటితో ముగిశాయి. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయక మండపాల వద్ద యువకులు ఉట్టికొట్టి సంబరాలు జరుపుకున్నారు. యువకులు నీళ్లు చల్లుకుంటూ వినాయక చవితిని జరుపుకున్నారు.


నిమజ్జనానికి తీసుకెళ్తున్న వినాయకుడు

విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి: ఏఐఎస్ఎఫ్

పత్తికొండ టౌన్: పెద్దహుల్తి గ్రామ పొలాల్లో విద్యుత్ గాలిమరల ఫ్యాన్ల వద్ద విద్యుదాఘాతానికి బలైన విద్యార్థి సంజీవకుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కారుమంచి, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి హనుమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం విద్యార్థి సంజీవకుమార్ మృతి విషయం తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు స్థానిక బాలుర హైస్కూల్ నుంచి వందలాది మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి నాలుగు స్థంభాల కూడలిలో ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచి ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలిమరల ఫ్యాన్లు కొండల్లో, గుట్టల్లో ఏర్పాటు చేయాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా పచ్చని పొలాల్లో ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తిని పొందుతున్నారన్నారు. పొలాల మధ్య ఏర్పాటు చేసిన గాలిమరలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. విద్యుదాఘాతానికి బలైె సంజీవకుమార్ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, గాలిమరల సంస్థ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఉపేంద్ర ఆచారి, ఏఐవైఎఫ్ నాయకులు ఖాజాహుసేన్, దివాకర్, మధుసూదన్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజశేఖర్, రాజేంద్ర, రామకృష్ణ పాల్గొన్నారు.

బైక్ బోల్తా.. ఒకరికి తీవ్ర గాయాలు

పత్తికొండ టౌన్: పత్తికొండ మండలం దూదేకొండ సమీపంలో అదుపు తప్పి బైక్ బోల్తాపడిన సంఘటనలో ఓ వ్యక్తికి కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల మేరకు .. కోతిరాళ్ల గ్రామానికి చెందిన మల్లికార్జున మంగళవారం పని నిమిత్తం మోటర్‌సైకిల్‌పై పత్తికొండకు వచ్చారు. పట్టణంలో పనులు ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా రాత్రి 7.30 గంటల సమయంలో దూదేకొండ గ్రామసమీపాన అదుపు తప్పి బైక్ కిందపడగా మల్లికార్జునకు కాలు విరిగింది. గాయపడిన ఆయనను వైద్యం కోసం పత్తికొండకు తరలించారు. ప్రథమ చికిత్స నిమిత్తం మెరుగైన వైద్యం కర్నూలు తరలించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

పత్తికొండ టౌన్: ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు. కాపురంలో కలతలు రావడంతో మనస్థాపానికి చెందిన ఓ వివాహిత మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వివరాల్లోకి వెళితే... పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన లాలమ్మ కొన్ని రోజుల క్రితం దూదేకొండ గ్రామానికి చెందిన నవీన్‌గౌడ్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. కొన్నాళ్ల పాటు వీరి సంసారం సవ్యంగా సాగినా ఇద్దరి మధ్య తలెత్తిన మనస్పర్థల కారణంగా జీవితంపై విరక్తి చెందిన ఆ యువతీ మంగళవారం ఫినాయిల్ తాగింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పత్తికొండ ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స నిమిత్తం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

'ఎస్సీ వర్గీకరణ పోరుకు సిద్ధం కండి'

పత్తికొండ టౌన్: ఎస్సీ వర్గీకరణ కోసం పోరుకు సన్నద్ధం కావాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాత్రి సుబ్బయ్యమాదిగ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం రమేష్‌లాడ్జిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, సామాజిక న్యాయం, మాదిగల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ఏపీ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నవీన్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు రవిమాదిగ, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జిలు జయన్న, నగేష్, స్థానిక నాయకులు న్యాయవాది కాశీవిశ్వనాథ్, నరసన్న, చంద్రశేఖర్, ఈరన్న పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక: పత్తికొండ నియోజకవర్గ ఏపీ ఎంఆర్‌పీఎస్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాశీవిశ్వనాథ్, ఉపాధ్యక్షుడిగా నరసన్న, కార్యదర్శిగా చంద్రశేఖర్, ఉపకార్యదర్శి రామాంజినేయులు, కోశాధికారిగా ఈరన్న, ఉపకోశాధికారిగా రమేష్ ఎన్నుకున్నారు.

'టీడీపీ సంక్షేమ పథకాలే బ్రహ్మానందరెడ్డిని గెలిపించాయి'

పత్తికొండ టౌన్: చంద్రబాబునాయుడు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే నంద్యాలలో టీడీపీ అభ్యర్థి బ్రహానందరెడ్డిని గెలిపించాయని రాష్ట్ర కనీస వేతన బోర్డు డైరెక్టర్ అశోక్‌కుమార్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ముత్యాల తిరుపాలు అన్నారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో హోరాహోరీగా జరిగిన ఉప ఎన్నికలో ఆఖండ మెజార్టీతో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మనందరెడ్డి గెలుపొందడం శుభపరిణమం అన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష నేత జగన్, వైసీపీ ఎమ్మెల్యే రోజా నోటి దురుసుతో నంద్యాల ఓటర్లు వైసీపీ అభ్యర్థిని ఘోరంగా ఓడించడానికి ఒక కారణమన్నారు. రాబోయే 2019 ఎన్నికల్లో కూడా అత్యదిక స్థానాల్లో టీడీపీ విజయం సాధించి మరోసారి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టడం ఖాయమని వారు అన్నారు. కార్యక్రమంలో నాయకులు శివశంకర్ నాయుడు, మేఘనాథ్ పాల్గొన్నారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

దేవనకొండ: కప్పట్రాళ్ళ గ్రామానికి చెందిన ఐదుగురు ఆ గ్రామబస్టాండ్ సమీపంలోని మామిడితోటలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు హెడ్‌కానిస్టేబుల్ వీరన్న ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.1500 స్వాధీనం చేసుకుని వారి అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

'బీజీ మాదన్న సేవలు మరువలేనివి'

ఎమ్మిగనూరు టౌన్: దివ్యాంగుల హక్కుల సాధనలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు బీజీ మాదన్న సేవలు మరువలేనివని దివ్యాంగుల నాయకులు రామాంజినేయులు, బీసీ నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో బీజీ మాదన్న సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నిరాదరణకు గురైన దివ్యాంగులకు బీజీ మాదన్న చేయూతనిచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో నరసన్న, నరసింహులు, శ్రీనివాసులు, రంగన్న పాల్గొన్నారు.

తొమ్మిది గ్రామాల్లో తాగునీటికి కటకట

● ఎస్‌ఎస్ ట్యాంకుకు చేరుకోని ఎల్లెల్సీ నీరు
● నీరు విడుదల చేయాలని సర్పంచ్‌ల డిమాండ్


అడుగంటిన ఎస్‌ఎస్ ట్యాంకు

గోనెగండ్ల: గోనెగండ్ల, ఎమ్మిగనూరు, నందవరం మండలాల్లోని గ్రామాలకు అల్వాల ఎస్‌ఎస్ ట్యాంకు నీరే ఆధారం. దాదాపు ఈ ఎస్‌ఎస్ ట్యాంకు నుంచి తొమ్మిది గ్రామాలకు నీటి సరఫరా జరుగుతోంది. ఈ ట్యాంకులో నీరు అడుగంటిపోవడంతో గత కొన్ని రోజులుగా ఆయా గ్రామాలు తాగునీటికి కటకటలాడుతున్నాయి. జిల్లాలో ఆయా గ్రామాలకు తాగునీటిని అందించాలనే లక్ష్యంతో తుంగభద్ర నుంచి దిగువ కాలువలకు నీటిని మళ్లించారు. అయితే ఈ నీటిని ఎస్‌ఎస్ ట్యాంకుకు మళ్లించడంలో అధికారులు పూర్తిగా విఫలమైయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గోనెగండ్ల మండలంలోని అల్వాల, పెద్దమర్రివీడు, చిన్న మర్రివీడు, గుల్లమరుసు, ఎమ్మిగనూరు మండలంలోని ఏనుగుబాల, దైవందిన్నె, పెసలదిన్నె, గార్లదిన్నె, నందవరం మండలంలోని పొనకలదిన్నె గ్రామాలకు తాగునీరు సరఫరా చేయాలనే లక్ష్యంతో రూ.2.50కోట్లతో ఎస్‌ఎస్ ట్యాంకు నునిర్మించారు. తుంగభద్ర కాలువ నుంచి నీటిని ఎస్‌ఎస్ ట్యాంకుకు మళ్లిస్తారు. ఈ నీటిని శుద్ధి చేసి ఆయా గ్రామాలకు సరఫరా చేస్తారు. ఈ ఏడాది వేసవిలో తుంగభద్ర దిగువ కాలువకు నీటి సరఫరా నిలిచిపోవడంతో ఎస్‌ఎస్ ట్యాంకు అడుగంటిపోయింది. దీంతో ఆయా గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. ప్రస్తుతం జిల్లాలోని ఆయా గ్రామాలకు తాగునీటి కోసం తుంగభద్ర నుంచి దిగువ కాలువకు నీటిని సరఫరా చేశారు. ఈ కాలువ నుంచి వచ్చే నీటిని పీడీ కాలువ ద్వారా అల్వాల ఎస్‌ఎస్ ట్యాంకు మళ్లించాల్సి ఉంది. అయితే అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడంలేదు. దిగువ కాలువ నీటిని ఎస్‌ఎస్ ట్యాంకుకు మళ్లించాలని సంబంధిత అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు వెంటనే నీరు విడుదల చేయాలి



ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అల్వాల ఎస్‌ఎస్ ట్యాంకుకు నీరు విడుదల చేసే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలి. అల్వాలతోపాటు మరో ఎనిమిది గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. సమస్యను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలి.

- మార్తమ్మ, సర్పంచ్ అల్వాల

తాగునీటి సమస్యను పరిష్కరించాలి



అల్వాల ఎస్‌ఎస్ ట్యాంకు రెండు మాసాలుగా అడుగంటిపోయింది. దీంతో తొమ్మిది గ్రామాల్లో తాగునీటి సమస్య ప్రారంభమైంది. అధికారులు స్పందించి ట్యాంకుకు నీటిని విడుదల చేసి సమస్యను పరిష్కరించాలి.

- పెద్దయ్య, అల్వాల

అశ్రు నయనాల మధ్య బీజీ అంత్యక్రియలు

● పాల్గొన్న సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ● ప్రముఖుల నివాళి




పట్టణంలో బీజీ మాదన్న అంతిమ యాత్ర, పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, నివాళి అర్పిస్తున్న రామకృష్ణ, తిక్కారెడ్డి

ఎమ్మిగనూరు: సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బీజీ మాదన్న అంత్యక్రియలు మంగళవారం ఆయన స్వగ్రామమైన కె.తిమ్మాపురంలో పార్టీ కార్యకర్తలు, అభిమానుల మధ్య జరిగాయి. సోమవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందిన బీజీ మాదన్న మృతదేహాన్ని మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఉంచారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజినేయులు, రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య, భీమలింగప్ప, ప్రసాద్, శేఖర్, సీపీఎం జిల్లా నాయకులు రామాంజి నేయులు, గోవిందు, స్థానిక నాయకులు హనుమంతు, మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి, వైసీపీ ఇన్‌చార్జి జగన్మోహన్‌రెడ్డి, వై.రుద్రగౌడు, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి, టీడీపీ నాయకులు వైపీఎం కొండయ్య చౌదరి, రామదాసు గౌడు, చంద్రన్న నాయుడు, నరసింహులు, రంగన్న, జయన్న, బీజేపీ నాయకులు లలిత్ కుమార్, ఎమ్మార్ శ్రీనివా సులు, కాంగ్రెస్ నాయకులు సుధాకర్ శెట్టి, ఖాసీం వలి, ఆదెన్న, ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు, ప్రైవేటు పాఠశాలల అధ్యక్ష, కార్యదర్శులు యయు ఉరుకుందు, భాస్కర్ శర్మ బీజీ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఫోన్‌లో బీజీ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. అలాగే సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సూరవరం సుధాకర్‌రెడ్డి, నారాయణ, మాజీ ఎంపీ నాగేంద్రనాథ్ ఓజా, మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర రావు, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు సంతాప సందేశాన్ని కుటుంబ సభ్యులకు పంపారు. అంత్యక్రియల్లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్రయ్య, ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల శేఖర్, భీమలింగప్ప, సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు జగన్నాథమ్, గిడ్డయ్య, అజయ్ బాబు, లెనిన్‌బాబు, రంగనాయుడు, సుంకన్న, నబీరసూల్, తిమ్మప్ప, స్థానిక నాయకులు మునిస్వామి గౌడు, సత్యన్న, మల్లికార్జున గౌడు, భాస్కర్, తిమ్మగురుడు, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి రంగన్న, నాయకులు రంగస్వామి, విజేంద్ర, ఏఐఎస్‌ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస నాయుడు, దేవేంద్ర రెడ్డి, రజాక్, లక్ష్మీనారాయణ రెడ్డి, న్యాయవాది వెంకటరామిరెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

బీజీ మాదన్న మృతి పార్టీకి తీరని లోటు : రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బీజీ మాదన్న మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ అన్నారు. బీజీ అంత్యక్రియల్లో పాల్గొన్న ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా కమ్యూనిస్టు పార్టీలో కొనసాగుతూ పేదల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

ఘనంగా జాతీయ తెలుగు బాషా దినోత్సవం


గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

ఎమ్మిగనూరు టౌన్: జాతీయ తెలుగు భాషా దినోత్సవాన్ని ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక కార్యాలయంలో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఏబీవీపీ నాయకుడు నరేష్ మాట్లాడుతూ తెలుగులో వ్యవహారిక భాష ఉద్యమానికి గిడుగు రామ్మూర్తి ఆద్యులని, వేదాల్లో ఉండే పదాలను సామాన్యుడికి అర్థమయ్యేలా విశేషంగా కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో రేవంత్, రామచంద్ర, దస్తగిరి, విజయ్, రంగ, ప్రభాకర్ పాల్గొన్నారు.

గ్యాస్‌తోనే మధ్యాహ్న భోజనం వండాలి: ఎంఈవో


సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంఈవో

గోనెగండ్ల: పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఇక నుంచి గ్యాస్ పైనే వండే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంఈవో వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంఆర్‌సీ భవనంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నిర్వాహకులకు గ్యాస్ లేని పక్షంలో వెంటనే గ్యాస్ కనెక్షన్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అయా పాఠశాలలో కొత్త అడ్మిషన్లు ఎలా సాగుతున్నాయని, బోధనలో మార్పులపై సమీక్షించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేత నారాయణ పాఠశాల


క్రికెట్ విజేతలతో నారాయణ పాఠశాల అధ్యాపకులు

ఎమ్మిగనూరు టౌన్: వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని వివేకానంద ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్, జూనియర్ క్రికెట్ విభాగంలో నారాయణ పాఠశాల జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా మంగళవారం క్రికెట్ పోటీల్లో రాణించిన విద్యార్థులను పాఠశాల ఎగ్జిక్యూటివ్ డీన్ కిశోర్‌కుమార్‌రెడ్డి, డివిజనల్ డీన్ రమేష్‌రెడ్డి, ఏజీఎం రమణారెడ్డి, ప్రిన్సిపాల్ రంగారెడ్డి అభినందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శరీర ధృడత్వానికి, మానసిక వికాసానికి తోడ్పడుతాయన్నారు. కార్యక్రమంలో పీఈటీ అలీ, తదితరులు పాల్గొన్నారు.

బోర్లను పూడ్చివేసిన జనసేన


బోరు మూసి వేస్తున్న జనసేన నాయకులు

నందవరం: నోర్లు తెరిచిన బోర్లను జనసేన నాయకులు మంగళవారం పూడ్చి వేశారు. మండలంలోని ముగతి గ్రామంలో పంట పొలాల పక్కన వేసిన రెండు బోర్లను మూసి వేయక అలాగే వదిలేశారు. స్పందించిన జనసేన నాయ కులు బోరు బావులను యూత్ ఆధ్వర్యంలో పూడ్చి వేశారు. కార్యక్రమంలో మోహన్, రంగనాథ్, ఖలీమ్, సల్మాన్, వీరేష్, చరణ్, దాదా, బాషా, మల్లికార్జున, దస్తగిరి, మాబాషా, ఖాసీం, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

'బీజీ మాదన్న సేవలు మరువలేనివి'

ఎమ్మిగనూరు టౌన్: దివ్యాంగుల హక్కుల సాధనలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు బీజీ మాదన్న సేవలు మరువలేనివని దివ్యాంగుల నాయకులు రామాంజినేయులు, బీసీ నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో బీజీ మాదన్న సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నిరాదరణకు గురైన దివ్యాంగులకు బీజీ మాదన్న చేయూతనిచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో నరసన్న, నరసింహులు, శ్రీనివాసులు, రంగన్న పాల్గొన్నారు.

తొమ్మిది గ్రామాల్లో తాగునీటికి కటకట

- ఎస్ఎస్ ట్యాంకుకు చేరుకోని ఎల్లెల్సీ నీరు
- నీరు విడుదల చేయాలని సర్పంచ్‌ల డిమాండ్


అడుగంటిన ఎస్ఎస్ ట్యాంకు

గోనెగండ్ల: గోనెగండ్ల, ఎమ్మిగనూరు, నందవరం మండలాల్లోని గ్రామాలకు అల్వాల ఎస్ఎస్ ట్యాంకు నీరే ఆధారం. దాదాపు ఈ ఎస్ఎస్ ట్యాంకు నుంచి తొమ్మిది గ్రామాలకు నీటి సరఫరా జరుగుతోంది. ఈ ట్యాంకులో నీరు అడుగంటిపోవడంతో గత కొన్ని రోజులుగా ఆయా గ్రామాలు తాగునీటికి కటకటలాడుతున్నాయి. జిల్లాలో ఆయా గ్రామాలకు తాగునీటిని అందించాలనే లక్ష్యంతో తుంగభద్ర నుంచి దిగువ కాలువలకు నీటిని మళ్లించారు. అయితే ఈ నీటిని ఎస్ఎస్ ట్యాంకుకు మళ్లించడంలో అధికారులు పూర్తిగా విఫలమైయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గోనెగండ్ల మండలంలోని అల్వాల, పెద్దమర్రివీడు, చిన్న మర్రివీడు, గుల్లమరుసు, ఎమ్మిగనూరు మండలంలోని ఏనుగుబాల, దైవందిన్నె, పెసలదిన్నె, గార్లదిన్నె, నందవరం మండలంలోని పొనకలదిన్నె గ్రామాలకు తాగునీరు సరఫరా చేయాలనే లక్ష్యంతో రూ.2.50కోట్లతో ఎస్ఎస్ ట్యాంకు నునిర్మించారు. తుంగభద్ర కాలువ నుంచి నీటిని ఎస్ఎస్ ట్యాంకుకు మళ్లిస్తారు. ఈ నీటిని శుద్ధి చేసి ఆయా గ్రామాలకు సరఫరా చేస్తారు. ఈ ఏడాది వేసవిలో తుంగభద్ర దిగువ కాలువకు నీటి సరఫరా నిలిచిపోవడంతో ఎస్ఎస్ ట్యాంకు అడుగంటిపోయింది. దీంతో ఆయా గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. ప్రస్తుతం జిల్లాలోని ఆయా గ్రామాలకు తాగునీటి కోసం తుంగభద్ర నుంచి దిగువ కాలువకు నీటిని సరఫరా చేశారు. ఈ కాలువ నుంచి వచ్చే నీటిని పీడీ కాలువ ద్వారా అల్వాల ఎస్ఎస్ ట్యాంకు మళ్లించాల్సి ఉంది. అయితే అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడంలేదు. దిగువ కాలువ నీటిని ఎస్ఎస్ ట్యాంకుకు మళ్లించాలని సంబంధిత అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు వెంటనే నీరు విడుదల చేయాలి

ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అల్వాల ఎస్ఎస్ ట్యాంకుకు నీరు విడుదల చేసే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలి. అల్వాలతోపాటు మరో ఎనిమిది గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. సమస్యను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలి.



\- మార్తమ్మ, సర్పంచ్ అల్వాల

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

అల్వాల ఎస్ఎస్ ట్యాంకు రెండు మాసాలుగా అడుగంటిపోయింది. దీంతో తొమ్మిది గ్రామాల్లో తాగునీటి సమస్య ప్రారంభమైంది. అధికారులు స్పందించి ట్యాంకుకు నీటిని విడుదల చేసి సమస్యను పరిష్కరించాలి.



\- పెద్దయ్య, అల్వాల

అశ్రు నయనాల మధ్య బీజీ అంత్యక్రియలు

- పాల్గొన్న సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ
- ప్రముఖుల నివాళి




పట్టణంలో బీజీ మాదన్న అంతిమ యాత్ర, పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, నివాళి అర్పిస్తున్న రామకృష్ణ, తిక్కారెడ్డి

ఎమ్మిగనూరు: సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బీజీ మాదన్న అంత్యక్రియలు మంగళవారం ఆయన స్వగ్రామమైన కె.తిమ్మాపురంలో పార్టీ కార్యకర్తలు, అభిమానుల మధ్య జరిగాయి. సోమవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందిన బీజీ మాదన్న మృతదేహాన్ని మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఉంచారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజినేయులు, రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య, భీమలింగప్ప, ప్రసాద్, శేఖర్, సీపీఎం జిల్లా నాయకులు రామాంజి నేయులు, గోవిందు, స్థానిక నాయకులు హనుమంతు, మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి, వైసీపీ ఇన్‌చార్జి జగన్మోహన్‌రెడ్డి, వై.రుద్రగౌడు, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి, టీడీపీ నాయకులు వైపీఎం కొండయ్య చౌదరి, రామదాసు గౌడు, చంద్రన్న నాయుడు, నరసింహులు, రంగన్న, జయన్న, బీజేపీ నాయకులు లలిత్ కుమార్, ఎమ్మార్ శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు సుధాకర్ శెట్టి, ఖాసీం వలి, ఆదెన్న, ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు, ప్రైవేటు పాఠశాలల అధ్యక్ష, కార్యదర్శులు యుయు ఉరుకుందు, భాస్కర్ శర్మ బీజీ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఫోన్‌లో బీజీ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. అలాగే సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సూరవరం సుధాకర్‌రెడ్డి, నారాయణ, మాజీ ఎంపీ నాగేంద్రనాథ్ ఓజా, మాజీ ఎమ్మెల్సీ చంద్రశేఖర రావు, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు సంతాప సందేశాన్ని కుటుంబ సభ్యులకు పంపారు. అంత్యక్రియల్లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్రయ్య, ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల శేఖర్, భీమలింగప్ప, సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు జగన్నాథమ్, గిడ్డయ్య, అజయ్ బాబు, లెనిన్‌బాబు, రంగనాయుడు, సుంకన్న, నబీరసూల్, తిమ్మప్ప, స్థానిక నాయకులు మునిస్వామి గౌడు, సత్యన్న, మల్లికార్జున గౌడు, భాస్కర్, తిమ్మగురుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రంగన్న, నాయకులు రంగస్వామి, విజేంద్ర, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస నాయుడు, దేవేంద్ర రెడ్డి, రజాక్, లక్ష్మీనారాయణ రెడ్డి, న్యాయవాది వెంకటరామిరెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

బీజీ మాదన్న మృతి పార్టీకి తీరని లోటు
: రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బీజీ మాదన్న మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ అన్నారు. బీజీ అంత్యక్రియల్లో పాల్గొన్న ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా కమ్యూనిస్టు పార్టీలో కొనసాగుతూ పేదల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

ఘనంగా జాతీయ తెలుగు బాషా దినోత్సవం


గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

ఎమ్మిగనూరు టౌన్: జాతీయ తెలుగు భాషా దినోత్సవాన్ని ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక కార్యాలయంలో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఏబీవీపీ నాయకుడు నరేష్ మాట్లాడుతూ తెలుగులో వ్యవహారిక భాష ఉద్యమానికి గిడుగు రామ్మూర్తి ఆధ్యులని, వేదాల్లో ఉండే పదాలను సా మాన్యుడికి అర్థమయ్యేలా విశేషంగా కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో రేవంత్, రామచంద్ర, దస్తగిరి, విజయ్, రంగ, ప్రభాకర్ పాల్గొన్నారు.

గ్యాస్‌తోనే మధ్యాహ్న భోజనం వండాలి: ఎంఈవో


సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంఈవో

గోనెగండ్ల: పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఇక నుంచి గ్యాస్ పైనే వండే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంఈవో వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంఆర్‌సీ భవనంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నిర్వాహకులకు గ్యాస్ లేని పక్షంలో వెంటనే గ్యాస్ కనెక్షన్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అయా పాఠశాలలో కొత్త అడ్మిషన్లు ఎలా సాగుతున్నాయని, బోధనలో మార్పులపై సమీక్షించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేత నారాయణ పాఠశాల


క్రికెట్ విజేతలతో నారాయణ పాఠశాల అధ్యాపకులు

ఎమ్మిగనూరు టౌన్: వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని వివేకానంద ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్, జూనియర్ క్రికెట్ విభాగంలో నారాయణ పాఠశాల జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా మంగళవారం క్రికెట్ పోటీల్లో రాణించిన విద్యార్థులను పాఠశాల ఎగ్జిక్యూటివ్ డీన్ కిశోర్‌కుమార్‌రెడ్డి, డివిజనల్ డీన్ రమేష్‌రెడ్డి, ఏజీఎం రమణారెడ్డి, ప్రిన్సిపాల్ రంగారెడ్డి అభినందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శరీర ధృడత్వానికి, మానసిక వికాసానికి తోడ్పడుతాయన్నారు. కార్యక్రమంలో పీఈటీ అలీ, తదితరులు పాల్గొన్నారు.

బోర్లను పూడ్చివేసిన జనసేన


బోరు మూసి వేస్తున్న జనసేన నాయకులు

నందవరం: నోర్లు తెరిచిన బోర్లను జనసేన నాయకులు మంగళవారం పూడ్చి వేశారు. మండలంలోని ముగతి గ్రామంలో పంట పొలాల పక్కన వేసిన రెండు బోర్లను మూసి వేయక అలాగే వదిలేశారు. స్పందించిన జనసేన నాయ కులు బోరు బావులను యూత్ ఆధ్వర్యంలో పూడ్చి వేశారు. కార్యక్రమంలో మోహన్, రంగనాథ్, ఖలీమ్, సల్మాన్, వీరేష్, చరణ్, దాదా, బాషా, మల్లికా ర్జున, దస్తగిరి, మాబాషా, ఖాసీం, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.